సంచలన వార్తా పత్రిక
లీడర్
SANCHALANA VAARTHA PATRIKA LEADER
గురువారం • 31 జనవరి 2019 । సంపుటి : 21 సంచిక : 187 । ఎడిటర్ : వి.వి.రమణమూర్తి । 8 పేజీలు । వెల : రూ. 2.00
Published from Visakhapatnam, Rajahmundry and Hyderabad

Read / Share / Follow
www.leaderepaper.com
www.facebook.com/leaderramanamurthy/
www.twitter.com/leaderramanamurthy/



విశాఖ రైల్వేస్టేషన్ 8వ నెంబర్ ప్లాట్‌ఫామ్‌పై లాంజ్‌ను బుధవారం ప్రారంభించిన ఎంపీ కంభంపాటి హరిబాబు -న్యూస్‌లీడర్, విశాఖపట్నం

చరిత మరువదు మీ ఘనత

జాతిపితకు ప్రముఖుల నివాళి



న్యూఢిల్లీ : జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన సమాధి రాజ్‌ఘాట్ వద్ద ప్రముఖులు బుధవారం నివాళులర్పించారు. రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు, ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్, కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ తదితరులు మహాత్మునికి అంజలి ఘటించారు.

పారికర్‌కు క్లీన్‌చిట్



న్యూఢిల్లీ : మాజీ రక్షణ మంత్రి, ప్రస్తుత గోవా ముఖ్యమంత్రి అయిన మనోహర్ పారికర్‌కు రాఫెల్ కుంభకోణంలో నూతన ఒప్పందంతో ఎటువంటి సంబంధంలేదని స్పష్టం చేసినట్లు కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ వెల్లడించారు. అనీల్ అంబానీకి లాభం చేకూర్చేందుకు ప్రధాని మోడీ చేపట్టిన రాఫెల్ ఒప్పందంలో పారికర్ పాత్ర లేదని కొచ్చిలో నిర్వహించిన బూత్-స్థాయి పార్టీ కార్యకర్తల సమావేశంలో రాహుల్ అన్నారు. కాగా, పనాంజిలోని రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయంలో పారికర్‌తో మంగళవారం రాహుల్ సమావేశమైన సంగతి తెలిసిందే.

చంద్రబాబు డబుల్ సిక్సర్



విపక్షం క్లీన్ బౌల్డ్
టీడీపీకి పెరిగిన గ్రాఫ్

ప్రత్యేక ప్రతినిధి

అదేదో సినిమాలో చెప్పినట్లుగా లాస్ట్ పంచ్ మనదైతే ఆ కిక్కే వేరప్పా అన్నట్లు ఇపుడు ఏపీలో అధికార పార్టీ సిక్సర్లు కొడుతూ చెలరేగిపోతోంది. విపక్షాలన్నీ కలసి మూకుమ్మడి దాడి చేస్తున్న వేళ జూలు విదిలించిన టీడీపీ అస్త్రశస్త్రాలను ఒక్కసారిగా బయటకు తీసింది. దాంతో, గెలుపు తీరాలకు చేరుకున్నామనుకున్న విపక్షం క్లీన్ బౌల్డ్ అయింది. జనవరి వరకూ చూసుకుంటే ఏపీ రాజకీయ సన్నివేశమే వేరుగా ఉంది. ఓ వైపు జగన్ పాదయాత్ర ఉధృతంగా సాగుతూ వచ్చింది. అంతవరకూ రాష్ట్రంలో రాజకీయ వాతావరణం వైసీపీకి అనుకూలంగా ఉంది. ఎన్నికలు ఎపుడు జరిగినా గెలుపు ఖాయమన్న ధోరణిలో ప్రతిపక్షం పట్టు ప్రదర్శించింది. మరి, అధికారంలో ఉన్న పార్టీ వీటిని గమనించకుండా ఉంటుందా, అందులోనూ నలభై ఏళ్లకు పైగా అనుభవాన్ని పండించుకున్న ఘనాపాఠి చంద్రబాబు ఉండగా టీడీపీ వేసే ఎత్తులకు కొదవేముంటుంది. అందుకే తనదైన స్ట్రాటజీతో ముందుకుపోయింది. నెల్లూరు జన్మభూమి సభలో చంద్రబాబు చేసిన ఒకే ఒక ప్రకటన ఏపీ రాజకీయాలలో ప్రకంపనలు పుట్టించింది. అంతవరకూ నెలకు వేయి రూపాయిలు ఇస్తున్న సామాజిక పింఛన్లను ఒక్కసారిగా రెండు వేలకు పెంచుతూ సంచలనం సృష్టించారు. అలాగే, వికలాంగులకు ఇస్తున్న పదిహేను వందల రూపాయిల పింఛన్లు మూడు వేల రూపాయలు చేశారు. ఇది నిజంగా ఆ పార్టీకి బ్రహ్మాస్త్రంగా పనిచేసింది. ఏ ఆధారం లేని వారికి నెలకు రెండు వేల రూపాయలు పింఛను ఇవ్వడం అంటే ఆషామాషీ వ్యవహారం కానే కాదు. అందునా ఏపీలో ఇపుడున్న ఆర్థిక పరిస్థితులలో పింఛన్లు అందించడం అంటే నిజంగా ఓ సవాల్. దాన్ని ఎదుర్కొంటూనే ఈ ప్రకటనచేయడం ద్వారా బాబు సిక్సర్ కొట్టారు. దీంతో, ఏకంగా యాభై లక్షలకు పైగా పింఛనుదారులకు నేరుగా ప్రయోజనం సమకూరుతోంది. ఇంతవరకూ డోలాయమానంగా ఉన్న వారంతా ఇపుడు టీడీపీకి జై అనే పరిస్థితిని బాబు చేసిన ఒకే ఒక్క ప్రకటన చేసింది. అంతటితో ఆగకుండా బాబు మరో వజ్రాయుధం లాంటి పథకాన్ని బయటకు తీశారు. అదే పసుపు-కుంకుమ పేరిట మహిళలకు పది వేల రూపాయల ఆర్థిక సహాయం. ఇది నిజంగా ఏపీలోని విపక్షం దూకుడుకు ఒక్కసారిగా బ్రేకులు వేసినట్లయింది. ఏపీలో డ్వాక్రా మహిళలు చూసుకుంటే ఏకంగా 94 లక్షలకు పైగా ఉన్నారు. మరి వీరందరికీ ఓ పెద్దన్నలా చంద్రబాబు చేసిన ఈ పసుపు కుంకుమ సాయం మరువరానిదే. దాంతో, బాబు ఏపీలోని మూడు ప్రాంతాలలో ఇటీవల పెట్టిన సభలకు డ్వాక్రా మహిళలు వెల్లువలా తరలివచ్చి తన ధన్యవాదాలు తెలియచేశారు. భారీ మొత్తంలో ఒక్కో మహిళకు పసుపు కుంకుమ ద్వారా లబ్ధి చేకూరడంతో వారంతా టీడీపీకి సై అనే వాతావరణం నెలకొంది. కొద్దిగా ఉన్న అసంతృప్తులన్నీ పోయి టీడీపీ జెండాను మళ్లీ ఎగరేయాలని డ్వాక్రా సంఘాలు గట్టిగా నిర్ణయించుకోవడం టీడీపీకి వేయి ఏనుగుల బలాన్ని ఇచ్చే విషయమే. ఇంతటితో కూడా బాబు ఆగలేదు, ఏపీలో రైతుల విషయంలోనూ ఆయన కీలకమైన నిర్ణయం ఒకటి తీసుకున్నారు. ఏకంగా తొమ్మిది గంటల విద్యుత్‌ను నిరాటంకంగా రైతులకు అందచేయాలన్నది ఆ పథకం ఉద్దేశ్యం. దీంతో, అన్నదాతల చూపు కూడా టీడీపీ సర్కార్‌పై పడి చల్లగా ఉండాలని దీవించడం ఖాయమని అంటున్నారు. వీటన్నిటికీ మించి మరో సమ్మోహనాస్త్రం ఒకటి బాబు బయటకు తీశారు. ఏపీలో యాభై రెండు

మిగతా 2లో

ఒకే సిరీస్

58 రోజుల్లో ఆన్‌లైన్ సేవలు
రవాణామంత్రి అచ్చెన్నాయుడు



అమరావతి, న్యూస్‌లీడర్

ఆంధ్రప్రదేశ్ అంతటా నూతన వాహనాలు ఏకీకృత నమోదు విధానాన్ని రాష్ట్ర రవాణాశాఖా మంత్రి కింజ రాపు అచ్చెన్నాయుడు బుధవారం విజయవాడ భారతి నగర్‌లోని ఒక ప్రవేటు సమావేశ మందిరంలో లాంఛ నంగా ప్రారంభించారు. ఒకే రాష్ట్రం ఒకే సిరీస్ (ఏపీ 39 సిరీస్) విధానాన్ని నేటి నుంచి అమల్లోకి తెచ్చారు. తొలుత సమావేశ మందిరం లో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను మంత్రి అచ్చెన్నాయుడు తిలకించారు. ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు మాట్లాడుతూ ఇప్పటికే70 సేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు. రాష్ట్ర రవా ణా శాఖలో విప్లవాత్మక మైన కార్యక్రమాలు చేపట్టడం జరిగుతున్నదన్నారు. రాష్ట్ర రవాణా శాఖ ద్వారా ఆదాయం రెండింతలు వృద్ధి రేటు సాధించగలుగు తున్నామన్నారు. ఒకే రాష్ట్రం ఒకే సిరీస్ ద్వారా తొలి నెంబర్ ఏపీ39ఏ 0002 ను ముప్పాల కల్పనకు కేటాయించడం జరిగిందన్నారు. రవాణా శాఖ కమిషనర్ బాల సుబ్రమణ్యం మాట్లాడుతూ కేవలం 58 రోజుల్లో ఆన్లైన్ సేవలు ప్రజలకు అందించడం జరిగింతుందన్నారు. తొలిసారి విశాఖపట్నంలో దీన్ని ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. రవాణా శాఖ సేవలను ప్రజలకు అందుబాటులో తేవాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారన్నారు. దేశంలోనే, ప్రపంచంలోనే తొలిసారిగా ఆన్లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ సంఖ్యను కేటాయించడం కేవలం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరుగుతున్నదన్నారు.

ఏపీ హైకోర్టు ఏర్పాటులో చట్టబద్ధత లేదు

సంచలన వ్యాఖ్యలు చేసిన జస్టిస్ చలమేశ్వర్




ప్రత్యేక ప్రతినిధి

ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేకంగా హైకోర్టును ఏర్పాటు చేస్తూ రాష్ట్రపతి గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడాన్ని సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జాస్తి చలమేశ్వర్ ప్రశ్నించారు. దీనికి ఎటువంటి చట్టబద్ధత లేదని, పైగా రాజ్యాంగ విరుద్ధమని కూడా ఆయన వ్యాఖ్యానించారు. తాజాగా మీడియాతో మాట్లాడుతూ, ఆయన చేసిన వ్యాఖ్యలు ఇపుడు కలకలం రేపుతున్నాయి. దేశంలో కొత్తగా హైకోర్టు ఏర్పాటుచేయాలంటే పార్లమెంట్ ఆమోదం తప్పనిసరి అని ఆయన అన్నారు. పార్లమెంట్ మాత్రమే కోర్టు ఏర్పాటుకు సంబంధించి తేదీని నిర్ణయించాలని కూడా ఆయన అన్నారు. ఆ మీదట దానిపైన రాష్ట్రపతి గెజిట్ నోటిఫికేషన్ ఇవ్వాల్సి ఉంటుందని కూడా చెప్పారు. అయితే, ఏపీ హైకోర్టు విషయంలో జరిగింది పూర్తిగా విరుద్ధమైన విధానమని చలమేశ్వర్ అన్నారు. జనవరి 1 నుంచి ఏపీకి ప్రత్యేకంగా హైకోర్టు ఏర్పాటుచేస్తూ తీసుకున్న నిర్ణయానికి

మిగతా 2లో

2029 నాటికి నెంబర్ వన్‌గా ఏపీ

ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగం



అమరావతి : 2029 నాటికి ఏపీ నెంబర్ వన్ రాష్ట్రంగా అవతరిస్తుందని గవర్నర్ నరసింహన్ చెప్పారు. రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఉభయసభలను ఉద్దేశించి గవర్నర్ నరసింహన్ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, టెక్నాలజీ సాయంతో సేవల్ని ప్రజలకు చేరువ చేస్తున్నామని, రాబోయే ఐదేళ్లకు సంపూర్ణ స్థాయి విజన్ రూపొందించామని ఆయన తెలిపారు. 90శాతం రాయితీతో పనిముట్లు అందిస్తున్నామని తెలిపారు. పోలవరం ప్రాజెక్ట్‌కు గిన్నిస్ అవార్డు వచ్చిందని, రాష్ట్రానికి ఇచ్చిన రూ.350 కోట్లు వెనక్కి తీసుకున్నారని గవర్నర్ విమర్శించారు. జిల్లాల వారీగా అభివృద్ధి ప్రణాళికలు రూపొందిస్తున్నామని, ఫించన్ల మొత్తాన్ని రెట్టింపు చేసి రూ. 2 వేలు ఇస్తామని ఆయన చెప్పారు. 11 బీసీల కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేశామన్నారు. 8 బీసీ ఫెడరేషన్లను కార్పొరేషన్లుగా మార్చనున్నామని నరసింహన్ వివరించారు. "రూరల్, అర్బన్ హౌసింగ్ స్కీమ్ అమలు చేస్తున్నాం. పసుపు-కుంకుమ కింద డ్వాక్రా మహిళలకు రూ.10 వేలు ఇస్తున్నాం, రైతు రుణమాఫీని పూర్తి స్థాయిలో అమలు చేయనున్నాం. త్వరలోనే రెండు విడతల్లో రుణమాఫీకి చర్యలు తీసుకుంటాం. రాష్ట్రాన్ని కరవు రహిత ప్రాంతంగా తయారుచేస్తున్నాం. ఏపీ జీవనాడి పోలవరం ప్రాజెక్ట్‌కు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. నదుల అనుసంధానం పనులు వేగంగా జరుగుతున్నాయి. ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నాం" అని గవర్నర్ చెప్పారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను రెట్టింపు చేశామని గవర్నర్ నరసింహన్ తెలిపారు. "సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నాం. వ్యవసాయం, అనుబంధ రంగాల్లో 11 శాతం వృద్ధిరేటు. 2050 నాటికి ప్రపంచంలోనే ప్రముఖ ప్రాంతంగా ఏపీ ఉంది. ఆదరణ పథకం కింద వృత్తిదారులకు పరికరాలు ఇస్తున్నాం" అని గవర్నర్ చెప్పారు. ఆటోలు, ట్రాక్టర్లకు పన్నుమినహాయింపునిచ్చామని, నాలుగున్నరేళ్లలో విభజన సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదని విమర్శించారు. ఏపీ విభజన అసంబద్ధంగా జరిగిందన్నారు. విభజన కారంగాణ ఏపీ ఎంతో నష్టపోయిందని, ఏపీకి ఇస్తామన్న ప్రత్యేక హోదా ఇవ్వలేదని ఆయన ఆరోపించారు. ఏపీ అభివృద్ధిపై ఇది తీవ్ర ప్రభావం చూపిందని, కేంద్ర మద్దతు లేకపోయినా అభివృద్ధిలో దూసుకెళ్తున్నామని గవర్నర్ వివరించారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సంక్షేమ పథకాలు కొనసాగిస్తున్నామని తెలిపారు. 10శాతం ఈడబ్ల్యూఎస్‌లో 5 శాతం కాపులకు ఇవ్వబోతున్నామని, 2029 నాటికి ఏపీ నెంబర్ వన్ రాష్ట్రంగా అవతరిస్తుందని పేర్కొన్నారు. అనేక బీసీ ఫెడరేషన్లకు కార్పొరేషన్లుగా మారుస్తామని, ఆకస్మిక మరణాలతో ఆప్తులను కోల్పోయినవారికి చేయూతనిస్తున్నామని నరసింహన్ తెలిపారు. నాలుగున్నరేళ్లలో విభజన సమస్యలు పరిష్కారం కాలేదని, ఏపీ విభజన అసంబద్ధంగా జరిగిందని గవర్నర్ విమర్శించారు. ఏపీకి ఇస్తామన్న హోదా కేంద్రం ఇవ్వలేదని ఆరోపించారు. విభజన కారణంగా ఏపీ ఎంతో

మిగతా 2లో



పిచ్చోడే హంతకుడు

వన్‌టౌన్‌లో దారుణ హత్య

విశాఖ(క్రైం),న్యూస్‌లీడర్ : పాతనగరంలో దారుణ హత్య జరిగింది. ఓ పిచ్చొడు ఓ వ్యక్తిని తీవ్రంగా కొట్టి చంపిన సంఘటన ఈ ప్రాంతంలో భయబ్రాంతులకు గురిచేసింది.బుధవారం ఉదయం స్థానికంగా వున్న ఓ కాలువలో మృతదేహం పడి వుండడాన్ని గమనించి స్థానికులు వెంటనే వన్ టౌన్‌పోలీసులకు సమాచారం అందచేశారు. దీంతో పోలీసులు సీసీ పుటేజీలు ఆధారంగా నిందితుడు ఓ బిచ్చగాడిగా గుర్తించారు. అయితే మృతుడు వివరాలు కూడా తెలియరాలేదు. ఓ అజ్ఞాత వ్యక్తిగా పోలీసులు చెబుతున్నారు. పట్టపగలే, నడిరోడ్డుపై జరిగిన ఈ హత్య వన్‌టౌన్ ప్రాంతాన్ని ఒక్కసారిగా ఉలిక్కిపాటుకు గురిచేసింది. నిర్ధాక్షణ్యంగా గాయపరిచి హత్య చేసిన మతిస్థిమితం లేనివ్యక్తి, మృతుడ్ని చంపి, ఆ తరువాత అక్కడే వున్న పై కప్పులేని కల్వర్టులో తోసేయడంతో మృతదేహం మురుగుకాలువలో పడి వుంది.దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడైన బిచ్చగాడ్ని పోలీసులు అదుపులోకి తీసుకొని

మిగతా 2లో

జగమేమాయ!



టోల్‌ప్లాజాపై పల్లా బాజా

బార్ అసోసియేషన్ కేసు వేస్తే.. తానే చేశానంటూ హడావుడి

ఎమ్మెల్యే తీరుపై విస్మయం



గాజువాక, న్యూస్‌లీడర్ : హడావుడి సృష్టించడంలో గాజువాక ఎమ్మెల్యే పల్లాకు సరిరారు ఎవ్వరూ అన్నది మరొకసారి రుజువైంది. గతంతో రెండేళ్ల క్రితమే అగనంపూడి టోల్‌ప్లాజాను ఎత్తివేస్తున్నట్టు ప్రకటించారు. తన పుట్టిన రోజున ప్రకటించి పెను సంచలనమే సృష్టించారు. అంతటితో ఆగకుండా పుట్టిన రోజు వేడుకల్లో టోల్‌ఎత్తి వేసినందుకు పౌర పురస్కారాలు, నిలువెత్తు దండలతో సత్కారాలు పొందారు. ఆ తర్వాత అవన్నీ దండగ మారినవిగా తేలిపోవడంతో మిన్నకున్నారు. ఈ

మిగతా 2లో

సంచలన వార్తాపత్రిక
లీడర్

క్లాసిఫైడ్స్

విశాఖపట్నం | గురువారం 31-1-2019

చట్టబద్దత లేదు

(మొదటిపేజీ తరువాయి)

ఎటువంటి చట్టబద్దత లేదని ఆయన అన్నారు. హైకోర్టు ఏర్పాటుకు సంబంధించి పార్లమెంట్‌లో బిల్లు తయారుచేయడం, సభ్యుల మధ్యకు పెట్టి చర్చ జరపడం మెజారిటీ సభ్యుల ద్వారా ఆమోదింపచేయడం వంటివి ఉండాలని ఆయన అభిప్రాయపడ్డారు. అయితే ఇవన్నీ దాటుకుని కేవలం రాష్ట్రపతి ఉత్తర్వులతో ఏపీలో ఏర్పాటైన హైకోర్టు దేశంలోనే మొదటిది అని చలమేశ్వర్ అన్నారు. దీనిపైన బాధ్యత కలిగిన ప్రతిపక్షాలు కూడా అభ్యంతరాలను లేవనెత్తక పోవడం బాధాకరమని ఆయన అన్నారు. పార్లమెంట్‌లో చట్టాలు చేయడం అంటే ప్రజల నమ్మకాన్ని, వారి ప్రాతినిధ్యాన్ని, జవాబుదారీతనాన్ని నిలబెట్టడమేనని ఆయన అన్నారు. అటువంటిది పార్లమెంట్‌ను పూర్తిగా పక్కన పెట్టేసి హైకోర్టు ఏర్పాటు వంటి కీలకమైన నిర్ణయాన్ని ఎలా తీసుకుంటారని ఆయన ప్రశ్నించారు. ప్రతిపక్షాల నిర్లక్ష్యంతో పార్లమెంట్ గౌరవం, విలువ, చట్టాలకు ఉన్న గౌరవం వంటివి కూడా ఇబ్బందులలో పడతాయని ఆయన హెచ్చరించారు. ఇదిలా ఉండగా, చలమేశ్వర్ లేవనెత్తిన ఈ అభ్యంతరాలు ఇపుడు సర్వత్రా చర్చనీయాంశమవుతున్నాయి. చట్టబద్ధంగా ఏపీ హైకోర్టు ఏర్పాటుకాలేదన్న మాటతో న్యాయ నిపుణులు సైతం ఈ అశంపై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. ఈ వివాదం ఇంతటితో ఆగుతుందా లేక ముందు ముందు కొనసాగుతుందా అన్నదిచూడాలి. ఏదేమైనా రాజ్యాంగ మౌలిక సూత్రాలను, నిబంధనలను పక్కన పెట్టి ఇంతటి పెద్ద నిర్ణయం జరిగిపోవడం మాత్రం ఆశ్చర్యకరమేనని అంతా అంటున్నారు. తాజాగా చలమేశ్వర్ చేసిన ఆరోపణలతో నరేంద్రమోడీ సర్కార్‌కు కొత్త తలనొప్పులు వచ్చే ప్రమాదమూ ఉందని అంటున్నారు.

పల్స్ సర్వే పేరుతో హల్‌చల్

వైసీపీ పేర్లు తొలగిస్తున్నారంటున్న మళ్ల



ఎన్ఏడీ, న్యూస్‌లీడర్: పలు ప్రాంతాల్లో పల్స్ సర్వే పేరుతో సోషల్ మీడియా బృందం హల్‌చేస్తూ స్థానికులను ఆందోళనకు గురి చేస్తున్నారు. ఈ కోవలో పశ్చిమ నియోజకవర్గం స్థానిక జీవీఎంసీ 41 వార్డ్ భవని గార్డెన్స్ సిద్దార్థనగర్ పలు ప్రాంతాల్లో కొందరు వ్యక్తులు ఇతర ప్రాంతాల నుండి వచ్చిన కొందరు వ్యక్తులు హల్చల్ చేస్తుండగా స్థానికులు పట్టుకొని కంచరపాలెం పోలీసులకు అప్పగించారు. సోషల్ మీడియా పేరుతో సర్వే చేస్తున్న కొంతమంది వ్యక్తులను స్థానికులు అడ్డుకుని పోలీసులకు పట్టించారు. నెల్లూరు నల్గొండ, వరంగల్ వంటి పట్టణాల నుంచి సుమారు 60 మంది బృందం నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో సర్వే నిర్వహిస్తున్నట్లు ఆ వ్యక్తులు తెలుపుతున్నారు. సోషల్ పోస్టు ప్రొఫెషనల్ సర్వీసు పేరుతో వారి వద్ద గుర్తింపు కార్డులు ఉన్నాయి. అయితే గుర్తింపు కార్డులు కొంత గడువు వరకే ఉన్నాయి. కాలం చెల్లిన గుర్తింపు కార్డులతో గ్రామాల్లో సర్వే నిర్వహిస్తుండటంతో కొంతమంది యువకులు అడ్డుకున్నారు. ప్రజా వాయిస్ అను సంస్థ పేరుతో సర్వే అన్న ఒక ప్రొఫార్మాలో మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ ఎంపీపీలు, న్యాయవాదులు, కుల సంఘాల నాయకులు, స్వచ్ఛంద సేవా ప్రతినిధులు, గ్రామాల్లో నివాసముండే ప్రభుత్వ ఉపాధ్యాయులు, టీడీపీ, వైఎస్సార్ సీపీ నాయకులు, జనసేన నాయకుల నుంచి సమాచారం సేకరిస్తున్నారు. ఈ మేరకు వైఎస్ఆర్ సీపీ నగర అధ్యక్షుడు మళ్ల విజయ ప్రసాద్ హుటాహుటిన స్థానిక కంచరపాలెం పోలీస్స్టేషన్కు చేరుకొని సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు .ఈ సందర్భంగా మళ్ల విజయప్రసాద్ మాట్లాడుతూ దొంగ సర్వేల పేరుతో టిడిపి నాయకులు అక్రమంగా పలు ప్రాంతాల నుంచి వచ్చి ఓట్లను తొలగిస్తున్నారని ఇది చాలా బాధాకరమని ఆవేదన ఆయన అభిప్రాయపడ్డారు. ప్రతిపక్ష వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సానుభూతిపరుల ఓట్ల తొలగింపే లక్ష్యంగా జిల్లాలో బోగస్ సర్వేలు జరుగుతున్నాయి. ఈ వ్యవహారం వెనుక అధికా పార్టీ నేతల హస్తం ఉన్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఓట్ల తొలగింపు కోసం సాంకేతిక పరిజ్ఞానం కలిగిన నిపుణులను అనంతపురం, చిత్తూరు జిల్లాల నుంచి రప్పిస్తున్నారు. వారికీ ఇచ్చిన ట్యాబ్‌ల్లో పలు ప్రశ్నలు ఉంటాయని నిందితులు వెల్లడించారు . ఓటర్లను ప్రశ్నించి, సమాధానాలు రాబట్టాల్సి ఉంటుందని చెప్పాడు. మీరు టీవీ చూస్తారా? గ్రామంలో ఉన్న సమస్యలు, రాష్ట్ర స్థాయిలో ప్రజా సమస్యలను ఎవరు పరిష్కరిస్తారు? సీఎం పనితీరుపై మీ అభిప్రాయం ఏంటి? గత ప్రభుత్వంతో పోల్చితే ప్రస్తుత ప్రభుత్వంలో అవినీతిపై మీ అభిప్రాయం? వైఎస్ జగన్ ఇచ్చిన హామీలు నెరవేరుస్తాడా? రానున్న ఎన్నికల్లో మీరు ఎవరికి ఓటు వేస్తారు? లాంటి ప్రశ్నలు 18 వరకూ ఉన్నట్లు సర్వే బృందం సభ్యులు చెప్పారు. సర్కారుకి వ్యతిరేకంగా సమాధానాలు చెప్పేవారి ఓట్లను తొలగించాలంటూ తమకు స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయన్నారు.ఈ తరహా అధికార పార్టీ అవినీతి ఓట్ల గల్లంత కార్యక్రమాలు చేసిన చర్యలు తప్పవని మళ్ళా పేర్కొన్నారు. ఈ మేరకు కంచరపాలెం పోలీసులు ముగ్గురిని వారి వద్ద నుండి 3 టాబ్లు స్వాధీనం చేసుకుని అదుపులోకి తీసుకున్నారు ఈ మేరకు కంచరపాలెం పోలీస్ స్టేషన్ సిఐ భవానీ ప్రసాద్ ఆధ్వర్యంలో ఎస్ ఐ సూర్యనారాయణ ఈ కేసు దర్యాప్తు చేస్తున్నారు .ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జియ్యాని శ్రీధర్ ముర్రు నానాజీ గొర్లె అప్పలస్వామినాయుడు దొడ్డి సతీష్ తదితరులు ఉన్నారు .



పల్లా బాజా

(మొదటిపేజీ తరువాయి)

నేపథ్యంలో గాజువాక బార్ అసోసియేషన్ తరుపున పూర్వపు గాజువాక బార్ అసోషియేషన్ అధ్యక్షుడు వెన్నల ఈశ్వరరావు 303/2017తో ప్రజా ప్రయోజనాల వ్యాజ్యం వేశారు. ఈ వ్యాజ్యంపై విచారించిన ఆంధ్రప్రదేశ్ హైకోర్ట్ ప్రధాన న్యాయమూర్తి సి ప్రవీణ్‌కుమార్ మహావిశాఖ నగర పరిధిలో విస్తరించి ఉన్న జాతీయ రహదారిపై టోల్‌వసూలు కొనసాగింపును నిలిపి వేస్తున్నట్టు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. అయితే ఉత్తర్వుల ప్రతి పూర్తి పాఠం చదవకుండానే ఆఘమేఘాల మీద విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఏళ్ల తరబడి సమస్యగా ఉన్న టోల్‌ప్లాజాను ఎత్తివేయడం ద్వారా తన ఎన్నికల వాగ్ధానాన్ని నిలుపుకున్నట్టు సంచలన ప్రకటన చేశారు. అయితే విలేకరుల సమావేశంలో న్యాయమూర్తులు జస్టిస్ ప్రవీణ్‌కుమార్, జస్టిస్ సత్యనారాయణ మూర్తిలు జారీ చేసిన ఉత్తర్వులకు బదులు చిన్నపాటి సంక్షిప్త సమాచారాన్ని విలేకరులకిచ్చారు. ఈ ఉత్తర్వుల ప్రకారం కేంద్ర జాతీయ రహదారులు, ఉపరితల రవాణాశాఖ 2015 మే 1 న ప్రకటించిన గెజిట్ నోటిఫికేషన్ ఎస్‌వో 1150(ఇ) మేరకు విశాఖపట్నం సిటీ పరిధిలో టోల్ వసూళ్లు కొనసాగింపును నిలిపి వేసినట్టు తీర్పులో పేర్కొన్నట్టు తెలిపారు. అలాగే తొలగించిన జాతీయ రహదారిపై ఆరునెలలకు ముందు ఎంత వేగంగా అయితే అంత త్వరగా టోల్‌ప్లాజాను విశాఖ పట్నం సిటీ పరిధినుంచి తరలించాలని న్యాయమూర్తులు ఆదేశించినట్టు చెప్పారు. నిజానికి ఈ పిల్‌ను గాజువాక బార్ అసోసియేషన్ తరుపున పూర్వపు అధ్యక్షుడు వెన్నల ఈశ్వరరావు ఉమ్మడి హైకోర్టులో దాఖలు చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక హైకోర్టు ఏర్పాటు అయిన తర్వాత వెలువడిన తొలి తీర్పుగా దీన్ని పేర్కొంటున్నారు. దీన్ని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తన ప్రతిభగా చెప్పుకోవడం పట్ల పలువురు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రజా సమస్యలపై స్పందించే సామాజిక చైతన్యం న్యాయవాదుల్లో ఉందని ప్రకటించేందుకు బార్ అసోసియేషన్ సభ్యులు తాపత్రయ పడ్తుండగా ఎమ్మెల్యే మాత్రం న్యాయస్థానం ఇచ్చిన తీర్పును సైతం తాను సాధించినట్టు చెప్పుకోవడం పట్ల పలు అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నాయి. ఇది ఇలా ఉండగా బుధవారం నాడు అగనంపూడి టోల్ ప్లాజాలో టోల్ వసూళ్లు యథావిధిగా కొనసాగాయి. తీర్పు విషయాన్ని ప్రస్తావించినప్పటకీ తమకు ఆరునెలలు గడువు ఉందని టోల్‌ప్లాజా నిర్వాహకులు సెలవిస్తున్నారు. టోల్‌ప్లాజా నిర్మాణం జరగకుండా బూత్‌లలో వసూళ్లు సాధ్యం కాదని చెబుతున్నారు. అలాగే గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చినప్పటకీ పూర్తిస్థాయిలో అనకాపల్లి-ఆనందపురం నాలుగు లైన్ల రహదారి వినియోగంలోకి రాలేదు. ప్రస్తుతం ఉన్న రహదారిని చోదకులు వినియోగిస్తున్నారు. కాగా, రాష్ట్ర ప్రభుత్వం జాతీయ రహదారులను మద్యం షాపుల కోసం డిస్ట్రిక్ట్ లీడ్ రోడ్డులుగా ప్రకటించింది. అనకాపల్లి-గాజువాక రహదారి జాతీయ రహదారి కాదని కేంద్ర గెజిట్ చెబుతుండగా, రాష్ట్ర గెజిట్ డిఎల్ రోడ్డుగా పేర్కొంటుంది. అటు కేంద్రం, ఇటు రాష్ట్రం చెప్పేది ఒక్కటే జాతీయ రహదారి కాదని.. మరి టోల్ ఎలా వసూళ్ చేస్తారో ఎలిన వారికే తెలియాలి. ఇప్పుడు రాష్ట్ర హైకోర్టు సయితం టోల్ వసూలును నిలిపివేయమని ఉత్తర్వులిచ్చింది. నేడో రేపో టోల్ వసూలు నిలిచిపోతాయి. కాని ఎమ్మెల్యే హడావుడే అర్దం కానిదల్లా... బార్ అసోసియేషన్ క్రెడిట్‌ను వాడుకోవడం ఎమ్మెల్యే పల్లాకు తగదంటున్నారు.

నెంబర్ వన్‌గా ఏపీ

(మొదటిపేజీ తరువాయి)

నష్టపోయిందని నరసింహన్ ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు 56 నిమిషాల పాటు గవర్నర్ ప్రసంగం కొనసాగింది. 99 అంశాలపై 40 పేజీల ప్రసంగాన్ని గవర్నర్ చదివి వినిపించారు. ఆపై జాతిపిత మహాత్మాగాంధీకి శాసనమండలి, శాసనసభ సభ్యులు నివాళులర్పించారు. అనంతరం ఉభయసభలు గురువారానికి వాయిదా పడ్డాయి. కాగా అంతకు ముందు ఉదయం 9 గంటలకు అసెంబ్లీ కమిటీ హాల్‌లో రాష్ట్ర మంత్రివర్గం భేటీ అయింది. ఈ భేటీలో గవర్నర్ ప్రసంగాన్ని కేబినెట్ ఆమోదించింది. అసెంబ్లీ సమావేశాలకు బీజేపీ ఎమ్మెల్యేలు కామినేని శ్రీనివాసరావు, విష్ణుకుమార్‌రాజు, మాణిక్యాలరావు, సోము వీర్రాజు హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు రేపటికి వాయిదా పడ్డాయి. ఉదయం సమావేశాలు ప్రారంభమైన వెంటనే గవర్నర్ నరసింహన్ ఉభయసభలను ఉద్దేశించి ప్రసంగించారు.

పిచ్చోడే హంతకుడు

(మొదటిపేజీ తరువాయి)

కేజీహెచ్‌కు తరలించారు.హతుడికి, మతిస్థిమితం గా చెబుతున్న హంతకుడికి గల సంబంధం ఏమిటని, ఆ వ్యక్తిని హత్యచేయడానికి దారి తీసిన పరిస్థితులపై పోలీసులు ప్రత్యక్ష సాక్షులు, స్థానికులను విచారిస్తున్నారు. ఇదిలావుండగా పిచ్చోళ్ల వ్యవహారం ఇటీవల కాలంలో నగరంలో మరింత శృతిమించిపోతోంది. ఎక్కడెక్కడి నుంచో పెద్ద ఎత్తున మతిస్థిమితం లేని వ్యక్తులు నగరంలో ఎక్కడిపడితే అక్కడ సంచరిస్తుండడం, భయంకరంగా కనిపించే వారు ఏ క్షణాన ఏం చేస్తారో కూడా ఎవరికీ అంతుపట్టని పరిస్థితులు నడుమ స్థానికులు తీవ్ర భయాందోళనకు గురౌతున్నారు.

చంద్రబాబు డబుల్ సిక్సర్

(మొదటిపేజీ తరువాయి)

శాతం పైగా ఉన్న బీసీలను ఆకట్టుకోవడానికి మరో మంత్రం వేశారు. అదే జయహో బీసీ. రాజమహేంద్రవరంలో నిర్వహించిన బీసీ సభ అదిరిపోయే స్థాయిలో జరిగింది.నిజానికి టీడీపీకి, బీసీలకు మధ్య ఉన్న అనుబంధం ఈనాటిది కాదు, పార్టీ పెట్టిన దగ్గర నుంచి బీసీలను చేరదీసి వారికి రాజకీయ అధికారాన్ని అప్పగించిన పార్టీగా టీడీపీని బీసీలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారు. అదే వరుసలో మరింతగా వారిని ప్రోత్సహించేలా చంద్రబాబు సర్కార్ బీసీలకు అనేక వరాలను కురిపించడంతో బీసీలలోని అన్ని కులాలు ఇపుడు ఖుషీ అవుతున్నాయి. ప్రతీ బీసీ కులానికి ఓ కార్పొరేషన్ ఏర్పాటుచేస్తామని చంద్రబాబు చేసిన ప్రకటనతో ఆ సామాజికవర్గాలు ఇపుడు పసుపు పార్టీ వైపు చూసే పరిస్థితి ఏర్పడింది. అదే విధంగా కాపులను బీసీలలో చేర్చేందుకు బాబు సర్కార్ ఏణ్ణర్ధం క్రితం అసెంబ్లీలో బిల్లు చేసి కేంద్రానికి పంపించింది. ఇపుడు తాజాగా కేంద్రం పది శాతం అగ్రవర్ణ పేదలకు రిజర్వేషన్లు ఇస్తోంది. దాంతో, అందులో నుంచి అయిదు శాతం కాపులకు కేటాయించేందుకు చట్టాన్ని చేయాలని బాబు సర్కార్ చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకుంది. దీంతో, కాపులకు ఇచ్చిన అతి పెద్ద హామీని టీడీపీ విజయవంతంగా నెరవేర్చినట్లవుతుంది. చివరి అసెంబ్లీ సమావేశాలలో కాపులకు సంబంధించిన బిల్లు చట్టరూపం దాల్చే అవకాశం ఉంది. అదే విధంగా రైతుల కోసం రైతు బంధు తరహాలో మరో కొత్తపథకానికి కూడా బాబు సర్కార్ శ్రీకారం చుట్టబోతోంది. ఆ పథకం ద్వారా ఏపీవ్యాప్తంగా ఉన్న సన్న కారు, చిన్నకారు రైతులతో పాటు, కౌలుదారులందరికీ కూడా కలసివచ్చేలా నగదు బదిలీ పథకాన్ని అమలుచేయనున్నారు. ప్రతీ ఎకరాకు పదివేల రూపాయలు తక్కువ కాకుండా నేరుగా పెట్టుబడి మొత్తాన్ని అందించేందుకు టీడీపీ ప్రభుత్వం సిద్ధపడుతోంది. ఇదే జరిగితే రైతువర్గాలన్నీ కూడా టీడీపీకీ జై కొట్టే పరిస్థితి ఉంటుందనడంలో అతిశయోక్తి లేదు. నిజానికి ఏపీలో దాదాపుగా అయిదేళ్లుగా అధికారంలో ఉన్న టీడీపీ పట్ల అటు జనాలలో, ఇటు వివిధ వర్గాలలో కొంత వ్యతిరేకత ఉన్న మాట వాస్తవం. దాన్ని తిప్పికొట్టేందుకు, విపక్షాల దాడిని ఎదుర్కొనేందుకు టీడీపీ తీస్తున్న ఒక్కో అస్త్రం సిక్సర్ మాదిరిగా మారి విపక్షాన్ని క్లీన్ బౌల్డ్ చేస్తోంది. మరోమారు అధికారంలోకి రావాలనుకుంటున్న టీడీపీకి ఇపుడు సానుకూల వాతావరణాన్ని కల్పించడమే కాదు, అటు క్యాడర్లోనూ గట్టి నమ్మకాన్ని నింపేందుకు బాబు పథకాలు బ్రహ్మాండమైన ప్రభావాన్ని చూపిస్తు న్నాయనడంలో సందేహం లేదంటున్నారు. మరి ఇదే జోరు దూకుడు సాగిస్తే టీడీపీకి రానున్న ఎన్నికలలో ఎదురులేదన్నది ఆ పార్టీ వర్గాల మాట. దానికి ధీటుగా విపక్షం వైసీపీ ఏ రకమైన వ్యూహాలను అనుసరిస్తున్నదాని మీదనే ఆ పార్టీ విజయం ఆధారపడి ఉంది.



హైదరాబాద్‌లో అమెరికన్ కాన్సులేట్ క్యాథరిన్ బి.హడ్డా బుధవారం శ్రీ వైయస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిశారు. లోటస్‌పాండ్‌లోని నివాసంలో అమెరికన్ కాన్సులేట్ జనరల్ జగన్‌ను కలిశారు. మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా, అక్కడే ఆయన చిత్రపటానికి పూలు సమర్పించిన క్యాథరిన్ ఘన నివాళులర్పించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీ పి.మిధున్‌రెడ్డి, పార్టీ రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

104 ఉద్యోగులు వినూత్న నిరసన

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ గత ఎనిమిది రోజులుగా గాంధీ విగ్రహం ఎదుట దీక్షలు చేస్తున్న 104 ఉద్యోగులు బుధవారం వినూత్న నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. 104ను ప్రభుత్వమే నిర్వహించాలని,జీవో 151 ప్రకారం వేతనాలు పెంచాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దీక్షా కార్యక్రమంలో ఉద్యోగులతో పాటు వారి కుటుంబ సభ్యులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు, మహిళలు వినూత్న రీతిలో ఫ్లెక్సీలు ప్రదర్శించారు. చిన్నారుల చేతిలో వున్న ఫ్లెక్సీలు అందరినీ ఆలోచింపచేశాయి." సీఎం తాతగారూ ... మా నాన్నకు జీవో 151 ప్రకారం జీతాలు పెంచండి", " నేను పుట్టకముందు మా నాన్నకు ఎంత జీతం వచ్చేదో... ఇప్పుడు అదే జీతం వస్తోంది.. కాబట్టి మా నాన్నకు కనీస వేతనం ఇవ్వండి", 'చంద్రన్నా.. మా



గోడు విను'అంటూ పేర్కొనడంతో అటువైపుగా వెళ్లేవారంతా ఆసక్తిగా తిలకించారు. కార్యక్రమానుద్దేశించి 104 ఉద్యోగ సంఘం నాయకులు మాట్లాడుతూ రోజులు తరబడి తాము దీక్షలు నిర్వహిస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి,తమను, తమ కుటుంబాలను ఆదుకోవాలని వారు కోరారు.

మార్కెట్‌లో అభివృద్ధి పనులను శంకుస్థాపన



మల్కాపురం, న్యూస్‌లీడర్: జీవీఎంసీ 49 వార్డు మల్కాపురం మార్కెట్‌లో 40 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులకు తెలుగుదేశం పార్టీ 49 వార్డు అధ్యక్షుడు మాజి సోమేష్ బుధవారం శంకుస్థాపన చేశారు ఈ కార్యక్రమం నకు జిల్లా టిడిపి కార్యదర్శి కాకి పొలిరెడ్డి రాష్ట్ర టిడిపి ఎస్సీ సీఎల్ కార్యదర్శి నీలాపు జోజిబాబు 49 వార్డు టీడీపీ మహిళా అధ్యక్షరాలు సర్వసిద్ధి శ్రీలక్ష్మి, టిడిపి నాయకులు నరసింగరావు, బర్ల కన్న బొట్టా చిన్న పాల్గున్నారు

సంచలన వార్తా పత్రిక
లీడర్
విశాఖపట్నం సిటీ

టీబీ వ్యాధిపై అవగాహన

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: విశాఖ రైల్వేస్టేషన్ ఆవరణలో ఆటో యూనియన్ నాయకుడుకి టీబీ లక్షణాల గురించి వివరిస్తూ తీసు కోవాల్సిన జాగ్రత్తలు చెప్పారు. ఈ వ్యాధి లక్షణాలను తీసు కో వాల్సిన చర్యలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. క మ్యూనిటీ హెల్త్ వర్కర్ ఐమంది శ్రీనివాసరావు ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించారు.



విశాఖపట్నం | గురువారం 31-1-2019

మహాత్మునికి మహా నివాళి

వాడవాడలా గాంధీ వర్ధంతి

విశాఖపట్నం,న్యూస్‌లీడర్ మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా నగరవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో కార్యక్రమాలను నిర్వహించారు. జీవీఎంసీ ఎదురుగా వున్న గాంధీ విగ్రహం వద్ద పెద్ద ఎత్తున వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాప్రతినిధులు,వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, ప్రజా సంఘాలు, విద్యార్థులు గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మహాత్ముని త్యాగాలను గుర్తుచేసుకున్నారు. ఆయన బాటలోనే పయనించాలని, శాంతి పెంపొందించాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. అలాగే నగరంలోని వివిధ కూడలిలో వున్న గాంధీ విగ్రహాల వద్ద కూడా విగ్రహాలకు పూలమాలలు వేశారు. నగరంలోని విద్యా స ంస్థలు, ప్రభుత్వ,ప్రయివేటు కార్యాలయాల్లో కూడా గాంధీజీ వర్ధంతి కార్యక్రమాలను నిర్వహించారు. మహాత్ముని చిత్రపటానికి పూలమాలలు వేసి భారత స్వాతంత్ర్య పోరాటంలో గాంధీజీ చేసిన త్యాగాలు, పోరాటాలను వివరించారు. అలాగే పలు వీధుల్లో కూడా స్థానిక యువజన సంఘాలు, రాజకీయ నాయకులు ప్రత్యేకంగా గాంధీ వర్ధంతి కార్యక్రమాలను నిర్వహించారు. దాదాపునగరవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో గాంధీజీకి ఘన నివాళులర్పించారు.

వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో ...



వాసవీ క్లబ్ గ్రేటర్ విశాఖ కపుల్స్ ఆధ్వర్యంలో అల్లిపురం మెయిన్ రోడ్డులో గల గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న క్లబ్ అధ్యక్షురాలు సన్నిధి లక్ష్మి, క్లబ్ సభ్యులు.

మధురవాడ...



జీవీఎంసీ 5వ వార్డు చంద్రంపాలెం బాపూజీ కళామందిరం వద్ద మహాత్మా గాంధీ 71వ వర్ధంతి కార్యక్రమం 5వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా గాంధీ నిలువెత్తు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం అహింసా మార్గంలో పోరాడి దేశానికి స్వాతంత్రం సంపాధించిన వ్యక్తుల లో ప్రముఖులు మహాత్మా గాంధీ అని, నేటి సమాజంలో ఎలాంటి సమస్యనై నను అహింసా మార్గంలోను శాంతి యుతంగా పరిష్కరించుకోవాలని, నేటి తరం యువత గాంధీ మార్గంలో నడుచుకోవాలని కోరారు. ఈ కార్యక్ర మంలో భీమిలి బ్లాకు 2 కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిల్లా క ృష్ణమూర్తి పాత్రు డు, 5వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిల్లా సూరిబాబు, 4వ వార్డ్అధ్య క్షులు పోతిన ఎల్లాజీ, మాజీ సర్పంచ్ పిల్లా లక్ష్మణ,పిల్లా నర్సింగరావు ,పోతిన వెంకట రమణ,, పిల్లా అప్పన్న, పీస రామరావు,జగుపిల్లి అప్పారావు పిల్లా పోతురాజు,బ్రహ్మం,బి.రాంబాబు, పిల్లా రాము, యస్. రమేష్ కాటుపిల్లి గోపి, జనసేన నాయకులు జగుపిల్లి నాని, పిల్లా శ్రీనువాసరావు పాల్గొన్నారు.

జనసేన ఆధ్వర్యంలో...



విశాఖ ఉత్తర నియొజకవర్గ జనసేన నాయకురాలు పసుపులేటి ఉషాకిరణ్ అధ్వర్యంలో మహాత్మా గాంధీజీ 71వ వర్ధంతి సందర్భంగా స్థానిక 38వ వార్డు స్కేటింగ్ పార్కులో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గాంధిజీ చేసిన సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో వనిత వాకర్స్ క్లబ్ ప్రెసిడెంట్ జె.ఉమ, సెక్రట్రీ మాదవి, జయ, ప్రభ, జ్యోత్సన గాయత్రి, వాకర్స్ క్లబ్ ఎలెక్ట్ గవర్నర్ అర్జునరావు, మురళీ, వెంకటరావు, సత్యనారయణ, గోపికల్యాణ్, శ్రీనివాస్, రంగారావు, తదితరులు పాల్గొన్నారు.

గాజువాకలో.....



తెల్లవారి దాస్య సృంఖ లాలను తెంచి జాతికి స్వేచ్ఛా వాయువులు ప్రసాదించిన మహాత్ముని అశయ సాధనకు అందరూ కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే, జనసేన పార్టీ నాయకుడు చింతలపూడి వెంకట్రామయ్య పిలుపు నిచ్చారు. బుధవారం ఆయన జివిఎంసి 53వ వార్డు వడ్లపూడి కణితి ఆర్‌హెచ్ కాలనీలోని మహాత్ముని విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళలర్పించారు. మహాత్ముని 71వ వర్ధంతి సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక స్వపరిపాలన, శాంతి మహాత్ముని ఆశయాలన్నారు. నేడు ఆయన ఆశయ సాధన కోసం కృషిచేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ సందర్భంగా ఆయన మహాత్ముడు మోహన్‌దాస్ కరంచంద్ గాంధీ జాతికి చేసిన సేవలను శ్లాఘించారు. ఈ కార్యక్రమంలో బలిరెడ్డి నాగేశ్వరరావు, కనుమూరి మహేష్, కాకి మధు, సుహాసిని, టి త్రినాధ్ తదితరులు పాల్గొన్నారు. కాగా, 56వ వార్డు అగనంపూడి మహాత్మాగాంధీ సేవా సంఘం ఆధ్వర్యంలో మహాత్ముని చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే పెదమడకలో మహాత్ముని వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిత్త రామారావు, మామిడి సత్తిబాబు, కరణం జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో ....



జాతిపిత మహాత్మాగాంధీ 71వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. జేసీ2 డాక్టర్ సిరి గాంధీ చిత్రపటానికి పూలమల వేసి ఘననివాళులర్పించారు. ఈ సందర్భంగా దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసిన ఎంతో మంది మహానుభావులలో గాంధీజీకి జాతిపితగా నిలిచిపో యరన్నారు. ఈ కార్యక్ర మంలో కలెక్టరేట్ కార్యాలయం అధికారులు , సిబ్బంది పాల్గొని రెండు నిమిషాలు మౌనంపాటించారు.

సమాచార శాఖ కార్యాలయంలో ...

జాతిపిత మహాత్మాగాంధీ 71వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. సమాచార శాఖ పౌర సంబందాల శాఖ డిప్యూటీ డైరెక్టర్ కార్యాలయంలో డివిజనల్ పౌర సంబం ధాల అదికారి కె.సుమిత్రదేవి పౌం సంబంధాల అదికారి ఎస్. శ్రీనివాసరావు గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు అనంతరం రెండు నిమిషాలు మౌనంపాటించారు.ఈ కార్యక్ర మంలో కార్యాలయం సిబ్బంది సిబ్బంది పాల్గొన్నారు.



జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద......



జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతిని మతసామరస్య దినంగా పాటించాలని డిమాండ్ చేస్తూ జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద భారత సాంస్కృతిక సహకార స్నేహ సంఘం శాంతిర్యాలీ చేపట్టారు.ఈ సందర్భంగా సంస్థ కార్యదర్శి వి గౌతమ్ మాట్లాడుతూ దేశంలో అశాంతి, హింస, అసహనం ఎక్కువగా చోటుచేసుకుంటున్నాయని.ఆహారం, వస్త్రధారణ, భావప్రకటనలపై ఆంక్షలు పెరిగిపోతున్నా యన్నారు.మూఢనమ్మకాల నిర్మూలన కోసం కృషిచేసిన ఎందరో మతోన్మాదుల చేతుల్లో హతమయ్యారని ఆవేదన చెందారు. ధనిక పేదవర్గాల మధ్య వ్యత్యాసం పెరిగిపోయిందని, దేశసంపద మొత్తం కేవలం 9మంది ధనికులవద్దే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఓడి ఎంజెఎంస ఇన్‌ఛార్జ్ ఫారెన్‌స్టడీస్ ఏయూ ఆచార్య డివిఆర్‌మూర్తి, సటిఎస్ సుకుమారన్, ఎన్‌బి మూర్తి, రాంప్రభు, విజ్ఞానంద్, సురేష్ అడ్వకేట్, ఆర్ లక్ష్మణరావు, ఆచార్య మంజులత, బొలేపల్లి వెంకటరమణ, సత్యాంజనేయ, శేఖర్‌మంత్రి, ఎస్వీఎన్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రానికి ప్రత్యేక హోదా ప్రకటించాలి : సీపీఐ

భీమిలి,న్యూస్‌లీడర్ : 2014 ఎన్నికల్లో ఎన్నో హామీలు గుప్పించిన ఎన్‌డిఎ ప్రభుత్వం హామీలు నెరవేర్చడంలో విఫలమయ్యిందని సీపీఐ నాయకులు విమర్శించారు. కేంద్రప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హొదా కల్పిస్తూ విభజన సమయంలో ఇచ్చిన హామీలు, వెనుకబడిన జిల్లాలకుప్రత్యేక ప్యాకేజీ తక్షణమే అమలుచేయాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి1న తలపెట్టిన రాష్ట్ర బంద్‌కు సంబంధించిన గోడపత్రికను బుధవారం జిఆర్ ఆవిష్కరిం చారు. సీపీఐ నగర సమితి కార్యవర్గసభ్యులు అల్లు బాబురావు మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌పట్ల వివక్ష చూపిస్తోందని, హామీల సాధనకై ఫిబ్రవరి 1న తలపెట్టిన రాష్ట్రబంద్‌లో అన్ని వర్గాలప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నగర సమితి సభ్యులు ద్వార కృష్ణ, టి సోమరాజు, నూలు ఆదినారాయణ, ఎస్ ప్రకాష్, వెంకటరావు, మావూరి వీర్రాజు, ఈ అప్పలరెడ్డి, సిహెచ్ అప్పలరెడ్డి, పైడి చిట్టి పాల్గొన్నారు.



టైంస్కేల్ జీవో 12ను సవరించాలి

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ కాంట్రాక్టు ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం పిఆర్‌సి 2015 మినిమం టైం స్కేల్‌ను ఏప్రిల్ 1నుంచి వర్తింపజేస్తూ జారీ చేసిన జీవో 12ను సవరించాలని ఎపి స్టేట్ గవర్నమెంట్ కాంట్రాక్టు అండ్ అవుట్‌సోర్సింగ్ ఫెడరేషన్ విశాఖ నగర కమిటీ డిమాండ్ చేస్తున్నది. ఏపీ.కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల, ఉపాధ్యాయ, కార్మి జెఎసి కార్యదర్శి పి.మణి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రభుత్వశాఖలు, ప్రభుత్వరంగ సంస్థలు, ప్రభుత్వ సొసైటీలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, యూనివర్సిటీల్లో పనిచేస్తున్న 3లక్షల మంది కాంట్రాక్టు అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను రాష్ట్ర ప్రభుత్వం దగా చేసిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఐదు లక్షల మంది కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు 2005 నుంచి 2015 వరకు మినిమం టైం స్కేల్ అంటే జీవో 2501, జీవో మూడు ద్వారా వర్తించేదని, కానీ టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత వీటికి భిన్నంగా జీవో 151, జీవో 95, జీవో 27ను అమలులోకి తెచ్చి రెగ్యులర్ ఉద్యోగుల మినిమం బేసిక్‌ను తొలగించిందని, కేటగిరీల వారీగా వేతనాలు తగ్గించే పని మొదలెట్టిందన్నారు. సుప్రీంకోర్టు కేవలం కాంట్రాక్టు ఉద్యోగులకే కాక అవుట్‌సోర్సింగ్, డైలీవేజ్, కంటింజెంట్, టెంపరరీ తదితర ఉద్యోగులందరికీ రెగ్యులర్ ఉద్యోగుల మినిమం బేసిక్‌ను వర్తింపజేయాలని తీర్పు చెప్పిందన్నారు.

3 నుంచి సాయి దుర్గా గణపతి ఆలయ వార్షికోత్సవాలు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్:స్వర్గీయ దారకొండ అప్పారావు నర్సయమ్మ దంపతులు స్థాపించిన వారి సంస్మరణార్థం పున:నిర్మించిన వెంకటేశ్వర మెట్ట పై వేంచేసియున్న శ్రీ సాయిదుర్గ గణపతి ఆలయం పంచమ వార్షికోత్సవాలను ఫిబ్రవరి 3వ తేదీ నుండి 5వ తేదీ వరకు 3 రోజులపాటు ప్రతిరోజు ఉదయం 7 గంటల నుండి 11 గంటల వరకు తిరిగి సాయంత్రం 5 గంటల నుండి 8 గంటల వరకు అత్యంత వైభవంగా ఆలయ వార్షికోత్సవాన్ని నిర్వహించదలచినాము. ఈసందర్భంగా ఆలయ అర్చకులు మావిడూరి గణేష్ శాస్త్రి సారథ్యంలో మూలవిరాట్‌లకు పంచామృతాభిషేకములు, శ్రీచక్రార్చన, మండపా వాహనము, సమస్తనామము, అర్చనలు, మూలమంత్ర హోమములు, పూర్ణాహుతి, నీరాజన మంత్ర పుష్పములు, పల్లకీ సేవ, తిరువీధి మహోత్సవము, భజ నలు, మహిళలచే కుంకుమార్చనలు, 5వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు నారాయణ సేవ, శ్రీలలితా సహస్రనామ, శ్రీవిష్ణు సహస్రనామ పారా యణములు ప్రత్యేక పూజలు నిర్వహించబడును. కావున భక్త మహాశయులు యావన్మంది పూజాది కార్యక్రమాలలో పాల్గొని మూలవిరాట్‌లను దర్శించు కొని తీర్థ ప్రసాదములను స్వీకరించి పై కార్యక్రమాన్ని జయప్రదం చేయా లని కోరుచున్నారు.

1న ఎంఎస్ఓల సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న ఐఆర్‌కే .రాజు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: ఫిబ్రవరి 1నుంచి సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కేంద్ర ప్రభుత్వం అమలు చేయనున్న ట్రాయ్ నిబంధనలను కేబుల్‌టీవీ ఆపరేటర్లు వినియోగదారులకు అవగతం చేసే దిశగా విశాఖలో ఎంఎస్‌ఓలు సమిష్టిగా శ్రీదేవి డిజిటల్‌సిస్టమ్స్ ప్రైవేట్‌లిమిటెడ్ అధినేత ఐఆర్‌కె రాజు నివాసంలో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో నూతన టారిఫ్ ఆర్డర్స్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. టెక్నికల్‌గా ఎంఎస్‌ఓలు సిద్ధంగా వున్నారని, ప్రజలు కూడా సహకరించాలన్నారు. వినియోగదారులకు అనువైన ప్యాకేజీలను సిద్ధం చేసినట్టు తెలిపారు. భవిష్యత్తులో కేబుల్ టీవీ రంగంపై తీసుకునే నిబంధనల ప్రకారం కేబుల్‌టీవీ రంగాభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ట్రాయ్ నిబంధనలు అమలు చేసేవిధంగా అందరూ ఏకతాటిపై కృషి చేస్తామని చెప్పారు. ఈ సమావేశంలో ఎస్‌డీవీ అధినేత ఐఆర్కె రాజు, జిటిపిఎల్ ప్రతినిధి జి.శ్రీనివాసరావు, మనోజ్‌దుబే, సిద్ధార్ధ్ రాణా, విన్సెట్ నుండి చంద్రశేఖర్, ఎసిటి నుంచి బివి సుబ్బారావు, ఐఎంసిఎల్ ప్రతినిధి శ్రీకుమార్, సిటికేబుల్ సాయి, కిషోర్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

హిందు ధర్మ పరిరక్షణ ట్రస్ట్ సమన్వయకర్తగా కొరుపోలు



వెంకటరావుకు ఉత్వర్వులు అందజేస్తున్న ఆంజనేయ ప్రసాద్,

విశాఖపట్నం, న్యూస్‌లీడర్:హిందు ధర్మ పరిరక్షణ ట్రస్ట్ విశాఖ డివిజన్ సమన్వయకర్తగా శ్రీ కనకమహాలక్ష్మి దేవస్థానం ఉద్యోగి కొరుపోలు వెంకటరావు నియామకమయ్యారు. ఇటీవల హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్ చైర్మన్ ఆంజనేయ ప్రసాద్ ఉత్తర్వులు అందించారు. దేవాదాయ శాఖ ముఖ్య సలహదారు చెరువు రామకోటయ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దేవాదాయ శాఖకు అనుబంధంగా హిందు ధర్మ పరిరక్షణ ట్రస్ట్ పనిచేస్తోంది. ఈ సందర్భంగా కొరుపోలు వెంకట రావును పలు దేవాలయాల సిబ్బంది అభినందించారు.కకనమహాలక్ష్మి దేవస్థానం ఉద్యోగిగా పనిచేస్తున్న కొరుపోలు వెంకటరావు గతంలో కనకమహాలక్ష్మి అమ్మవారి స్థలపురాణం పుస్తక రూ పంలో, అమ్మవారిపై 1116పదసంకీర్తనలు అన్నమయ్య సంప్రదాయంలో రచించారు.

సీతారాంకు జీవీఎంసీ ఉద్యోగుల అభినందనలు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: జీవీఎంసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్‌లో కీలక అదనపు ప్రధాన కార్యదర్శిగా సేవలందిస్తూ, చైల్డ్‌రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడుగా సేవలందిస్తున్న గొండు సీతారాంకు గౌరవ డాక్టరేట్ ప్రదానం లభించడంపై జీవీఎంసీ ఉద్యోగులు గర్వంగా భావిస్తున్నారని జీవీఎంసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ జనరల్‌సెక్రెటరీ వివి వామనరావు అన్నారు. సెయింట్‌పాల్స్ ధియోలాజికల్ కళాశాల గొండు సీతారాం గత కొన్నేళ్లుగా బాలలసంక్షేమం, అభివృద్ధికి అహర్నిశలు చేస్తున్న కృషి గాను ఈ అరుదైన పురస్కారం లభించడంపై వెంకోజీపాలెంలో యూనియన్ తరుపున ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా వామనరావు మాట్లాడుతూ కృషి పట్టుదల, శ్రమ ఉంటే ఎటువంటి కార్యమైనా సాధించవచ్చున్నారు. యూనియన్ బాధ్యతలను నిర్వహిస్తు బాలల సంక్షేమానికి రాజీలేని పోరాటాలు చేయడంలో యూనియన్ పాత్ర ఎంతో వుందన్నారు. రాబోయే కాలంలో మరెన్నో జాతీయ అంతర్జాతీయ అవార్డులు సొంతం చేసుకోవాలని ఆకాంక్షించారు. సీతారాం చేస్తున్న కార్యక్రమాలను ఆయన నిబద్ధతను కార్మికులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు బి వెంకటనారాయణ, జివికుమార్, పల్ల ఆనంద్, బొట్ట ఎర్రాజీ, జి నర్సింగ్, కె ఎల్లయ్య, డి పోలారావు, పి ఎల్లారావు, పాల్గొన్నారు.



సీతారాంను సత్కరిస్తున్న జీవీఎంసీ ఉద్యోగులు

కనీస వేతనం రూ.18వేలు చెల్లించాలి : సీఐటీయూ

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: విశాఖ మెట్రో రీజనల్ డెవలప్‌మెంట్ అధారిటీ (విఎంఆర్‌డిఎ)లో గల వివిధ పార్కులలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు కనీసవేతనం రూ.18వేలు చెల్లించాలని సిఐటియు నగర అధ్యక్షులు ఆర్.కె.ఎస్.వి.కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. విఎంఆర్‌డిఎ పరిధిలో ఉన్న సెంట్రల్‌పార్కు, కైలాసగిరి, ఉడాపార్కు, తొట్లకొండ, హెల్త్‌ఎరినా మొదలగు పార్కులలో పనిచేస్తున్న 200మంది కాంట్రాక్టు కార్మికులు సిఐటియులో చేరడం జరిగింది. ఈ సందర్భంగా జగదాంబ వద్దగల సిఐటియు ఆఫీస్‌లో సర్వసభ్యసమావేశం జరిగింది. ఈ సమావేశానికి సిఐటియు నగర అధ్యక్షులు ఆర్.కె.ఎస్. వి.కుమార్ మాట్లాడుతూ విశాఖ నగరాన్ని స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేయడంలో విఆర్ఎండిఎ పాత్ర చాలాకీలకమైందన్నారు. అందరికి అహ్లాదాన్ని, సంతోషాన్ని కలిగిస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల జీవితాల్లో మాత్రం సంతోషం కరువైందన్నారు. గత 20సం॥రాల నుండి పనిచేస్తున్న ఏవిధమైన కార్మిక చట్టాలు అమలుకావటం లేదన్నారు. వీరందరికీ వెంటనే విఎంఆర్‌డిఎ గుర్తిం పుకార్డులు, సంవత్సరానికి 2జతల యూనిఫాం, పిఎఫ్, ఇఎస్ఐ, సెలవులు, వీకర్ సెక్షన్స్‌కు నిర్మిస్తున్న ఇళ్ళను వీరికి కేటాయించాలని డిమాండ్ చేసారు. ఈ సమస్యలు పరిష్కారం కోసం కార్మికులందరూ ఐక్యంగా కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో జివిఎంసి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు పి.వెంకటరెడ్డి, నగర కార్యదర్శి బి.జగన్, సిఐటియు జిల్లా నాయకులు కె.లోకనాధం మాట్లాడుతూ కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం సిఐటియు నికరంగా పోరాడుతుందన్నారు. అనంతరం నూతన కమి టీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గౌరవాధ్యక్షులుగా ఆర్.కె.ఎస్. వి.కుమార్, అధ్యక్షులుగా సిహెచ్. దుర్గఅప్పారావు, ప్రధానకార్య దర్శిగా ఎస్. విజయ్‌కుమార్, ఉపాధ్యక్షులుగా కె.సింహాద్రి, వి. ప్రభాకర్‌రావు, కె.అప్పల స్వామి, సహాయకార్యదర్శులుగా కె.నవీన్‌కుమార్, ఎ.తాతారావు, కాశిలు, కో శాధికారిగా ఓ.పోలిరాజు,15మంది కమిటీసభ్యులుగా ఎన్నుకున్నారు.

గోడ పత్రిక ఆవిష్కరణ



గోడ పత్రికను ఆవిష్కరిస్తున్న సత్యాంజనేయ

మల్కాపురం,న్యూస్‌లీడర్ జీవీఎంసి 49వ వార్డు మల్కాపురం సిపిఐ కార్యాలయంలో విభజన హామీలు ప్రత్యేక హొదా అమలు చేయలని కోరుతూ ఫిబ్రవరి 1న చేపట్టనున్న రాష్ట్ర బంద్ విజయవంతం చేయాలి కోరుతూ ఏఐటీయూసీ నగర కార్యదర్శి కె .సత్యాంజనేయ అధ్వర్యంలో గోడ పత్రిక ఆవిష్కరించారు ఈ సందర్భంగా అయన మట్లాడుతూ ప్రత్యేక హొదా వస్తే పరిశ్రమలు వస్తాయని యువతకు ఉపాధి లభించేందన్నారు .ఈ కార్యక్రమం నకు సిపిఐ మల్కాపురం జోన్ కార్యదర్శి జి బాబురావు అప్పారావు కనకరాజు పాల్గున్నారు

నిరుద్యోగ యువతకు న్యాయం చేయండి

మంత్రి గంటాకు వినతి



మంత్రికి వినతి పత్రం అందిస్తున్న జేఏసీ నేతలు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: రాష్ట్ర క్యాబినెట్ సమావేశాలు బుధవారం నుంచి జరుగున్ననేపథ్యంలో ఏపీ నిరుద్యోగ యువతకు న్యాయం చేయాలని కోరుతూ నిరుద్యోగ జెఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సమయం హేమంత్‌కుమార్ రాష్ట్ర మానవవనరుల శాఖామంత్రి గంటా శ్రీనివాసరావుకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఎపిపీ ఎస్సీ వయోపరిమితి 44 సంవత్సరాలకు పెంచాలని, ఉద్యోగ ఖాళీలను పెంచుతూ కొత్త నోటిఫికేషన్లు విడుదల చేయాలని, డిఎస్సీ, గ్రూప్ 2 3 4కు లైబ్రరీశాఖకు, ఎస్ఐ, కానిస్టేబుల్, ప్రతిజిల్లాకు వెయ్యిఉద్యోగాలను ఈ ప్రభుత్వ కాల పరిమితిలోపు భర్తీ చేయాలన్నారు.మంత్రి గంటా శ్రీనివాసరావుకు వినతిపత్రం అందచేసిన వారిలో జి గణేష్, ఎం నాగేశ్వరరావు, ఆపికొండ ఈశ్వరరావు, సనపల తిరుపతి, ముదిలి సంతోష్ తదితరులున్నారు.

అ'కిల్' పక్షం

వంద ఎలుకలను తిన్న పిల్లి తీర్థయాత్రలకు వెళ్లినట్టుగా..' అనేది ఒక అనువాద సామెత. ఇప్పుడు ప్రత్యేకహోదా విషయంలో తెలుగుదేశం పార్టీ వ్యవహరణ తీరు అలా ఉంది. హోదా విషయంలో ఇప్పటివరకూ ఎన్నో వేషాలను వేసిన టీడీపీ ఇప్పుడు ఎన్నికల సమయానికి తగ్గట్టుగా వేషం వేస్తోంది. ప్రత్యేకహోదా కోసం అంతా తామే చేశామని తెలుగుదేశం చెప్పుకుంటోంది. అంతేకాదు.. తెలుగుదేశం పార్టీకి నచ్చని పదం అయిన 'అఖిలపక్షం'కు కూడా రెడీ అయిపోయింది.గత నాలుగున్నరేళ్లలో చంద్రబాబు నాయుడు ఏనాడూ చంద్రబాబు నాయుడు అఖిలపక్షం అనే పదాన్ని ఎత్తేవాడు కాదు. రాజధాని ఎక్కడ.. అనే అంశంతో మొదలుపెట్టి, ఏ అంశంలోనూ బాబు ఇతర పక్షాలను లెక్క చేయలేదు. అఖిలపక్ష సమావేశం అనే ఊసేలేకుండా వ్యవహరించాడు. ఇంత అహంకారంతో వ్యవహరించిన పాలకుడు ఒక్కరు కూడా ఉండరు!అయితే ఇప్పుడు ఉండవల్లి ఆధ్వర్యంలో అఖిలపక్షం అనగానే తెలుగుదేశం పార్టీవాళ్లే అక్కడ ముందు తేలారు! అది కూడా ప్రత్యేకహోదా విషయంలో వీళ్లు అక్కడ ఉమ్మడిపోరుకు రెడీ అయిపోయారట! ప్రత్యేకహోదా విషయంలో చంద్రబాబు నాయుడు నాలుగేళ్ల పాటు ఏం మాట్లాడాడు, లోకేష్ బాబు ఏమన్నాడు, తెలుగుదేశం పార్టీలోని మిగతావాళ్లు ఏమన్నారు.. అన్నీ తెలిసిన సంగతులే!'హోదాతో ఏమొస్తుంది?' అని ప్రశ్నించడంతో పాటు 'హోదా అన్నారో జైలుకే' అని హెచ్చరించింది చంద్రబాబు. 'ప్రత్యేకహోదా కావాలని అంటూ జగన్ మోహన్ రెడ్డి యువతను తప్పుదోవ పట్టిస్తున్నాడు' అన్నది లోకేష్ బాబు. మోడీతో అంటకాగుతున్న సేపూ ఇలా మాట్లాడి.. ఇప్పుడు ప్రత్యేకహోదా పోరాటంలో.. ఉండవల్లి వంటి వాళ్లను తెలుగుదేశంపార్టీ వాడుకుంటోంది.ఇలా ప్రజలను మళ్లీ కొత్త తరహాలో మోసం చేయడానికి తెలుగుదేశం తన శాయశక్తులా ప్రయత్నిస్తోంది. అందుకే అహంభావానికి కేరాఫ్ అయిన తెలుగుదేశం మంత్రులు, తెలుగుదేశం మేధావులు ఇప్పుడు ఉండవల్లి దగ్గరకు వెళ్లారు. ఇవన్నీ ఎన్నికల వరకే. ఎన్నికలు అయిపోతే అప్పుడు ఉండవల్లి వంటి వాళ్లను ఎక్కడ పెడతారో అందరికీ తెలిసిందే! అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అఖిలపక్ష భేటీకి వైసీపీ రానని చెప్పేసింది. హోదాను పూర్తిగా నీరుకార్చిన టీడీపీతో కలసి తాము పోరాటం చేయలేమని తేల్చేసింది. ఇక, టీడీపీతో సహా మిగిలిన పార్టీలన్నీ ఈ భేటీకి హాజరయ్యాయి. మరో వైపు ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన ప్రత్యేక హోదాపై పోరాటం కోసం అఖిలపక్ష సమావేశాన్ని ఈ నెల 30న నిర్వహిస్తున్నారు. ఈ భేటీకి అన్ని పక్షాలనూ ఆహ్వానించినా చంద్రబాబు నాయకత్వంలో మీటింగు కాబట్టి సహజంగానే వైసీపీ దూరంగా ఉంటుంది. అంటే ఏపీలోని రెండు ప్రధాన రాజకీయ పార్టీల మధ్యన హోదా విషయంలో ఐక్యత లేదన్నది ఇక్కడ కనిపించే విషయం. నాలుగేళ్ల పాటు కేంద్రంలో మంత్రులు కూడా కొనసాగి ప్యాకేజిని మాత్రమే ముద్దంటూ హోదాను పక్కన పెట్టిన టీడీపీతో పోరాటం ఏంటని వైసీపీ అంటోంది. వైసీపీకి హోదాపై చిత్తశుద్ధి లేదని టీడీపీ విమర్శలు చేస్తోంది. ఈ రెండు ప్రధాన పార్టీలు కలసిరాకపోతే హోదా పోరు అన్నది పూర్తిగా రాజకీయ అంశంగానే ముగిసే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

భారతీయ ఓటరు చిక్కడు..దొరకడు...!

మేనిపులేషన్. ఒక అంశాన్ని తనకు నచ్చినట్లు మలచి, అన్వయించి, సాధారణీకరించి అదే నిజమని భ్రమింపచేయడం. రాజకీయాల్లో ఇది సర్వసాధారణం. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఈ గిమ్మిక్కులు మరింతగా విజృంభించి తప్పుడు సమాచారంతో తమ ఆధిక్యాన్ని చాటుకోవాలని చూస్తుంటాయి రాజకీయ పక్షాలు. అది తప్పు కాదు. కానీ ఈ పితలాటకంలో మీడియా సంస్థలు భాగం కావడంతోనే చిక్కు వచ్చిపడు తోంది. మీడియా సంస్థలు తమ సర్క్యులేషన్, టీఆర్పీ రేటింగు కోసం ప్రజానాడిని పట్టిచూసేందుకు పూను కుంటే పరవాలేదు. కానీ పక్కాగా అమ్ముడుపోతున్నాయనే అవమానాన్ని, అనుమానాన్ని మూటగట్టుకో వడంతో విశ్వసనీయత వట్టిపోతోంది. విలువలు లుప్తమైపోతున్నాయి. మీడియా సంస్థలు ఆయా రాజ కీయ పార్టీలకు అనుకూలంగా పక్కదారిపట్టించే గణాం కాలను వండి వారుస్తున్నాయి. ఈ రెండు నెలలు ఇదే గోల పాఠక,ప్రేక్షక మెదళ్లను తొలిచేయబోతోంది.



> **"దేశంలో రాజకీయ పార్టీలకు తాము జనాలకు ఏం చేశామన్నది తెలిస్తే ఈ సర్వేల కంటే తమ పనితీరును, అంతరాత్మను బాగా నమ్ముకుంటారు. పూర్వం రోజులలో సర్వేలు ఏమీ లేవు. అయినా రాజకీయ నాయకులు ప్రజల నాడిని ఎలా పట్టు కునేవారు. అంటే వారు జనంతో మాట్లాడేవారు. వారి గుండె చప్పుడును వినేవారు. ఇపుడు అలాం టి పరిస్థితి ఉందా అంటే లేదనే సమాధానం వస్తుంది. ఈ దేశంలో రాజకీయ నాయకత్వం పూర్తిగా జనాలకు దూరంగా జరుగుతూ వస్తోంది. అందువల్లనే సగటు మనిషి ఏమనుకుంటున్నారో సర్వే కళ్లద్దా లను పెట్టుకుని చూడాల్సివస్తోంది. ఆ విధంగా జనాభిప్రాయాలను తెలుసుకోవాల్సి వస్తోంది. ఇందులో నిజాలు ఉండొచ్చు. అబద్దాలు ఉండొచ్చు. అయినా ముందే చెప్పుకు న్నట్లుగా ప్రజలు కూడా పూర్వంలా కాదు, వారు సైతం తమ భావాలను గుంభనంగానే దాచుకుంటున్నారు. తమ తీర్పు అన్నది తమకు మాత్రమే తెలి యాలని కోరుకుంటున్నారు. ఈ కారణంగానే దేశంలో చాలా సర్వేలు ఫెయిల్ అవుతున్నాయి. రాజకీ యాల్లో ఇది సర్వసా ధారణం. ఎన్నికలు సమీపి స్తున్న తరుణంలో ఈ గిమ్మిక్కులు మరిం తగా విజృంభించి తప్పుడు సమా చారంతో తమ ఆధి క్యాన్ని చాటుకోవాలని చూస్తుంటాయి దాం తోనే సర్వేలంటే కూడా విలువ, ఓ గౌరవం లేకుం డా పోయిన పరిస్థితి ఉంది."**

తాజాగా గొడవ మొదలుపెట్టింది ఇండియా టుడే. మోడీ పని అయిపోయింది. ఉత్తరప్రదేశ్ లో బలం 20 లోపునకే పరిమితమవుతోంది. మొత్తమ్మీద బీజేపీ,మిత్రపక్షాల బలం మెజార్టీ మార్కు అయిన 272కి చాలా దూరంలోనే ఆగిపోతుందని అంచనా వేసింది. పైపెచ్చు ఇప్పటికి పరోక్షమిత్రపక్షాలుగా ముద్రపడిన టీఆర్ఎస్, వైసీపీ, బీజేడీలు సహకరించినా అధికారం కష్టమేనని తేల్చిచెప్పేసింది. అదే సమయంలో మమత, అఖిలేష్, మాయా వతి కలిసి వస్తే యూపీఏ నేతృత్వంలోని కాంగ్రెసు కూటమికి అధికారం దక్కే అవకాశం స్పష్టంగా కనిపిస్తోందని లెక్క గట్టింది. అధికారపార్టీకి చిర్రెత్తించే ఫలితమిది. నిజానికి ఇండియాటుడే సర్వేని చూసి ఆగ్రహావేశా లకు గురికావడానికి కారణం కూడా ఉంది. ప్రధానంగా ఇండియాటుడేకి కొంత క్రెడిబిలిటీ ఉంది. 1979 ప్రాంతాల్లో ఇండియా టుడే ఒక సర్వే నిర్వహించింది. అప్పటికి ఎన్నికల గణాంకశాస్త్రమే ఇండియాలో అంతంతమాత్రం. ఇందిరను అంతా దూరంగా పెడుతున్న కాలం. అయినా మళ్లీ ఇందిర అధికారంలోకి రాబోతోందని ఇండియాటుడే పసిగట్టింది. అదే నిజమైంది. ఆ తర్వాత ఇండియాటుడే క్రెడిబిలిటీ ఆకాశానికి ఎగసింది. నిజం చాటిచెబితే ఆ మీడియాకు సైతం ప్రజాదరణ పెరుగుతుందనేందుకు అదో ఉదాహరణ. కానీ గడచిన దశాబ్దకాలంగా మీడియా ఆరకమైన నమ్మకాన్ని కోల్పోయింది. అయితే, తాజా ఇండియాటుడే సర్వే మాత్రం సంచలనం కలిగించింది. ఎట్టిపరిస్థితుల్లోనూ దీనికి ప్రత్యామ్నాయం ఆలోచించాల్సిందేనని బీజేపీ తలపోసింది. మరో సర్వే సంస్థతో ప్రజల్లో 52శాతం నరేంద్రమోడీనే ఇష్టపడుతున్నారని బీజేపీ పక్కా లెక్కలు తీసింది. ఇంతకీ సర్వే శాంప్లింగ్ ఎంతని చూస్తే 30వేల మంది. ఇంత విశాల భారతంలో 30 వేల సంఖ్య అంటే నామమాత్రం. అయినా రాహుల్ కచ్చితంగా మోడీ ఆదరణలో సగం కూడా పొందడం లేదని ఇద్దరికీ మధ్య చాలా గ్యాప్ ఉందని సర్వేక్షకులు ఒక నిశ్చితాభిప్రాయానికి వచ్చేశారు. ఇండియా టుడే సర్వేకి , ఈ తాజా వంటకానికి మధ్య అసలు పొంతన కుదరకపోవడమే విచిత్రం. ఇప్పుడు భారతీయ జనతాపార్టీ విజయావకాశాలన్నీ మోడీపైనే ఆధారపడి ఉన్నాయి. మోడీకి అత్యంత ఆదరణ లభించే పరిస్థితులు ఉంటే బీజేపీ ఓడిపోదు. అందులోనూ 52 శాతం ప్రజలు మోడీని ప్రధాని కావాలని కోరుకుంటే స్వీపింగ్ విజయం ఖాయం.

కానీ రెండు సర్వేలు పరస్పర విరుద్ధ ఫలితాలను చూపడం అంతుపట్టదు. ఒకదానికి మరొక దానితో సంబంధం లేదనే విధంగా ప్రాజెక్టు చేస్తూనే భయంకరమైన గ్యాప్ చూపించడం విశేషం. రెండూ నిజం కావడానికి ఆస్కారం లేదు. ఏదో ఒకటి తప్పు. రాజకీయ పార్టీలకు పరవాలేదు. ఓడిపోయే చివరిక్షణం వరకూ తామే నెగ్గుతున్నామని చెబుతారు. మీడియాకు ఆ రకమైన అవసరాలు లేవు. అయినా ప్రభుత్వానికి, లేదా ప్రతిపక్షానికి లేదా తమను స్పాన్సర్ చేస్తున్న సంస్థకు అనుకూల ఫలితాలను వండి వారుస్తున్నారు. నిజానికి ఇండియా ఓటరు చిక్కడు. దొరకడు. ప్రజల్లోకి వెళ్లే సర్వే సంస్థలకు పబ్లిక్ నుంచి సరైన స్పందన రావడం లేదు. కనీసం 30 శాతం మంది ప్రజలు తమ మనోభిప్రాయాన్ని చెప్పడానికి ఇష్టపడటం లేదు. ఏదోరకమైన పార్టీకి సానుభూతిపరులుగా ఉన్నవారు కూడా ఇబ్బందులు ఎదురవుతాయనే ఉద్దేశంతో 10శాతం వరకూ మనసు విప్పడం లేదని సర్వే సంస్థలే వాపోతున్నాయి. అంటే ప్రజల్లో 40 శాతం బయటకు తమ భావాలను బహిరంగంగా వ్యక్తం చేయడం లేదు. సర్వే శాంప్లింగ్ చాలా తక్కువ పరిణామంలో తీసుకుంటున్నారు. మాట చెప్పని వారు, అసలు సర్వే పరిధిలోకే రానివారు అంతా కలిపి చూస్తే సర్వేల ప్రామాణికతే ప్రశ్నార్థకమవుతోంది. రాజకీయ పార్టీల లెక్కలు ప్రజలపై ప్రభావం చూపే సంగతెలా ఉన్నప్పటికీ మొత్తం వ్యవస్థను కన్ఫ్యూజ్ చేస్తున్నాయి. గెలుపోట ముల గురించే దేశ నాయకత్వం నిరంతరం ఆలోచించడం విషాదకరం. ఈ మేనిపులేషన్లపై ద ృష్టి తగ్గించి దేశాన్ని ఎలా ముందుకు నడపాలనే అంశంపై కాసింత ద్రుష్టి సారిస్తే మంచిదేమో. ఇక, దేశంలో రాజకీయ పార్టీలకు తాము జనాలకు ఏం చేశామన్నది తెలిస్తే ఈ సర్వేల కంటే తమ పనితీరును, అంతరాత్మను బాగా నమ్ముకుం టారు. పూర్వం రోజులలో సర్వేలు ఏమీ లేవు.

అయినా రాజకీయ నాయకులు ప్రజల నాడిని ఎలా పట్టుకునేవారు. అంటే వారు జనంతో మాట్లాడేవారు. వారి గుండె చప్పుడును వినేవారు. ఇపుడు అలాంటి పరిస్థితి ఉందా అంటే లేదనే సమాధానం వస్తుంది. ఈ దేశంలో రాజకీయ నాయకత్వం పూర్తిగా జనాలకు దూరంగా జరుగుతూ వస్తోంది. అందువల్లనే సగటు మనిషి ఏమనుకుంటున్నారో సర్వే కళ్లద్దాలను పెట్టుకుని చూడాల్సివస్తోంది. ఆ విధంగా జనాభిప్రాయాలను తెలుసుకోవాల్సివస్తోంది. ఇందులో నిజాలు ఉండొచ్చు.

అబద్దాలు ఉండొచ్చు. అయినా ముందే చెప్పుకున్నట్లుగా ప్రజలు కూడా పూర్వంలా కాదు, వారు సైతం తమ భావాలను గుంభనంగానే దాచుకుంటున్నారు. తమ తీర్పు అన్నది తమకు మాత్రమే తెలియాలని కోరుకుంటున్నారు. ఈ కారణంగానే దేశంలో చాలా సర్వేలు ఫెయిల్ అవుతున్నాయి. ఒకటి మాత్రం నిజం. ఈ దేశంలో దాదాపుగా ప్రజలంతా ఒకే విధంగా ఆలోచన చేస్తారు. అలా మన నుంచి సర్వే మొదలుపెడితే చాలు, ఫలితం అదే వస్తుంది.


మూఢనమ్మకాలు

ముకుందరావుకి మూఢనమ్మకాలు ఎక్కువ. ప్రతి దాన్ని తాను గుడ్డిగా నమ్మడమే కాకుండా, ఇంట్లో అందర్నీ పాటించమని పేచీ పెట్టేవాడు. తండ్రి ప్రవర్తన కొడుకు మురళికి పెద్ద తలనొప్పిగా తయారయింది. ముకుందరావు ఓసారి ఏదో ముఖ్యమైన పనిమీద బయల్దేరి ఇంట్లోనుండి బయటికొచ్చాడు. అప్పుడే ఎదురుగా పిల్లి వచ్చింది. పిల్లిని తిట్టుకుంటూ ముకుందరావు తిరిగి ఇంట్లోకి వెళ్ళి కాళ్ళు కడుక్కున్నాడు. కొడుకు మురళి ఇదంతా గమనిస్తూనే వున్నాడు. అంతలో బయట పిల్లి అరుపు పెద్దగా వినపడింది. మురళి పరుగెత్తుకుంటూ బయటికి వెళ్ళి చూశాడు. అక్కడ ఓ కుక్క పిల్లిని నోట కరుచుకుపోవడం చూసి మురళి బాధపడ్డాడు. ముకుందరావు మళ్ళీ బయటికొచ్చి చూసి, పిల్లి లేదు హమ్మయ్య అనుకుని సంతృప్తిగా బయల్దేరాడు.

"ఆగు నాన్నా" అన్నాడు మురళి.

"ఏమిట్రా?" అన్నాడు ముకుందరావు, కొడుకు ఎందుకు ఆపాడో అర్థం కాక.

"దారిన వెళ్తున్న పిల్లికి మీరు ఎదురుపడ్డారు. పిల్లిని మీరు చూశారు, మిమ్మల్ని పిల్లి చూసింది. దోషం పోవడానికి మీరు ఇంట్లోకి వెళ్ళి కాళ్ళుకున్నారు. కానీ ఈ విషయం పిల్లికి తెలియక ఆ పని చేయలేదు. అందుకే మీ దోషం తగిలి, కుక్క నోట్లో పడి ప్రాణం పోగొట్టుకుంది" అని చనిపోయిన పిల్లిని చూపించాడు మురళి. ముకుందరావుకి నోట్లో పచ్చి వెలక్కాయ పడ్డట్టయింది. పిల్లిని చూసి బాధ కలిగినా, సమర్థించుకోడానికి... "ఛ... ఛ... నా వల్ల దానికి దోషం ఎందుకు కలుగుతుంది. దానికి జాగ్రత్త లేకపోవడం వల్ల చనిపోయింది" అన్నాడు. "ఇద్దరూ ఎదురుపడ్డారు. మీ వల్ల దానికి దోషం కలగనప్పుడు, దాని వల్ల మీకు ఎందుకు దోషం కలుగుతుంది? ఏదైనా జాగ్రత్త, అజాగ్రత్త వల్లే మంచి, చెడులు జరుగుతాయని భావించవచ్చుగా. చెడు జరక్కుండా జాగ్రత్త పడొచ్చుగా. మీకీ మూఢనమ్మకాలు ఎందుకు?" తండ్రిని ప్రశ్నించాడు మురళి. "నిజమేరా. అర్థం పర్థం లేని మూఢనమ్మకాలు పాటించడం అజ్ఞానమే అవుతుంది. ఇప్పటి నుండి ఏ మూఢనమ్మకాలూ పట్టించుకోను. జాగ్రత్తలు మాత్రమే పాటిస్తాను" అని చనిపోయిన పిల్లివైపు జాలిగా చూశాడు.



పిల్లి చనిపోయినందుకు మురళికి బాధ కలిగినా, తండ్రిలోని మూఢనమ్మకాల పిచ్చి వదలడం వల్ల చాలా ఆనందం కలిగింది.

దిన ఫలాలు

గురువారం 31-1-2019

మేషం: చేపట్టిన పనిలో కార్య జయం. బంధువులతో సంతోషంగా గడుపుతారు. విందు, వినోదాలలో పాల్గొంటారు. భూములు, వాహనాలు కొనుగోలు చేస్తారు.

వృషభం: కొత్త వ్యక్తులతో పరిచయమవుతారు. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ఆర్థికంగా అభివృద్ధి సాధిస్తారు. నూతనోత్సహంతో పనులు పూర్తిచేస్తారు.

మిథునం: మిత్రులతో ఏర్పడిన విభేదాలు సమసిపోతాయి. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి. కుటుంబసభ్యులతో ఆనందంగా గడుపుతారు. సన్నిహితుల సాయంతో అధిగమిస్తారు.

కర్కాటకం: ఆకస్మిక ప్రయాణాలు, కొత్త మిత్రులతో పరిచయాలు ఉంటాయి. బంధువులతో ఏర్పడిన మాట పట్టింపు లు తొలగిపోతాయి. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు.

సింహ: కొత్త వ్యక్తులతో పరిచయాలు పెరుగుతాయి. ప్రముఖుల నుంచి ఆహ్వానాలు అందుకుంటారు. స్థిరాస్తి విషయంలో పురోగతి సాధిస్తారు. కీలక నిర్ణయాలు తీసుకుంటారు.

కన్య: నూతనోత్సహంతో ముందుకు సాగుతారు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. సన్నిహితుల నుంచి సహాయ సహకారాలు అందుతాయి. వస్తులాభం పొందుతారు.

తుల: బంధువులతో ఏర్పడిన వివాదాలను పరిష్కరించుకుంటారు. గృహ నిర్మాణ ఆలోచనలు నిదానంగా సాగుతాయి. ఉద్యోగులకు బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు.

వృశ్చికం: మిత్రుల నుంచి ఒత్తిడి పెరిగినా అధిగమిస్తారు. దూర ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి. ఇంటా బయటా చికాకులు ఎదురైనా అధిగమిస్తారు.

ధనుస్సు: సన్నిహితుల నుంచి శుభవార్తలు వింటారు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు. సోదరుల నుంచి ధనలాభం పొందుతారు.

మకరం: కుటుంబసభ్యులతో ఏర్పడిన వివాదాలను పరిష్కరించుకుంటారు. గృహ నిర్మాణ ఆలోచనలలో తొందరపాటు తగదు. ఉద్యోగులకు పదోన్నతలు లభిస్తాయి.

కుంభం: కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వస్తుంది. ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా ఉంటుంది. సన్నిహితుల నుంచి ముఖ్యమైన విషయాలు తెలుసుకుంటారు. చివరకు పూర్తిచేస్తారు.

మీనం: వ్యవహారాలలో ఆటంకాలు ఎదురైనా మిత్రుల సాయం అందుతుంది. కుటుంబసభ్యుల నుంచి శుభవార్త వింటారు. బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు.

నూతన అధ్యయనం ఉదయం చేస్తే ఉత్తమం



ఫ్లైట్ టికెట్స్ బుక్ చేసుకుంటున్నారా? ఒక్క నిమిషం ఆగండి. ఏ సమయంలో చేస్తున్నారో చూడండి. ఏ సమయంలో చేస్తే డిస్కౌంట్ లభిస్తుంది? అనే అంశం మీద ఓ అధ్యయనం చెప్తున్న ఆసక్తికరమైన విశేషాలు..

ఆదివారం ఉదయం ఐదు గంటలకు ఫ్లైట్ టికెట్స్ బుక్ చేసుకుంటే తక్కువ ధరకు వస్తాయట. ట్రావెల్ బుకింగ్ సైట్ స్కైస్కానర్ సంస్థ ఇటీవల చేపట్టిన సర్వేలో ఈ విషయం వెల్లడయింది. విమానాల రాకపోకలు, వాటి టికెట్లు ఏ సమయంలో బుక్ చేసుకుంటే తక్కువ ధరకు లభిస్తాయి వంటి అంశాలపై అధ్యయనం చేశారు. వాస్తవానికి రోజు, తేది, సెలవులను బట్టి విమాన టికెట్ల రేట్లు పెరుగుతూ తగ్గుతూ ఉంటా యి. ఆ సమయంలో కూడా కొంత డిస్కౌంట్ లభిస్తుంది. అంతర్జాతీయ విమాన టికెట్లు బుక్ చేసుకోవాలనుకునే వాళ్లు అయిదు నుంచి ఆరు నెలల ముందు చేసుకుంటే మంచిదని అభిప్రాయ పడుతున్నారు. అమెరికాకు వెళ్లాలనుకునే వాళ్లు జనవరి, ఫిబ్రవరి నెలల్లో టికెట్లు బుక్ చేసుకుంటే తక్కువ ధరకు టికెట్లు లభిస్తాయని కూడా ఈ సర్వేలో తేలింది. ఏప్రిల్ నుంచి అక్టోబర్ నెలల్లో అంతర్జాతీయ ట్రిప్పులు పెట్టుకుంటే టికెట్లు తక్కువకు దొరుకుతాయట. ట్రావెల్ చేయాల నుకునే వాళ్లు సమయం, సందర్భం చూసుకొని ముందే టికెట్లు బుక్ చేసుకుంటే బాగుంటుంది.

చరిత్రలో ఈరోజు -31

1865 : ప్రముఖ ఆధ్యాత్మిక గురువు శాస్త్రీజీ మహారాజ్ జననం(మ.1951).

1902 : ప్రముఖ దౌత్యవేత్త, రాజకీయవేత్త మరియు రచయిత ఆల్వా మిర్థాల్ జననం (మ.1986).

1905 : ప్రముఖ తెలుగు రచయిత, కవి మరియు అనువాదకుడు కందుకూరి రామభద్రరావు జననం (మ.1976).


1926 : తెలంగాణ తొలితరం కవి, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు రావెళ్ళ వెంకట రామారావు జననం (మ.2013).

1969 : ప్రముఖ ఆధ్యాత్మిక గురువు మెహర్ బాబా మరణం (జ.1894).

1975 : ప్రముఖ భారతీయ సినీనటి ప్రీతీ జింతా జననం.

2004 : ప్రముఖ హిందీ నటి ,గాయని సురయ్యా మరణం (జ.1929).

2009 : దక్షిణ భారతదేశానికి చెందిన సుప్రసిద్ధ హాస్యనటుడు మరియు రంగస్థల నటుడు నగేష్ మరణం (జ.1933).




మెహెర్ బాబా (1894 ఫిబ్రవరి 25 - 1969 జనవరి 31) భారతదేశానికి చెందిన ప్రముఖ ఆధ్యాత్మిక గురువు. ఆయన జన్మనామం మెర్వన్ షెరియార్ ఇరానీ. ఆయన తాను ఒక భగవంతుని అవతారంగా ప్రకటించుకున్నాడు.మెర్వన్ షెరియార్ ఇరానీ 1894లో మహారాష్ట్రలోని పూ నాలో పుట్టాడు. ఆయన తల్లి దండ్రులు జొరాష్ట్రియన్ మతా నికి చెందిన వాళ్ళు. 19 సంవ త్సరాల వయసులో ఆయన ఆధ్యాత్మిక అన్వేషణ ప్రారం భమైంది. అందులో భాగంగా అయిదుగురు ఆధ్యాత్మిక గురువులని కలిశాడు. తరువాత 1922 లో ఆయనే ఒక సంప్రదాయాన్ని ప్రారంభించి 27 ఏళ్ళు వచ్చేసరికి శిష్యులను సంపాదించుకున్నాడు.జులై 10 1925 నుంచి తనువు చాలించేంత వరకు మౌన దీక్షలో ఉన్నాడు. కేవలం చేతి సైగలతో, అక్షరాల పలకతోనే సంభాషించేవాడు. ఆయన తన భక్తబృం దంతో జనబాహుళ్యానికి దూరంగా దీర్ఘకాలం గడిపే వాడు. అందులా చాలాసార్లు ఉపవాసం చేసేవాడు. విస్తృతంగా పర్యటించాడు. ప్రజలతో బహిరంగ సమా వేశాలు నిర్వహించి కుష్టువ్యాధిగ్రస్తులకు, పేద వాళ్ళకు, మానసిక వ్యాధులతో బాధ పడుతున్నవారికి సేవలు చేసేవాడు. 1931లో మొదటిసారి విదేశాల్లో పర్యటించి అనేకులను అనుచరులుగా చేసుకు న్నాడు. 1940 వ దశకమంతా బాబా సూఫీలో భాగమైన మాస్ట్ అనే ప్రత్యేక వర్గానికి చెందిన ఆధ్యాత్మిక సాధకులతో కలిసి పనిచేశాడు వీరందరూ ఆయన్ను చూడగానే తమ ఆధ్యాత్మిక చేతనత్వాన్ని కనుగొన్నారని మెహెర్ బాబా పేర్కొన్నాడు.

మహాభారతం

కర్ణుని అతిలోక శౌర్యోద్ధతి

అర్జునుని ఎదిరించలేక సుశర్మ పరుగందుకున్నాడు. పారిపోయాడు. అతన్ని అనుసరించిన సైన్యం మీదికి ఐంద్రాస్త్రం ప్రయోగించి పదివేల మందిని మట్టుబెట్టాడు అర్జునుడు. మిగిలిన వారు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని పరుగుదీస్తోంటే వారిని కర్ణ, కృతవర్మ, దుర్యోధన, దుశ్శాసనాదులు గమనించారు. ఎలుగెత్తి ప్రోత్సహించి, వారిని వెనుకకు మరలించారు. కర్ణుని సమీపించాడు దుర్యోధనుడు. ఇలా అన్నాడు. "ఏంటిది కర్ణా! నీలాంటి మహాశూరుడు ఉండగా మనకీ పరాజయ పరంపర ఏమిటి? వివిధాస్త్ర విద్యలలో ఆరితేరిన నీ ముందు ఆ పాండుకుమారులెంత? ఇక జాప్యాలొద్దు! విజృంభించు! పగవారికి అడుగడుగునా అలజడి కలిగించు""అలాగే మహారాజా" అన్నాడు కర్ణుడు."శల్య భూనాథా! తప్పదిక! ఆ కృష్ణార్జునులిద్దరూ నా శస్త్రాగ్ని జ్వాలలకు ఆహుతి కావాల్సిందే! పదండి! రథాన్ని అర్జునుని ముందుకు పోనివ్వండి" అన్నాడు. రథాన్ని ముందుకు పోనిచ్చాడు శల్యుడు. చేతిలోని ధనుస్సును విజయాన్ని పరిశీలించి చూశాడు కర్ణుడు. నారి సారించాడు."నీ ముందు ఆ గాండీవం ఎంత" అన్నాడు. తన మీదికి ఉరుకుతున్న పాండవ సైన్యాన్ని చేయెత్తి అదిలించి పెద్దగా సింహనాదం చేశాడు. ఆ నాదానికి దిశాంతరాళం దద్దరిల్లింది. అభిమంత్రించి భార్గవాస్త్రాన్ని పాండవ సైన్యంపైకి ప్రయోగించాడు. అంతే! పెనుమంటలతో నలువైపులా చెలరేగి పాండవేయవాహినికి సంబంధించిన రథ గజ తురంగమ పదాతి శ్రేణులను అది దహించివేసింది. ఆ బీభత్సానికి మిగిలిన పాండవ యోద్ధలు భయార్తులై ఎటు పరుగుదీస్తున్నదీ తెలియక పలాయనాలు ప్రారంభించారు. పాండవేయ సైన్యం ఆ రకంగా పరుగులుదీస్తోంటే నవ్వి మరింతగా చెలరేగిపోయాడు కర్ణుడు.

అతని శరపరంపర జ్వాలలకు అంతులేకుండా పోయింది. కర్ణుని పరాక్రమోద్ధతి సహించలేక వెనుదిరిగిన పాండవేయుల సైన్యం తమను ఆదుకోమంటూ



కృష్ణార్జునులకు మొరపెట్టుకుంది."కర్ణుని పరాక్రమాటోపం పరికించావా కృష్ణా! ప్రళయకాల మార్తాండ మూర్తిలా చెలరేగిపోతున్నాడు. ఈ సమయంలో అతన్ని ఎదిరించడం ఎవరి వల్లా కాదు. మనం ఎదిరించినా పరాజయం తప్పదు. మరణించినా మరణించవచ్చు. అందుకని అన్యథా భావించక నేను చెప్పింది విను. మన రథాన్ని కర్ణునికి కనిపించనీయక చాటుగా పోనీయ్" అన్నాడు అర్జునుడు. నవ్వుకున్నాడు కృష్ణుడు. అటు తిరిగి భీమసేనుని పోరాటాన్ని గమనించసాగాడు. కర్ణుణ్ణి భీముడు అడ్డుకున్నాడు. పలాయనం చేస్తోన్న సైన్యాన్ని అడ్డగించి వెనుకకు మరలించసాగాడు. ధృష్టద్యుమ్నుడు, శిఖండి, సాత్యకి, ద్రౌపదీకుమారులు భీమునికి తోడయ్యారు. అంతా కర్ణుని ఎదిరించసాగారు. అలసినట్టున్న అర్జునుని చూశాడు కర్ణుడు. దప్పిక తీర్చుకొని వస్తే కర్ణునితో అర్జునుడు యుద్ధానికి సిద్ధమవుతాడు. ముందు అతని దప్పిక తీర్చాలనుకున్నాడు. రథాన్ని అర్జునుడు చెప్పినట్టుగానే కర్ణునికి చాటుగా పోనిచ్చి నిలిపాడు."మనం అశ్వత్థామను ఎదుర్కొన్న సమయంలో ధర్మరాజు కర్ణునితో తలపడ్డాడు. తర్వాత ఏమయినట్టు? ఎక్కడా కనిపించడం లేదతను. ఒకవేళ కర్ణుని బాణాలకు గాయాలపాలై ఎక్కడయినా తలదాచుకున్నాడా? ముందా సంగతి చూద్దాం. తర్వాతే కర్ణుని ఎదుర్కొందాం. ఏమంటావ్" అర్జునుని అడిగాడు కృష్ణుడు.కర్ణుని బాణాలకు ధర్మరాజు గాయాలపాలై ఎక్కడో తలదాచుకుని ఉండవచ్చునన్న మాట వినగానే అర్జునుడు ఆందోళన గా అటూ ఇటూ కలియజూశాడు. నిజమే! ఎక్కడా ధర్మరాజు కనిపించలేదు. భీముని సమీపించాడతను."అగ్రజుడు ఎలా ఉన్నాడు" అడిగాడు.

ఓ మహాత్మా-ఓ మహర్షీ

ఘనంగా గాంధీజీ వర్ధంతి



నివాళులర్పిస్తున్న వైసీపీ నాయకులు

అనకాపల్లి, న్యూస్‌లీడర్: పట్టణంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో బుధవారం మహాత్మ గాంధీజీ 70వ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా గాం ధీజీ చిత్రపటానికి వైఎస్సార్ సీపీ నాయ కులు నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ పార్లమెంటరీ నియోజకవర్గం అధ్యక్షులు గుడివాడ అమర్‌నాథ్ పిలుపుమేరకు గాంధీజీ వర్ధంతిని నిర్వహించినట్లు పలకా రవి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పొలమరశెట్టి మురళీకృష్ణ, ఏడువాకల నారాయణరావు, దాడి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

అనకాపల్లిటౌన్‌లో.. మండలంలోని సత్యనారాయణపురం పంచాయతీ మూలపేట ప్రాథమిక పాఠశాలలో జాతిపిత మహాత్మ గాంధీ 71వ వర్ధంతిని పురస్కరించుకొని విగ్రహదాత చిన్ని పైడినాయుడు దంపతులు బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతిపిత మహాత్మగాంధీ వర్ధంతి సందర్భంగా మూలపేట పాఠశాలలో గాంధీజీ విగ్రహం తమ సొంత నిధులతో నెలకొల్పడం తాము అదృష్టంగా భావిస్తున్నామన్నారు. గాంధీజీ ఆశయసాధనకు మనమంతా కలిసి కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొణతాల ఫణిభూషణ్ శ్రీధర్ మాట్లాడుతూ అమరవీరుల దినం సందర్భంగా స్వాతంత్ర్యం పోరాటంలో ప్రాణాలు విడిచిన అమరవీరులకు మౌనం పాటించవలసిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పూడి అర్జునరావు, సిరసపల్లి రమేష్, విద్యా కమిటీ ఛైర్మన్ కర్రి సూర్యనారాయణ, పి.ఆనందరావు, వీసం నాగేష్, చవ్వాకుల ఈశ్వరరావు పాల్గొన్నారు.

గాంధీబొమ్మ జంక్షన్‌లో... జాతిపిత మహాత్మగాంధీ 71వ వర్ధంతిని పురస్కరించుకొని పట్టణంలోని గాంధీబొమ్మ జంక్షన్‌లో మాజీ కౌన్సిలర్ కరణం శ్రీనివాసరావు మహాత్ముని విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన ఐదు నెలల 15రోజులకే బాపూజీ మరణించడం తీరనిలోటని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కోట్ని కొండలరావు, కోట్ని సత్యనారాయణ, గేదెల సత్తిబాబు, ఎస్.బాబూరావు, బి.అప్పారావు, కె.గోవింద పాల్గొన్నారు.

కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో... జాతిపిత మహాత్మగాంధీ 71వ వర్ధంతిని పురస్కరించుకొని అనకాపల్లి కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో బుధవారం ఉదయం మహాత్ముని చిత్రపటానికి పూలమాలవేసి ఆ పార్టీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటయిన కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ ప్రధాన కార్యదర్శి ఎగ్గాడ భాస్కరరావు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య పోరాటంలో శాంతియుత పంథాలో మహా ఉద్యమాన్ని నడిపిన మహానేత అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తుట్టా రమణ, గౌరీపట్టపు గున్నబాబు, ఎస్.గుర్మిల్లా తదితరులు పాల్గొన్నారు.



జాతిపిత మహాత్మగాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించిన చిన్ని పైడినాయుడు, అప్పలనర్సింహ


గాంధీనగరంలో... పట్టణంలో గాంధీనగరంలో జాతిపిత మహాత్మగాంధీ 71వ వర్ధంతి వేడుకలను వైఎస్సార్ సీపీ పట్టణ యువజన విభాగం అధ్యక్షులు జాజుల రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సీనియర్ పార్టీ నాయకులు సూరిశెట్టి రమణ అప్పారావు, కొణతాల మురళీకృష్ణ చేతులమీదుగా మహాత్ముని విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ఆ మహనీయుని సేవలను ఆయన చేసిన పోరాటాలు భారతావనికి ఆయన ఇచ్చిన సందేశం శాంతి, అహింస, సమానత్వం వంటి అనేక అంశాలమీద ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గైపూరి రాజు, కుండల రామకృష్ణ పాల్గొన్నారు.

జనసేనపార్టీ ఆధ్వర్యంలో... గాంధీని వర్ధంతిని సందర్భంగా జనసేనపార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు కొణతాల సీతారాం సూచనల మేరకు ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు మహాత్మగాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దాడి బుజ్జి, దాడి పరదేశినాయుడు, గల్లా వినోద్ తదితరులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 1న సంతోషిమాత తీర్థం

మాడుగుల, న్యూస్‌లీడర్: కేజేపురం జంక్షన్‌లో కొలువై ఉన్న శ్రీసంతోషి మాత అమ్మవారి తీర్థ మహోత్సవం ఫిబ్రవరి ఒకటవ తేదీ శుక్రవారం ఘనంగా నిర్వహిస్తున్నామని కమిటీ ఛైర్మన్ కాళ్ల అమ్మతల్లినాయుడు బుధవారం తెలిపారు. శ్రీమోదమాంబ ఆటో యూనియన్, కేజేపురం గ్రామస్తుల సహాయ సహకారాలతో ఎడ్ల పందాలు, రేలారే రేలా కార్యక్రమాలతో పాటు మధ్యాహ్నం భారీ అన్నమారాధన ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాసనసభ్యులు బూడి ముత్యాలనాయుడు, ఏపీ జన్మభూమి సమన్వయకర్త పైలా ప్రసాదరావు, మాజీ ఎమ్మెల్యేలు కరణం ధర్మశ్రీ, గవిరెడ్డి రామానాయుడు, జీఎస్ఎన్ సేవా ట్రస్టు ఛైర్మన్ గవిరెడ్డి సన్యాసినాయుడు హాజరవుతున్నారని అమ్మతల్లినాయుడు తెలిపారు.

శతాధిక వృద్ధురాలు ముత్యాలమ్మ మృతి



మునగపాక, న్యూస్‌లీడర్: మండలంలో నాగులాపల్లికి చెందిన శతాధిక వృద్ధురాలు బొడ్డేడ ముత్యాలమ్మ (105) మంగళవారం ఉదయం కన్నుమూశారు. ఈమెకు నలుగురు కుమార్తెలు, మనుమలు ఉన్నారు. ముత్యాలమ్మ మృతిపట్ల మాజీ సర్పంచ్ యల్లపు వెంకట భాస్కరరావు, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ దొడ్డి శ్రీనివాసరావు, ఎంపీటీసీలు దొడ్డి వరహాసత్యనారాయణ, మళ్ల నాగ సన్యాసిరావు, గ్రామ పెద్దలు సంతాపం తెలిపారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి



శ్రీను మృతదేహం

మాడుగుల, న్యూస్‌లీడర్: మాడుగుల మండలంలో ముకుందపురం గ్రామ సమీపంలో మంగళవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో వ్యక్తి మృతి చెందాడు. ఈ విషయంపై మాడుగుల ఎస్ఐ రాజాన ధనుంజయ్ మాట్లాడుతూ చనిపోయిన వ్యక్తి పోతనపూడి అగ్రహారం పంచాయతీ, పెంటయ్యపాలెం గ్రామానికి చెందిన అనపర్తి శ్రీను (30)ను గుర్తించామని ఎస్ఐ తెలిపారు. మృతదేహాన్ని చోడవరం శవ పంచనామాకు పంపించామని చెప్పారు. కేసు దర్యాప్తు చేస్తున్నామన్నారు. మృతుడు శ్రీనుకి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు.

30 పడకల ఆసుపత్రిలో వైద్యుల కొరత

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: విశాఖ జిల్లా నక్కపల్లి 30 పడకల ఆసుపత్రిలో వైద్యులు కొరత తీవ్రంగా ఉందని ఈ ఆసుపత్రికి రోజుకు 300 నుండి 350 వరకు రోగులు వస్తుంటారని సరిపడా డాక్టర్లు లేకపోవడం కారణంగా రోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి కె లోకనాథం అన్నారు. అంతేకాకుండా ఈ ఆసుపత్రి నేషనల్ హైవే-16కి ఆనుకొని ఉండడం వలన హైవేపై ప్రమాదాలు జరిగిన వారిని కూడా వైద్యం కొరకు ఇక్కడకే తీసుకు వస్తున్నారన్నారు. వైద్యులు సరిపడా లేకపోవడంచేత వైద్యం అందక గాయాలు పాలైన వారు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రస్తుతం డిప్యూటీ సివిల్ సర్జన్లు ఇద్దరుకు ఒక్కరే వున్నారన్నారు. జనరల్ మెడిసన్‌లేరని, చంటి పిల్లలు డాక్టర్ లేరని, వీరిని వెంటనే నియమించాలన్నారు. గైనిక్ డాక్టర్‌ను పర్మినెంట్‌గా ఉండేటట్లు చూడాలని కోరారు.

కశింకోటలో ఎల్‌ఆర్‌ఆర్ మేళా



కశింకోట, న్యూస్‌లీడర్: కశింకోట పంచాయతీ కార్యాలయంలో బుధవారం ఎల్‌ఆర్‌ఆర్ మేళా నిర్వహించారు. ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టామని ఆర్టీవో అధికారి ఆర్‌సీహెచ్ శ్రీనివాసరావు, మోటార్ ఇన్‌స్పెక్టర్ ఎం.కాశీ విశ్వనాథం తెలిపారు. నేరుగా మీ గ్రామంలోనే ఎల్‌ఆర్‌ఆర్ కార్యక్రమం ఏర్పాటు చేయడం వల్ల ఆర్టీవో కార్యాలయం చుట్టూ, ఏజెంట్ల చుట్టూ తిరగవలసిన అవసరం లేదన్నారు. ద్విచక్ర వాహనాలకు 260 రూపాయలు ప్రభుత్వానికి చలానా, 50 రూపాయలు సర్వీసు ఛార్జీలుగా కలిసి 310 రూపాయలు ద్విచక్ర వాహనాలకు మీసేవాలో చెల్లించాలన్నారు. నాలుగు చక్రాల వాహనాలకు 410 రూపాయలు, సర్వీసు ఛార్జీలు 50 రూపాయలు కలిపి 460రూపాయలు మీసేవలో చలానా చెల్లించాలన్నారు. అర్హులైన వారందరికి 18 సంవత్సరాలు దాటిన వారందరికి ఎల్ఎల్ఆర్ సర్టిఫికేట్లు అందిస్తామన్నారు.

చురుగ్గా డ్రైనేజ్ పనులు



అచ్యుతాపురం, న్యూస్‌లీడర్: మండల కేంద్రం ఎన్‌జేపురం గ్రామంలో బుధవారం డి పి ఓ కృష్ణకుమారి ఆధ్వర్యంలో గ్రామంలో డ్రైనేజ్ కాలువలు పారిశుధ్యం కార్యక్రమాలు చురుగ్గా జరిగాయి గ్రామంలో కాలవలు లేక ఇబ్బందులు ఎదురవు తున్న సమయంలో కలెక్టర్ ఆదేశాల మేరకు పనులు సురుకుగా జరుగుతున్నాయి ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఈ పనులు చేయించవలసి ఉండగా పంచాయతీ శాఖ వారు చొరవతో జరిగాయి కార్యక్రమంలో ఎంపీడీవో బలరాముడు ఇఓఆర్డి పంచాయతీ స్పెషలాఫీసర్ వాసుదేవరావు ఆర్.డబ్ల్యు.ఎస్ జగదీష్ పంచాయతీ కార్యదర్శి అమ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

టోల్‌గేట్ ఎత్తివేయడం పట్ల హర్షం

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: అగనంపూడి వద్ద గల టోల్‌గేటును ఎత్తివేయడంతో శ్రీషిరిడీసాయి సేవా సమితి అధ్యక్షులు కొయ్య వెంకటరమణ రెడ్డి, ధర్మాల వ్యాస శర్మ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ టోల్‌గేటును ఎత్తివేసేందుకు దశాబ్దకాలంగా అనేక విధాలుగా వివిధ రాజకీయపార్టీల నాయకులు, స్వచ్ఛంద సంస్థలు, బార్ అసోసియేషన్ ప్రతినిధులు చేసిన కృషిని కొనియాడారు. భవిష్యత్తులో కూడా ప్రజా సమస్యల పరిష్కారానికి ఈ విధంగా అందరూ కలిసి కృషి చేయాలని కొయ్య వెంకటరమణారెడ్డి, ధర్మాల వ్యాస శర్మ కోరారు. ఈ కార్యక్రమంలో జి.సంభుడు, పి.రామారావు, కేవీ నర్సింహం తదితరులు పాల్గొన్నారు.

కనీస గ్రాంట్లకు నోచుకోని ఎంపీటీసీలు

చోడవరం, న్యూస్‌లీడర్: పేరుకే ఎంపీటీసీ పదవులని, గ్రామాలలో వార్డు మెంబర్లు చేసే పనులు కూడా చేయలేకపోతున్నామని ఎంపీటీసీ సభ్యులు బొడ్డేడ రామునాయుడు, సూరిశెట్టి నాగ దుర్గ గోవింద, జగన్నాథరావులు ఆరోపించారు. బుధవారం స్థానిక ఎంపీటీసీ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ గూనూరు కొండతల్లి అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ గ్రామాలలో ఏ పనులు చేయించలేకపోతున్నామని , పేరుకే పదవులున్నాయని, వార్డు మెంబర్ చేసే పనులు కూడా చేయలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం గ్రామానికి నాలుగు సిమెంట్ బెంచీలు గ్రామాలలో ప్రధాన కూడలి వద్ద ఏర్పాటు చేయాలని, దాని వలన వివిధ పనుల నిమిత్తం వచ్చేవారు కూర్చోవడానికి అవకాశం ఉంటుందన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో నాలుగు బెంచీలు ఏర్పాటు చేయాలన్నారు. గౌరవ వేతనాలు చాలాకాలంగా ఇవ్వలేదని, వెంటనే ఇప్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం వివిధ శాఖలవారీగా మండలంలో చేపట్టిన పనులు, ఇతరితర పనులు గురించి అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చిట్టిరాజు, తహశీల్దార్ రవికుమార్, వైస్ ఎంపీపీ బి.నానికుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీటీసీ బొడ్డేడ రామునాయుడు

పేద మహిళలకు చీరల పంపిణీ



మాట్లాడుతున్న రామానాయుడు

మాడుగుల, న్యూస్‌లీడర్: తెలుగుదేశం ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందని మాడుగుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి గవిరెడ్డి రామానాయుడు అన్నారు. బుధవారం ఉదయం కేజేపురం గ్రామంలో సుమారు నిరుపేద మహిళలు వెయ్యి మందికి చీరలు పంపిణీ చేశారు. పేద ప్రజలు పడుతున్న ఇబ్బందులను గమనించి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 12రకాల పింఛన్లను పెంచి వారికిన ఆర్థికంగా ఆదుకున్నారని రామానాయుడు అన్నారు. చంద్రబాబునాయుడు చేస్తున్న అభివృద్ధిని గుర్తించి రానున్న ఎన్నికల్లో మరోసారి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాడుగుల మండల టీడీపీ నాయకులు మజ్జి తాతాబాబు, మజ్జి రామారావు, ఓంద్రు కృష్ణ, ఆళ్ల శివకుమార్, కర్రి నాగమణి, కాళ్ల సూర్యనారాయణ, వేగి గాంధీ, కాళ్ల నర్సింహరాజు, భీశెట్టి శ్రీనివాసరావు, రాపేటి జోగినాయుడు, ఆడారి శ్రీనివాసరావుతో పాటు టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కాపు కార్పొరేషన్ కార్యవర్గ సభ్యునిగా వెంకటరమణ



సీతా వెంకటరమణను అభినందిస్తున్న మంత్రి గంటా

బుచ్చెయ్యపేట, న్యూస్‌లీడర్: రాష్ట్ర కాపు సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ కార్యవర్గ సభ్యుడుగా మండలంలోని పోలేపల్లి తాజా మాజీ సర్పంచ్ సీతా వెంకటరమణ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది.ప్రస్తుతం వెంకటరమణ జాతీయ కాపు సమాఖ్య రూరల్ జిల్లా అధ్యక్షుడుగా కొనసాగుతున్నారు. అదేవిదంగా పోలేపల్లి గ్రామసర్పంచ్‌గా వరుసగా రెండు పర్యాయాలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.వెంకటరమణ నియామకాన్ని కాపు సామాజిక వర్గాలు స్వాగతించాయి. ఆయనని మంత్రి గంటా శ్రీనువాసరావు ప్రత్యేకంగా శాలువాతో సత్కరించి అభినందించారు.కాపు సంక్షేమానికి కృషి చేయాలని వెంకటరమణకు మంత్రిసూచించారు.

గాంధీ వర్ధంతిని మరచిన పంచాయతీ అధికారులు



వర్ధంతికి నోచుకోని గాంధీ విగ్రహం

కశింకోట, న్యూస్‌లీడర్: కశింకోట పంచాయతీ కార్యాలయ సిబ్బంది జాతిపిత మహాత్మగాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని మరిచారు. బుధవారం రాష్ట్రం అంతా గాంధీజీ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహిస్తుంటే ఇక్కడ పంచాయతీ అధికారులు మాత్రం గాంధీజీని మరచిపోవడం బాధాకరమన్నారు. అక్కడే ఈ రోజు ఆర్టీవో అధికారులు ఎల్ఎల్ఆర్ మేళా నిర్వహించినప్పటికీ పంచాయతీ అధికారులు కనీసం గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులరిస్తే బాగుండేదని అక్కడ యువకులు ఆవేదన వ్యక్తం చేశారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన



ఎన్ఏడీ, న్యూస్‌లీడర్: స్థానిక జీవీఎంసీ 67 వార్డు బూచిరాజు పాలెం, గవర వీధిలో బుధవారం సీసీ రోడ్ల నిర్మాణ పనులకు బుధవారం శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జోన్ 6 ఎఇ అర్చన చేతుల మీదుగా ఈ శంకుస్థాపన ప్రారంభించారు. రూ కోటి 15 లక్షలు జీవీఎంసీ నిధులతో గవరవీధి, జయప్రకాశనగర్ పైడిమాంబకాలనీ శ్రీరామ్‌నగర్, గాంధీనగర్, నరసింహానగర్ టైలర్స్ కాలనీ, 67, 68 వార్డుల్లోగాను ఈ సిసిరోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులకు ఈ శంకుస్థాపన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని గుత్తేదారుకు ఏఈ సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు టిడిపి అధ్యక్షుడు నమ్మి వెంకట కృష్ణమూర్తి యాదవ్, (నమ్మి శ్రీను) వార్డు మాజీ కార్పొరేటర్ మళ్ల అప్పారావు, మారిశెట్టి ఈశ్వరరావు, దొడ్డి సూరిబాబు స్థానికులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఫిబ్రవరి 1 బంద్‌ను జయప్రదం చేయండి



అనకాపల్లి, న్యూస్‌లీడర్: ఫిబ్రవరి 1వ తేదీన ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇవ్వాలనికోరుతూ అఖిలపక్షం పార్టీలు ఆధ్వర్యంలో జరిగే బంద్‌ను జయప్రదం చేయలని పిలుపునిచ్చారు. స్థానిక సీపీఐ పార్టీ కార్యాలయంలో సమావేశం జరిగింది. సీపీఐ పార్టీ నాయకులు వై.ఎన్.భద్రం,మండల కార్యదర్శి ఆడారి వెంకటరావు, రైతుసంఘం నాయకులు కోరిబిల్లి. శంకర్రావు, కర్రి.సూర్యనారాయణ, ఏఐటీయూసీజిల్లా కార్యదర్శి కోన లక్ష్మణ, సూర్యరావు, ప్రజా రాజకీయ వేదిక నాయకులు కనిశెట్టి సురేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కడిమిశెట్టి రాంజి, ఎగ్గడ భాస్కర్, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు కోణతాల హరిబాబు, బిసి సంఘాలు నాయకులు బొట్ట చిన్ని, గుడాల సత్యనారాయణ, బొడ్డేడ అప్పారావు, మెల్లి రమణ, భరణికాన రాము, చక్రవర్తి, తదితరులు పాల్గొన్నారు.

బలహీన వర్గాలకు టీడీపీ అండ



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: బడుగు బలహీన వర్గాలను ఆదుకుంటూ, సంక్షేమానికి టీడీపీ ప్రభుత్వం ఎంతో కృషిచేస్తోందని వెనుకబడిన కులాల సంక్షేమ అధ్యక్షుడు కాకి గోవిందరెడ్డి అన్నారు. టీడీపీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నో ప్రభుత్వాలు రాష్ట్రంలో పరిపాలన కొనసాగించినా బీసీల సంక్షేమాన్ని విస్మరించాయని ఆరోపించారు. స్వర్గీయ ఎన్టీఆర్ బలహీన వర్గాల ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. ఆదరణ పథకంలో ఎంబీసీలకు 90% సబ్సిడీలో ఇచ్చే లోను30వేలనుంచి 50 వేలకు, 100 యూనిట్ల ఉచిత కరెంట్, స్వయం ఉపాధి పథకాలకు వయోపరిమితి 50 నుంచి 60సంవత్సరాలకు పెంచడంవంటి ఎన్నో టీడీపీ ప్రభుత్వం సమకూరుస్తోందన్నారు. దొమ్మర, బుడబుక్కల వెల్ఫేర్‌కమిటీలను ఏర్పాటుచేస్తామన్నారు. ఈ సమావేశంలో రజకసంఘం నాయకులు దువ్వారపు రామారావు, యాదవ సంఘం నాయకులు ఒమ్మి సన్యాసిరావు, రెడ్డిక సంఘం నాయకులు దుక్క లోకేశ్వరరెడ్డి, జంగమ సంఘం నాయకులు పూతి కోటేశ్వరరావు, వెలమ సంఘం నాయకులు పైలా ముత్యాల నాయుడు, గౌరీ సంఘం నాయకులు మళ్ల శంకరరావు, బైరెడ్డి పోతనన్నరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 4న ఏసీ కళ్యాణ మండపం ప్రారంభం

పెందుర్తి ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ



కళ్యాణ మండపాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బండారు దంపతులు



వెన్నెలపాలెంలో నిర్మించిన అధునాతన ఏసీ కళ్యాణ మండపం

పరవాడ, న్యూస్‌లీడర్: పరవాడ మండలం వెన్నెలపాలెంలో నిర్మించిన అధునాతన ఏసీ కళ్యాణ మండపంను బుధవారం స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి దంపతులు ప్రారంభించి సత్యనారాయణమూర్తివారి వ్రతం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండేళ్ల క్రితం ఇక్కడ అధునాతన మండపం నిర్మించాలని సంకల్పించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ, ఎన్టీపీసీ నిధులతో మూడు కోట్ల రూపాయలు ఖర్చు చేసి నిర్మించడం జరిగిందన్నారు. ఈ కళ్యాణ మండపాన్ని ఫిబ్రవరి 4వ తేదీన మంత్రి అచ్చిన్నాయుడు చేతులమీదుగా ప్రారంభోత్సవం చేస్తున్నారని తెలిపారు. ఈ సత్యనారాయణస్వామి వ్రతంలో ఆయనతో పాటు పలువురు దంపతులు పాల్గొని వ్రతాలు ఆచరించారు.

తూర్పుకాపులకు కార్పొరేషన్ ఏర్పాటుపై హర్షం



మాట్లాడుతున్న తూర్పుకాపు నాయకులు

మాడుగుల, న్యూస్‌లీడర్: కాపులకు ప్రత్యేకంగా ప్రభుత్వం కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల మాడుగుల మండల తూర్పుకాపు సంక్షేమ సంఘం నాయకులు పుప్పాల అప్పలరాజు దంగేటి సూర్యారావు, భీముని జగన్నాథరావు, శానాపతి కొండలరావు, మజ్జి తాతబాబు, గొల్లవిల్లి సంజీవరావు, తాళ్లపురెడ్డి వెంకట రాజారావు, కోట్ని వరహాలరాజు, మజ్జి రామారావు, అద్దేపల్లి జగ్గారావు, ఉందూరు దేముడు, నందారపు సన్యాసిరావు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం ఉదయం వారు మాట్లాడుతూ ఇప్పటి వరకు వెనుకబడిన తూర్పు కాపులకు కార్పొరేషన్ ద్వారా లబ్ధి చేకూరుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బసవ పరమేశ్, బొమ్మిశెట్టి శ్రీనివాసరావు, సయ్యపురెడ్డి సత్తిబాబు, రొబ్బా మహేష్, రొబ్బా శ్రీను, తాకాశి శ్రీను, పుట్టా హనుమంత్, చల్లా రామస్వామి, అలమండ సూర్యారావు, కొర్ని దేముడు, వాలంకి బాలు, ఊడి అప్పారావు, గుర్రం సత్యనారాయణ పాల్గొన్నారు.


అసిస్టెంట్ కమిషనర్ సుజాతకు ఘనంగా సత్కారం



అసిస్టెంట్ కమిషనర్ సుజాతను సత్కరిస్తున్న ఆలయ సిబ్బంది

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: రిపబ్లిక్ డే సందర్భంగా ఉత్తమ ఉద్యోగినిగా అవార్డు పొందిన దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ ఎన్.సుజాతను ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, ఆలయ సిబ్బంది ఆమెను శాలువాలతో ఘనంగా సత్కరించారు. దేవాదాయశాఖ ఉప కమిషనర్ ఎన్‌వీఎస్ మూర్తి, సూపరింటెండెంట్ కేఎల్ సుధారాణిలు ఈ కార్యక్రమంలో పాల్గొని సుమారు పదేళ్లుగా ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీనూకాంబిక అమ్మవారి దేవాలయం అభివృద్ధికి విశిష్ట సేవలు అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గవరపాలెం గౌరీపరమేశ్వరి కమిటీ అధ్యక్షులు కొణతాల సంతోషి అప్పారావు నాయుడు, మాజీ కౌన్సిలర్ కొణతాల మురళీ, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు కొణతాల వెంకటరావు, బీఎస్ఎంకే జోగినాయుడు, మళ్ల సురేంద్ర, వేంకటేశ్వరస్వామి దేవస్థానం ఛైర్మన్ విష్ణుచౌదరి, వివిధ దేవస్థానముల కార్యనిర్వహణాధికారులు, అభిమానులు, దేవస్థాన అర్చకులు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.


ఇంటర్నేషనల్ హ్యూమన్‌రైట్స్ అసోసియేషన్ జిల్లా వర్కింగ్ ఛైర్మన్‌గా భాస్కర్‌రావు



భాస్కర్‌రావుకు నియామక పత్రాన్ని అందిస్తున్న రాష్ట్ర ప్రతినిధులు

అనకాపల్లి, న్యూస్‌లీడర్: ఇంటర్నేషనల్ హ్యూమన్‌రైట్స్ అసోషియేట్స్ ఏపీ ఛైర్మన్ కాండ్రేగుల నూకరాజు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రతినిధులు సమావేశం విశాఖపట్టణం ఎన్ఏడీ జంక్షన్ వద్ద సంస్థ కార్యాలయంలో బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా అనకాపల్లికి చెందిన మారిశెట్టి భాస్కర్‌రావుని ఇంటర్నేషనల్ హ్యూమన్‌రైట్స్ అసోషియేషన్ ఆంధ్రప్రదేశ్ విశాఖపట్టణం జిల్లా వర్కింగ్ ఛైర్మన్‌గా ఆమోదించి గుర్తింపు పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఐహెచ్ఆర్ఏ ఛైర్మన్ కాండ్రేగుల నూకరాజు, విశాఖ డివిజన్ కుమార్, అనకాపల్లి డివిజన్ అప్పారావు, విజయనగరం డివిజన్ రాజు, ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మారిశెట్టి భాస్కరరావు మాట్లాడుతూ ఈ సమాజంలో ప్రజలకు ప్రతీ వ్యవస్థపై చట్టాలపై పూర్తి హక్కులున్నాయని, వాటిని పూర్తిగా అవగాహన చేసుకుంటే సొసైటీలో ప్రశ్నించేతత్వం ఏర్పడుతుందని, జిల్లా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తినా అవగాహన, పరిష్కారానికి తమను సంప్రదించాలని కోరారు.

50వ రోజుకు చేరిన దీక్షలు



అనకాపల్లి, న్యూస్‌లీడర్: అనకాపల్లి మండలం టి. వెంకుపాలెం గ్రామ పరిధిలోని సర్వే నెంబరు 67,68 లో గల భూమిలో సాగు రైతులకు పరిహారం చెల్లించాకే భూములు సేకరించాలనే డిమాండ్ తో జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు కొణతాల సీతారాం చేపట్టిన రిలే దీక్షలు బుధవారం నాటికి 50 వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా దీక్షలో పాల్గొన్న రైతులు పలువురు మాట్లాడుతూ ప్రభుత్వం తమకు చేస్తున్న అన్యాయానికి తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. న్యాయం జరిగే వరకూ సీతారాం ఆధ్వర్యంలో తమ పోరాటం కొనసాగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు షేక్ ఉమర్, దాడి బుజ్జి, గల్లా వినోద్, మళ్ల రాజా, పాము పైడిరాజు, రాజనాల శ్రీకాంత్, రైతులు కుండల లోవరాజు, ఉరుకూటి అప్పారావు, బోర రాజు, ఉరుకూటి బాబూరావు, ఉరుకూటి సింహాద్రి పాల్గొన్నారు.

సంచలన వార్తాపత్రిక
లీడర్
ఉత్తరాంధ్ర జోన్
విశాఖపట్నం
గురువారం 31-1-2019

గాజువాక నియోజక వర్గం 50 వ వార్డులో ఇటీవల ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న10 మందికి గాజువాక శాసన సభ్యులు పల్లా శ్రీనివాసరావు పార్టీ ఆఫీసులో చెక్కులను అందచేసారు ఈ కార్యక్రమంలో విశాఖ అర్బన్ జిల్లా కార్యదర్శి దొడ్డి రమణ, వార్డు అధ్యక్షుడు గంటా అబ్బాయి,మహమద్ రఫీ కార్యక్రమంలో పాల్గొన్నారు

– న్యూస్‌లీడర్, గాజువాక



నిబంధనలు రద్దు చేయాలి

మానవ హక్కుల సంస్థ డిమాండ్

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: తీర ప్రాంత నియంత్రణ మండలి నిబంధనలు 2018ని వెంటనే రద్దు చేయాలని మానవహక్కుల సంస్థ రాష్ట్ర కార్యదర్శి వై.రాజేష్ కార్యనిర్వాహక సభ్యుడు జి.రోహిత్ ఓ లేఖలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఆర్టికల్ 40 ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం తీర ప్రాంతాలను పరిరక్షిస్తూ పర్యావరణాన్ని కాపాడుతూ వన్య ప్రాణులను కూడా సంర క్షించాలని స్పష్టంగా పేర్కొంటున్నప్పటికి అందుకు విరు ద్ధంగా తీరప్రాంతాన్ని ధ్వంసంచేసే దిశగా పనిచేస్తోందని వారు ఆరోపిస్తున్నారు. 2009లో పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన మత్స్యకారుల జీవహక్కు బిల్లుకి విలువలేకుండా పోతోందంటున్నారు. సీఆర్‌జెడ్ కొత్త నిబంధనలతో తీర ప్రాంతాల్లో పర్యావ రణానికి తీవ్ర విఘాతం కల్గుతుందని, వాతావరణ సమ తుల్యం దెబ్బ తింటుందని, ఈ కొత్త నిబంధనలు మత్స్య కారుల కంటే కార్పొరేట్ వ్యాపారులకే లబ్ధి చేకూరు స్తాయని ఆరోపిం చారు.ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీం ప్రా త నియంత్రణ మండలి నియమ నిబంధనలు కొన్ని సవరణలతో కొత్తగా రూపొందించింది. గతంలో 20 11లో ఇచ్చిన నోటిఫికేషన్‌ను ఈ తీర ప్రాంత నియం త్ర ణ మండలి నియమా లను సవరిం చవలసి ఉంటుం దని భావించిన నేపథ్యంలో కేంద్రప్రభు త్వం ఈ చర్యలు చేపట్టింది. అయితే వీటికి సంబంధిం చిన అధికార ప్రకటన గెజిట్ రూపంలో వెలువ డనప్ప టికీ సవరించిన కొత్త నిబంధనలు దేశవ్యాప్తంగా ఒకేసారి అమలుకా నున్నాయి. ఈ కొత్త నిబంధనలపై దేశవ్యా ప్తంగా మ త్స్యకారులు తమ అభ్యంతరాలను సీఆర్‌జెడ్‌కి బహిరంగ ప్రజావాణిలో తెలియజేసి నెలలు గడుస్తు న్నాయి. విశాఖలో పర్యావరణ, అటవీ వాతావరణ మంత్రి త్వశాఖ సాంప్రదాయక మత్స్యకారులను కలిసి నూతన నిబంధనలపై వారి అభిప్రాయాలను సేకరిం చారని తెలి పారు. ఇదిలా ఉండగా సీఆర్‌జెడ్ నిబంధనలు మత్స్యకా రుల కంటే తీర ప్రాంతంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసేవారికే అనుకూలంగా ఉన్నాయని వారు అభ్యంతరా లు వెలిబుచ్చారు. దేశంలోని మత్స్యకారు లం దరు సీఆం జెడ్ కొత్త నిబంధనలు తీవ్రంగా వ్యతిరేకిస్తు న్నారని, బడా పారిశ్రామిక వేత్తలు తీరప్రాంతాలలై కన్నేసి వాటిని ఆక్ర మించుకోవడటానికి ఈ నిబంధనలు ఉపయోగించు కుం టున్నారని రాజేష్ రోహిత్‌లు ఆలేఖలో పేర్కొన్నారు.

దివ్యాంగ బాలికను ఆదుకోరూ..!



- వినతులిచ్చిన పట్టించుకోని ప్రభుత్వం
- సైకిలిచ్చి ధాతృత్వం చాటుకున్న సత్యసాయి స్వచ్ఛంద సంస్థ
- పింఛన్ కోసం ఆ అభాగ్యురాలు ఎదురుచూపు

చింతపల్లి, న్యూస్‌లీడర్: పుట్టుకతో అంగవైకల్యం కలిగిన ఆ అభాగ్యురాలిపై ప్రభుత్వ అధికారులు కనికరించడం లేదు. దివ్యాంగులు, వితంతువులు, వృద్ధులకు పింఛన్లు రెట్టింపు చేస్తున్నామని, అర్హులందరికీ అందచేస్తున్నట్టు గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం, అధికారులు 12 ఏళ్ల వయస్సున్న ఆ దివ్యాంగ బాలిక విషయంలో నిర్లక్ష్యం ప్రదర్శించడం అందరినీ కలిచివేస్తోంది. కడుపేదరికంతో వున్న ఆమె తల్లిదండ్రులు, కడుపు తీపి చంపుకోలేక, దేవుడు తమకు ఇచ్చిన శాపంగా భావిస్తూ జీవిస్తున్నారు. దివ్యాంగ బాలికకు ఫించన్ కోసం అర్జీలు పెట్టి అధికారులు చుట్టూ ఆమె తల్లిదండ్రులు కాళ్లు అరిగేలా తిరగడమే తప్పా, అధికారులు మాత్రం ఆమెకు ఫించ న్ మంజూరు చేయలేదు. వివరాల్లోకి వెళితే...చింతపల్లి మండ లం బౌడ గ్రామానికి చెందిన సంజీవ్‌రావు, రత్నకుమారి దంప తుల కుమార్తె బోడపాటి దైవకృప (12) పుట్టకతోనే దివ్యాంగు రాలిగా మారింది.అయితే పేదలైన తల్లిదండ్రులు రోజువారీ పనులు చేసుకుంటూ వచ్చిన డబ్బులతోనే తమ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. అయితే మానసికంగా ఆమె వికలాం గురాలు కావడంతో చదువుకొనే అవకాశం కూడా లేకపోయిం



ది. ఈమె సంరక్షణ తల్లిదండ్రులే నిర్వహిస్తున్నారు. తమ కు మార్తెకు సహాయం అందించాలని వారి తలిదండ్రులు కనిపిం చిన ప్రతీ ఒక్కరికి విన్నవిస్తునే వున్నారు. వారి మొర ఆలకించి కొత్తపేట శ్రీ సత్యసాయి స్వచ్ఛంద సేవా సంస్థ ఆమెను ఆదు కుంది. దివ్యాంగుల సైకిల్ అందచేసి తమ ఉదారత చాటుకుం ది. దీంతో ఆమె కొంతవరకు అటు, ఇటు వచ్చి వెళ్లేందుకు అవ కాశం దొరికింది. అయితే అధికారులకు మాత్రం ఆ తల్లిదం డ్రుల ఆవేదన తలకెక్కడం లేదు. కనీసం దివ్యాంగ ఫించన్ ఇ చ్చిన కొంతవరకు ఆ కుటుంబానికి ఊరట వుండేది. అయితే దరఖాస్తులు తీసుకోవడమే తప్పా, మంజూరు విషయంలో అ ధికార యంత్రాంగం సైతం మీనమేషాలు లెక్కెడుతోంది. మాన వత్వాన్ని మరచిన మన అధికారుల తీరు చూసి యావత్ చింత పల్లి మండల ప్రజలంతా ముక్కున వేలేసుకుంటున్నారు. జన్మ భూమి, మన ఊరు అంటూ ఊరూరు తిరగే అధికారులకు ఈ అభాగ్యురాలు కనిపించడం లేదా ? అంటూ పలువురు ప్రశ్నిస్తు న్నారు. ఇప్పటికైనా అధికారయం త్రాంగం స్పందించి దివ్యాంగ బాలిక దైవకృపను ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.

అవినీతి పాలనకు ఆదర్శం టీడీపీ : మళ్ల

మల్కాపురం,న్యూస్‌లీడర్ తెలుగుదేశం పార్టీ అవలంబిస్తున్న ప్రజ వ్యతిరేకత అవినీతిపాలన ను ఎండగట్టి ప్రజ సమస్యల పరిష్కరానికి చేయడానికి వైస్సార్ సీపీ అదినేత వై ఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజ సంకల్ప యాత్ర చేపట్టారు అని అన్నారు మల్కాపురం జీవీఎంసి 49 వార్డు చింతలలోవ వైస్సార్ సీపీ 49 వార్డు అధ్యక్షుడు పిలక రామ్మోహన్ రెడ్డి అధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన రావాలి జగన్ కావాలి జగన్ కార్యక్రమం ముఖ్య అతిథిగా విచ్చేనా వైస్సార్ సీపీ నగర అధ్యక్షుడు పశ్చిమ నియోజక వర్గ మాజి ఎమ్మెల్యే మళ్ల విజయప్రసాద్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ 2014 ఎన్నికల ప్రచారంలో జాబ్ కావాలంటి బాబు రావాలని చెప్పారు బాబు అధికారం లోనికి రావడం జరిగింది గాని నిరుద్యోగులకు జాబ్ రావడం కనబడలేదు అని విమర్శించారు .రాష్టంలో చంద్రబాబు పాలనా అవినీతికి పాలన అరాచారాలతో నిండిపోయిందని 2019 ఎన్నికలలో ప్రజలు ఓటు తో చంద్రబాబు నాయుడుకి బుద్ధి చెప్పుతారు అని అన్నారు ప్రతి కార్యకర్త కూడా వై ఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన నవరత్నాలు ప్రజలలోనికి తీసుకువెళ్లాలని సూచించారు ఈ కార్యక్రమంలో మాజి డిప్యూటి మేయర్



సమావేశంలో మాట్లాడుతున్న మళ్ళ విజయ ప్రసాద్

దాడి సత్యనారయణ 48 వార్డు మాజి కార్పొరేటర్ పిల్లా కన్నబాబు వైస్సార్ సీపీ నాయకులు మళ్ల ధనలత కొల్లి నూకరెడ్డి వైస్సార్ సీపీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

సర్వే ముసుగులో ఓట్లు తొలగిస్తున్నారు : బొత్స



విజయనగరం, న్యూస్‌లీడర్ :తెదేపాకు ఓటమి భయం పట్టుకుందని మాజీ మంత్రి, వైకాపా రాష్ట్ర నాయకులు బొత్స సత్యనారాయణ విమర్శించారు. గ్రామాల్లో ఆ పార్టీ బృందాలతో సర్వేలు చేయించి.. వైకాపా సానుభూ తిప రుల ఓట్లను తొలగిస్తోందని ఆరోపించారు. దీనికి పోలీసు, రెవెన్యూ అధికా రులు పూర్తిస్థాయిలో సహకారం అందిస్తున్నారని చెప్పారు. విజయనగరం లోని ప్రదీప్‌నగర్‌లో పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. జిల్లాలో ఇటీవల ఇదే తరహాలో చేస్తున్న సర్వేలను తాము అడ్డుకున్నామని, వారిని పోలీసులకు అప్పగిస్తే.. తిరిగి వైకాపా నాయకులపై అక్రమ కేసులు బనాయించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. సర్వేలు ఎవరైనా చేయవచ్చంటూ డీఐజీ పాల రాజు వ్యాఖ్యానించడాన్ని తీవ్రంగా ఖండించారు. సర్వేలు ఎవరైనా చేసుకో వచ్చని.. ఆ పేరుతో ఆధార్ కార్డులు, చరవాణి నంబరు, చిరునామా వంటి వివరాలు తీసుకోవడంలో అర్థమేమిటో చెప్పాలని ప్రశ్నించారు. చట్టం అందరికీ చట్టమే.. కొంతమందికి చుట్టం కాకూడదని బొత్స మండిపడ్డారు. నాలుగున్నరేళ్ల తెదేపా పాలనలో రాష్ట్రంలో వ్యవస్థలన్నీ భ్రష్టు పట్టి పోయాయని విమర్శించారు. డీపీఆర్, ఆర్థికశాఖ అనుమతులు లేకుండానే శంకుస్థాపనలు చేస్తున్నారని గుర్తు చేశారు. బీసీ కులాలను షెడ్యూల్డు కులాల్లో చేరుస్తామని కొందరు మాయమాటలు చెబుతున్నారు.. ఓసీల్లో వెనుకబడిన వారికి మాత్రమే రిజర్వేషన్లు వర్తిస్తాయని, కాపులకు చంద్రబాబు ఇస్తామ నడం మోసం చేయడమేనని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ, వైకాపా ఉత్తరాంధ్ర కన్వీనర్ కోలగట్ల వీరభద్రస్వామి, సాలూరు, కురుపాం శాసనసభ్యులు పీడిక రాజన్నదొర, పాముల పుష్ప శ్రీవాణి, మజ్జి శ్రీనివాసరావు, బొత్స అప్పలనర్స య్య, బడ్డుకొండ అప్పలనా యుడు తదితరులు మాట్లాడారు. జిల్లాలోని ఆ పార్టీ నియోజకవర్గ సమన్వ యకర్తలు, పాల్గొన్నారు.

ఏడు నెలల గర్భిణీ మృతి

కొమర్‌డ, , న్యూస్‌లీడర్ : కొమరాడ మండలం పూడేసు పంచాయతీ మారుమూల కోన గ్రామంలో ఏడు నెలల గర్భిణి హిమరిక ధమయంతి(33) మంగళవారం ఉదయం మృతి చెందింది. భర్త గంగన్న అందించిన వివరాలు ప్రకారం.. రెండురోజుల క్రితం కింద పడిపోవడంతో, నొప్పులు వచ్చాయి. దీంతో పార్వతీపురంలో ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు లోపల పిండం చనిపోయిందని, విజయనగరం ఘోష ఆసుపత్రికి తరలించాలని సూచించారు. జిల్లా ఆసుపత్రికి వెళ్లేది లేదని తిరిగి ఇంటి ముఖం పట్టారు. ఈలోగా ఆమె మరణించింది.

స్వరూపా నందేంద్ర స్వామిని దర్శించుకున్న శ్రీధర్



ఎన్ఏడీ,న్యూస్‌లీడర్ శారదా పీఠాధిపతి స్వరూపానంద సరస్వతిని 42వ వార్డు మాజీ కార్పొరేటర్ జియాని శ్రీధర్ దర్శించుకున్నారు .ఈ మేరకు పీఠాధిపతి శిష్య బృందం ఆయనకు ఘనస్వాగతం పలికి స్వామివారి దర్శ నానంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు .వచ్చే నెల 14,15,16 మూడు రోజుల్లో పలు విశేష కార్యక్రమాలు శారదాపీఠంలోఉన్న నేపథ్యంలో ఆయన స్వామివారిని దర్శించుకున్నట్టు సమాచారం .

చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం

శృంగవరపుకోట, న్యూస్‌లీడర్ : బీసీలకు వరాల జల్లు కురిపించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలుపుతూ శృంగవ రపుకోట పట్టణంలో బిసి నేతలు చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు జీఎస్ నాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసారు. సీనియర్ నాయకులు కె.మల్లేశ్వరరావు, అంబటి లక్ష్మి, మోపాడ మరియదాసు, లక్ష్మీనారాయణ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

1న ఉద్యోగ మేళా

పార్వతీపురం, న్యూస్‌లీడర్ : పార్వతీపురంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ వెనుక ఉన్న జనహిత డిగ్రీకళాశాలలో ఫిబ్రవరి 1న ఉద్యోగమేళా నిర్వహించనున్నట్లు కళాశాల నిర్వాహకులు తెలిపారు. దివీస్ లేబరొటరీస్ ఆధ్వర్యంలో జర గనున్న మేళా ఉదయం 9గంటలనుంచి3గంటలవరకు ఉంటుందన్నారు. ప్రస్తుతం తృతీయసంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఈ మేళాకు హాజరుకావాలన్నారు. బిఎస్సీ, భిఫార్మసీ, బిటెక్ కెమికల్, ఎంఎస్సీ ఆర్గానిక్, మైక్రో బయాలజీలో అర్హత ఉన్న యువకులు హాజరు కావాలన్నారు.

వైభవంగా పోలమాంబ మారుజాతర

సాలూరు, న్యూస్‌లీడర్ : ఉత్తరాంధ్ర ప్రజల కోర్కెలు తీర్చే కల్పవల్లి, భక్తుల పాలిట కొంగుబంగారంగా ఖ్యాతికెక్కిన శంబర పోలమాంబ అమ్మవారి మారుజాతర ఘనంగా కొనసాగింది. లక్షకుపైగానే భక్తులు శంబర మారు జా తరకు వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. తెల్లవారు జాము 4 గంటల నుంచి భక్తులు శంబరకు రావడం ఆరంభమైంది. ఉదయం 5 గంటలకే వనంగుడి, చదురుగుడి వద్ద క్యూలైన్లలో బారులుతీరారు. 12 గంటల వరకు రద్దీ కొనసాగింది. వీధులన్నీ భక్తజనంతో నిండిపోయాయి. కొంద రు కొత్త చీరలతోను సిరిమాను వద్ద మొక్కులు తీర్చారు.మారుజాతరకు మంత్రి సు జయ్‌కృష్ణ రంగారావు హాజరయ్యారు. చదురు గుడిలో అమ్మవా రిని దర్శిం చుకుని పూజలు చేశారు.ఈవో ప్రకాశ రావు, విశ్రాంత ఈవో నా గార్జున, పోలమాంబ ఆలయ ట్రస్ట్ కమిటీ అధ్యక్షు డు తీళ్ల పోలినాయుడు ఆధ్వర్యం లో దేవాదాయశాఖ ఉద్యోగులు భక్తులకు సేవలందించారు. సాలూరు సీఐ సయ్యద్ ఇలియాస్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తుగా నిలిచారు.

34వ వార్డులో వైసీపీ 'నిన్ను నమ్మం బాబు'



రావాలి జగన్ – కావాలి జగన్ కార్యక్రమంలో పాల్గొన్న కె.కె.రాజు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ 34 వ వార్డు అక్కయ్యపాలెం,నరసింహ నగర్‌లో వార్డు అధ్యక్షులు పైడి. రమణ ఆధ్వర్యంలో 184,185, బూత్ లలో నిన్ను నమ్మం బాబు మరియు రావాలి జగన్ కావాలి జగన్ కార్యక్రమం జరిగిం ది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వ యకర్త కె.కె.రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ మోసపూరిత వాగ్దానాలు చేస్తున్న ఈ చంద్రబాబు ని నమ్మి మోసపోవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో 34వ వార్డు అధ్యక్షులు పైడి.రమణ, హరి పట్నాయక్, ఆదిలక్ష్మి, సన్ని, నారాయణరావు, బాబురావు,కూర్మ రావు,రమణ మూర్తి, శ్రీనివాస్, రమణ,లక్ష్మణ రావు,దుర్గ, టి.ప్రసాద్,గణపతి,నాయుడు, కిరణ్ రాజు,తుళ్ళి. చంద్రశేఖర్,ఆళ్ళ.శివ గణేష్,పి.మధులత నాయుడు, సాడి.పద్మా రెడ్డి,గుజ్జు.వెంకటరెడ్డి, బొడ్డేటి.నాగు,సారిపల్లి.గోవిం ద్,క ట్టుమూరి.సతీష్ సి హెచ్.ఈశ్వర రావు, దుప్పల పూడి.శ్రీనివాస్, కె.పి. రత్నా కర్,బి.వై.రావు, నంభాళ్ళ.ఈశ్వర రావు, కె.చిన్నా,బి.గోవింద్, యస్. ఎ.స్వామి,పద్మ శేఖర్,బాబ్ జాన్,జి.కృపా,పి.పద్మ,చిరంజీవి, పాల్గొన్నారు.

గిట్టుబాటు లేని క్యాబేజీ పువ్వుల ధర



మార్కెట్లో ఎదురు చేస్తున్న రైతులు

కురుపాం, న్యూస్‌లీడర్ గత పదిరోజులుగా టమాటా, కేబేజి రైతులు అవస్థలు పడుతున్నారు. పండిన పంట అమ్మకం కోసం కొనుగోలుదారులు ఎవరు వస్తారా అని ఎదురు చూడాల్సిన దుస్థితి నెలకొంది. కొమరాడ మండలంలోని కుమ్మరిగుంట, గుణనాపురం,గంగిరేగువలస, కొమరాడ, కంబవలస, దుగ్గి తదితర గ్రామాల రైతులు నాణ్యమైన టమాటా సాగుచేస్తున్నారు. ఈ ప్రాంతం నుండి శ్రీకాకుళం, విశాఖపట్నం, ఒడిశా రాష్ట్రంలోని బరంపురం, పర్లాకిమిడి పట్టణాలకు ఎగుమతి జరిగేది.లేకుంటే పార్వతీపురం పట్టణానికి ఆటోలపై తరలించి అమ్మకం చెయ్యడం జరు గుతుంది. అక్కడ కొనుగోలుదారులు లేకపోతే తిరిగి ఇంటికి తీసుకొని రా లేక 25 కిలోల బుట్ట రూ.250లు కాగా రూ.100లకు వచ్చినా వదిలించుకోవాల్సిన దుస్థితిని ఎదుర్కొంటున్నామని వాపోతున్నారు. కేబేజి రైతులది ఇదే పరిస్థితి. రెండు కిలోలు బరువు గల పువ్వు రూ.15లకు మార్కెట్ విలువ కాగా రూ8లు లోపే అంతకన్నా తక్కువ ధరకు అమ్మకం చేయాల్సి వస్తోంది.


సీపీఎస్ రద్దుకు పాదయాత్రలు



నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: ఏపీ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ విశాఖ జిల్లా సిపిఎస్ సబ్ కమిటీ మహిళా సబ్‌కమిటీ ఎన్ఎడీ హమ్మీభవన్‌లో సమావేశమయ్యింది. ఈ సమావేశానికి అధ్యక్షులు యండీ జాకీర్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో సీపీఎస్ రద్దుకు భవిష్యత్తులో తీసుకోవాల్సిన చర్యలపై చర్చిందారు. ఈ సందర్భంగా జాకీర్ మాట్లాడుతూ సీపీఎస్ రద్దుకోసం వేసిన టక్కర్‌కమిటీతో సంబంధం లేకుండా ఎన్నికలకు ముందే 653, 655 జీవోలు రద్దుచేయాలని, పిఎఫ్ ఖాతాలు తెరవాలని, సీపీఎస్ రద్దు జీవొ విడుదల చేయాలని డిమాండ్ చేసారు. ఫిబ్రవరి 3 4 5 తేదీలో ఏపీఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ చేపట్టిన పాదయాత్రలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈసమావేశంలో నూతన జిల్లా కన్వీనర్‌గా కళింగ సతీష్, కోకన్వీనర్‌గా అంబేద్కర్, జి నాగేశ్వరరావు, చంద్రరావు, మధు శాంతి, తదితరులను ఎన్నుకొన్నారు. మహిళా సబ్‌కమిటీ కన్వీనర్‌గా కె సుభాషిణి, కో కన్వీనర్స్‌గా జి ఉషారాణి, శాంతి, చైతన్యశీల, సత్యశీల, గాయత్రి తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఎన్‌డేంజర్డ్ ఆల్ఫాబెట్స్‌లో ప్రసన్న శ్రీకి స్థానం



విశాఖపట్నం,న్యూస్‌లీడర్ ఏయూ ఆంగ్ల విభాగ ఆచార్యురాలు ఎస్.ప్రసన్న శ్రీకి అరుదైన గౌరవం లభించింది. ఆచార్య ప్రసన్న శ్రీ రూపొందించిన 18 గిరిజన భాషల లిపులు ప్రతిష్టాత్మకమైన ఎన్‌డేంజర్డ్ ఆల్ఫాబెట్స్‌లో స్థానం పొందాయి. ప్రపంచంలోనే అత్యధిక గిరిజన భాషలకు లిపుల ను తయారు చేసిన మెట్టమెదటి మహిళగా ఆమె రికార్డు సాధించారు.ఎన్‌డేంజర్డ్ ఆల్ఫా బెట్స్ సంస్థ ప్రపంచంలోని లిపి లేని భాషలకు నూతనంగా తయారు చేసిన లిపులను ఈ అట్లాస్‌లో పొందుపరిచారు. ఈమేరకు దీనికి సంబంధించిన సమాచారం ప్రసన్న శ్రీకి అందాయి. మహిళగా అత్యధిక గిరిజన భాషలకు లిపిని సమ కూర్చి ప్రసన్న శ్రీ ప్రత్యేక గుర్తింపును సాధించారు. గిరిజనుల సంస్కృతి, సాం ప్రదాయాలు, వారు వినియోగించే పనిముట్లు, జీవన విధా నాన్ని అధ్య యనం చేసి వీటిని రూపిందిచానని ఆచార్య ప్రసన్న శ్రీ తెలిపారు. వారి సం సృతులను దూరం చేయకుండా వాటిని ఆధారంగా చేసుకుని లిపులను తయారు చేయడం వీటి ప్రత్యేకమన్నారు.

42వ వార్డులో ఓటర్ల నమోదు పరిశీలన కార్యక్రమం

ఎన్ఏడీ, న్యూస్‌లీడర్ స్థానిక జీవీఎంసీ 42వ వార్డు సాధ్య నగర్లో ఓటర్ల నమోదు పరిశీలన కార్యక్రమం మంగళవారం జరిగింది వార్డు వైఎస్సార్సీపీ అధ్యక్షుడు మాజీ కార్పొరేటర్ జియ్యాని శ్రీధర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఓటర్ లిస్టులో పరిశీలన ఓట్లు లేని వారికి గుర్తించి ఫారం 6 ను పొందుపరిచి ఆయా పత్రాలను స్థానిక జీఎంసీ జోన్ 4 విభాగానికి అందజేస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు .కనుక ప్రతి ఒక్కరూ ఆయా ఓటర్లిస్టు లో తమ పేర్లు పరిశీలించుకోవాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు .ఈ కార్యక్ర మములో వైఎస్ ఆర్ సీపీ సిపి రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి శ్రీ దేవి వర్మ ,ఎన్ లలిత ,అనురాధ టి లక్ష్మి ,ఎస్ పద్మ స్థానికులు మహిళలు మరియు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు



సీమ బాబుతోనే సాధ్యం : కలిశెట్టి

శ్రీకాకుళం, న్యూస్‌లీడర్ : రాళ్ల సీమగా ఉండే రాయలసీమను రతనాల సీమగా మార్చడమే ప్రధాన లక్ష్యంగా చంద్రబాబు పరిపాలన చేస్తున్నారని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి కమిటీ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు చెప్పారు. అతి తక్కువ సమయంలోనే కియా కార్ల కంపెనీని సాకారం చేసిన ఘనత చంద్రబాబుదే అని అన్నారు. గతంలో వైఎస్ హాయంలో అప్పటి పాలనా తప్పిదాలతో వోక్స్ వ్యాగన్ కంపెనీ వెనక్కు వెళ్లిన సంగతిని గుర్తు చేశారు. పరిశ్రమలు రావాలంటే సమర్థవంతమైన నాయకత్వం ఉండాలని చెప్పారు. దేశ విదేశాల్లో చంద్రబాబు పై ఉండే నమ్మకానికి రాయలసీమలో వరుసగా వస్తోన్న పరిశ్రమలే నిదర్శనమని తెలిపారు. వైఎస్ హాయంలో గానీ అంతకు ముందు గానీ అందరు నాయకులు కేవలం శిలాఫలకాలకే పరిమితయ్యారని ఎద్దేవ చేశారు. లోటు బడ్జెట్ లోనూ పులివెందులకు నీళ్లిచ్చిన ఘనత చంద్రబాబుదే అని చెప్పారు. ఓ వైపు పట్టిసీమను పూర్తి చేసి కృష్ణా జలాలను చిత్తూరుకు అందించి రైతుల జీవితాల్లో ప్రభుత్వం ఆనందాలు నింపిందని కితాబిచ్చారు. దీంతో చుక్క నీటి కోసం పరితపించే సీమ రైతుల పాలిట అపరభగీరదుడిగా చంద్రబాబు నిలిచారాని కితాబిచ్చారు. రాజకీ యాలకు అతీతంగా రాయలసీమను నిజమైన రతనాల సీమగా మారాలనే ప్రతి క్షణం చంద్రబాబుకృషి చేస్తున్నా రని, చంద్రబాబుని ప్రభుత్వాన్నీ విమర్శించే జగన్ ఆత్మ పరిశీలన చేసు కోవాలని సూచించారు.

సంక్షోభంలో సినిమా థియేటర్లు

అధికంగా టిక్కెట్లు రేట్లు అంటున్న ప్రేక్షకులు
థియేటర్లులో మౌలిక సదుపాయాలు కరవు



కోటబొమ్మాళిలో మూతబడిన అనుపమ థియేటర్

కోటబొమ్మాళి, న్యూస్‌లీడర్ : మండల కేంద్రంలో కోట్లాది రూపాయిలు ఖర్చుతో నిర్మించిన సినిమాథియేటర్లు నేడు ప్రేక్షకులు లేక సంక్షోభంలో కొట్టు మిట్టాడు తున్నాయి. సుమారు. 10కోట్లు రూపాయిలు వ్యయంతో నిర్మించిన స్థానిక థియేటర్లులో ఇప్పటికే ఒకటి మూతపడక, మిగిలిన థియేటర్ మొదటి రెండు ఆటలకే పరిమితమైయింది. కొత్తగా విడుదలలైన చిత్రాలు తెస్తున్న ప్పటికీ ప్రేక్షకులు లేక నష్టాలుపాలవుతున్నామని థియేటర్ యాజమాన్యం తెలిపింది. సిబ్బంది జీతభత్యాలు, వాణిజ్య తదితర పన్నులు, విద్యుత్ చార్జీల చెల్లించేందుకు కూడా నోచుకోక అప్పులపాలవుతున్నామని ఈ దశలో గత్యంతరం లేక థియేటర్ మూసివేశామని ఒక థియేటర్ యజమాన్యం తెలిపారు. అప్పుడే విడుదలైన సినిమా శాట్‌లైట్ ద్వారా వేసినప్పటికీ నిర్వాహణఖర్చు రావటం లేదన్నారు. అయితే ఇలాంటి పరిస్థితికి కారణం థియేటర్ యజమాన్యమేనని సినిమా అభిమానులు అంటున్నారు. కొత్త సినిమా పేరుతో జిల్లాలో ఎక్కడ లేని విధంగా టిక్కట్లు అధికధరకు విక్రయించటం, థియేటర్లులో క్యాంటీన్ సాదుపాయం లేకపోవడం, సౌండ్ సరిగా వినిపించకపోవడం, కుర్చోటానికి మంచి కుర్చీలు లేకపోవడం, ఫ్యాన్స్ తిరగకపోవడం మొదలైన సదుపాయాలు లేనందున ఇటు నరసన్నపేట, శ్రీకాకుళానికి అటు టెక్కలికి సినిమా అభిమానులు వెళ్లిపోవడంతో కోటబొమ్మాళిలో థియేటర్లు ఖాళీగా ఉన్నాయని సినిమా అభిమానులు వాపోయారు. ఇకనైనా సినిమా టిక్కెట్లు రేటు అందరికి అందుబాటులో ఉంచాలని అలాగే దియేటర్లులో మౌలిక సదుపాయాలు కల్పిస్తే ఈ దియేటర్లుకు ఈ పరిస్థితి తప్పుతుందని ప్రేక్షకులు తెలిపారు. టిక్కెట్లు రేట్లును ఇష్టానుసారంగా పెంచుతున్న అదికారులు కనీసం పర్యవేక్షించకపోవడం దారుణమని ప్రేక్షకులు అంటున్నారు.

వైసీపీ రాష్ట్ర కార్యదర్శిగా ముత్యం సుధ



విశాఖపట్నం,న్యూస్‌లీడర్ ,వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శిగా నియమి తులైన ముత్యం సుధ రాజ్యసభ సభ్యులు వి. విజయసాయిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా తన నియామకానికి కృషి చేసిన విజయ సాయిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా విజయసా యిరెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రవేసపెట్టిన నవరత్నాలు గురించి ప్రజల్లోకి తీసుకువెళ్లి పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్ర మంలో కె.కె.రాజు, గరికిన గౌరి, కోలా గురువులు, ఎస్.పద్మారెడ్డి, ముత్యం సూర్యా రావు, ఆర్.శివగణేష్, తిప్పల నాగిరెడ్డి పాల్గొన్నారు.

సంచలన వార్తా పత్రిక
లీడర్
విశాఖపట్నం
గురువారం 31-1-2019

అమెరికా అధ్యక్ష రేసులో స్టార్‌బక్స్ మాజీ సీఈఓ..


ట్రంప్‌పై పోటీ చేస్తానంటున్న స్కల్జ్

వాష్టింగ్టన్: రానున్న అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేయనున్నట్టు స్టార్‌బక్స్ మాజీ సీఈవో స్కల్జ్ వెల్లడించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై తాను పోటీచేస్తానని అన్నారు. ఈ ఎన్నికల్లో తానే గెలుపొందుతానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అయితే, తాను ఏ పార్టీ తరపునా పోటీ చేయబోనని, స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలుస్తానని స్కల్జ్ స్పష్టం చేశారు. ప్రస్తుతం ఉన్న రెండు పార్టీలకు వ్యతిరేకంగా తన పోరాటం కొనసాగుతుందన్నారు. ఇప్పటివరకూ అధ్యక్ష పదవిని అలంకరించిన డెమోక్రాట్స్, రిపబ్లికన్లు.. ప్రతీకార రాజకీయాలే చేశాయి తప్ప అమెరికా ప్రజలకు ఏం కావాలో తెలుసుకోలేకపోయానని, ఆ విషయంలో ఆ రెండు పార్టీలూ పూర్తిగా విఫలమయ్యాయని ఆరోపించారు.



ఎలగెలగా..!!

అవసరమైతేనే అఖిలపక్షం



వెనుకటికి బాబుగారు ప్రతిపక్ష నేతగా ఉన్న రోజుల్లో.. ఏ ఇష్యూ వచ్చినా.. 'ఆల్ పార్టీ మీటింగ్ పెట్టాలి..' అనే డిమాండ్ ను చేసేవారు. తనదైన శైలి ఇంగ్లిష్ ఇలా.. అఖిలపక్ష సమావేశానికి డిమాండ్ చేసేవారీయన. అదంతా ప్రతిపక్షంలో ఉన్నరోజుల్లో. అందుకు తగ్గట్టుగా నాటి ప్రభుత్వాలు తెలుగుదేశం అధినేత డిమాండ్ ను గౌరవించేవి. వివిధ అంశాలపై అఖిలపక్ష సమావేశాలు ఏర్పాటు చేసేవి.అయితే పవర్ బాబుగారి చేతికి వచ్చాకా కథ మారిపోయింది. అన్ని నిర్ణయాలూ బాబు తనకు తోచినట్టుగానూ తీసుకొంటూ వస్తున్నారు. విభజన తర్వాత కీలకమైన రాజధాని విషయంలో కూడా ఒక్క అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించిన పాపాన పోలేదంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. రాజధాని విషయంలో శివరామకృష్ణన్ కమిటీ ఇచ్చిన నివేదికను బుట్టదాఖలు చేశారు. రాజధాని ఫలానా చోట.. అని చెప్పడానికి కూడా అఖిలపక్షాన్ని సమావేశ పరచలేదు చంద్రబాబునాయుడు. ప్రత్యేకహోదా వద్దు అని బాబు దబాయించినప్పుడు కానీ, ప్యాకేజీ బ్రహ్మాండంగా ఉందని చెప్పుకున్నప్పుడు కానీ.. మరొకరి అభిప్రాయాలను కోరలేదు. చెప్పిన అభిప్రాయాలను పట్టించుకోలేదు. అఖిలపక్షం ఊసేలేదు. అప్పుడు బాబుకు ఏం తోస్తే అదే రాష్ట్రానికి మేలు అని ప్రచారం చేసుకున్నారు.

పప్పు హామీ 'బుట్ట' దాఖలు



ఏ ముహూర్తాన కర్నూలు జిల్లాకు వెళ్లి అభ్యర్థులను ప్రకటించి వచ్చాడో కానీ.. లోకేష్ చేసిన ప్రకటనకు ఒక విలువంటూ లేకుండా పోయింది. వచ్చేఎన్నికల్లో కర్నూలు ఎంపీగా బుట్టారేణుక, కర్నూలు ఎమ్మెల్యేగా ఎస్వీ మోహన్ రెడ్డిలు పోటీచేస్తారని ఆ మధ్య లోకేష్ ప్రకటించాడు. స్వయంగా చంద్రబాబు నాయుడు తనయుడు, అందునా 'సొంత స్టామినా'తో మంత్రి అయిపోయిన వ్యక్తి, అదీ చిన్న వయసుకే ఆ ఘనత సాధించుకున్నట్టుగా ప్రకటించుకున్న వ్యక్తి అభ్యర్థులను అనౌన్స్ చేస్తే.. వాళ్లలో ఎవరికీ టికెట్ దక్కే పరిస్థితి కనిపించడం లేదు.ఎస్వీ మోహన్ రెడ్డిని అభ్యర్థిగా అనౌన్స్ చేయగానే.. టీజీ వెంకటేష్ వర్గం నుంచి అభ్యంతరాలు వ్యక్తం అయ్యాయి. దానిపై పెద్దపంచాయితీనే నడిచింది. లోకేష్ తీరును టీజీ వెంకటేష్ బహిరంగంగానే ఖండించాడు. అభ్యర్థులను ప్రకటించడానికి లోకేష్ ఎవరు? అనే ప్రశ్న కూడా వచ్చింది. దీంతో నారాలోకేష్ నాలుక కరుచుకున్నాడు. వివరణ ఇస్తే పలుచన అయిపోయే పరిస్థితి రావడంతో కామ్ అయిపోయాడు. ఇక అదే సందర్భంలో బుట్టా రేణుకకు కూడా టికెట్ అని ప్రకటించాడు లోకేష్. కట్ చేస్తే.. ఇప్పుడు బుట్టరేణుక తట్టాబుట్టా సర్దుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి ఎంట్రీతో బుట్టకు టికెట్ దక్కే అవకాశాలు జీరో అయ్యాయి. ఇదీ నారాలోకేష్ ప్రకటన మహిమ.

త్వరలో ఔషధనగరికి శంకుస్థాపన

తెలంగాణకు మరో ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు కల త్వరలో సాకారం కానుంది. రంగారెడ్డి జిల్లా యాచారం, కందుకూరు మండలాల్లో ప్రభుత్వం చేపడుతున్న హైదరాబాద్ ఔషధ నగరి శంకుస్థాపనకు రంగం సిద్ధమైంది. పర్యావరణ అనుమతులు లభించడంతో పాటు మొదటిదశ భూసేకరణ దాదాపు పూర్తికావడంతో దీని నిర్మాణానికి మార్గం సుగమమయింది. త్వరలోనే దీనికి భూమి పూజ జరిగే అవకాశం ఉంది.

ఔషధ, వైద్య రంగాలకు సంబంధించి ప్రపంచంలోనే అతిపెద్ద ప్రాజెక్టుగా దీన్ని నిర్మించేందుకు ప్రభుత్వం పూనుకుంది. 78.23 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో 19,333 ఎకరాల్లో రూ.16,784 కోట్ల వ్యయంతో ఔషధ నగరిని నిర్మించి, 5.6 లక్షల మందికి ఉపాధి కల్పించాలని ప్రణాళిక రూపొందించింది.

పాక్‌లో తొలి హిందూ మహిళా జడ్జిగా సుమన్ కుమారి

పాకిస్థాన్‌లో తొలిసారి ఓ హిందూ మహిళ సివిల్ జడ్జిగా నియమితుల య్యారు. ఖాంబర్-షాదాద్‌కోట్‌కు చెందిన సుమన్ కుమారి తన సొంత జిల్లాలోనే ఈ బాధ్యతలు నిర్వర్తించనున్నారు. హైదరాబాద్‌లో ఎల్‌ఎల్‌బీ పరీక్ష ఉత్తీర్ణత సాధించిన ఆమె కరాచీలోని స్జెబిస్ట్ విశ్వవిద్యాలయం నుంచి న్యాయశాస్త్రంలో మాస్టర్స్ డిగ్రీ పూర్తిచేసినట్లు ఓ వార్తాసంస్థ తెలిపింది.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి



మంచిర్యాల: జిల్లాలోని చెన్నూర్ మండలం కిష్టంపేట వద్ద ఘోర రోడ్డు ప్రమాదం సం భవించింది. లారీ, టాటా ఏస్ వాహనం ఒకదానికి నొకటి ఢీకొన్నాయి. ఈ దుర్ఘటనలో ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే మృతిచెందారు. మరో ముగ్గురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. బాధితుల పరిస్థితి కూడా విషమంగా ఉన్నట్లు సమాచారం.

అన్నా హజారే నిరసన దీక్ష ప్రారంభం



ముంబై: సామాజిక కార్యకర్త అన్నా హజారే నిరసన దీక్ష ప్రారంభమైంది. లోక్‌పాల్ చట్టం అమలు కోసం ఈ నెల 30 నుంచి దీక్ష చేపట్టనున్నట్లు ఆయన ముందుగానే తెలిపిన విషయం తెలిసిందే. అహ్మద్‌నగర్ జిల్లా రాలేగావ్ సిద్ధిలో ఆయన ఈ దీక్ష చేపట్టారు. అవినీతిపై పోరాటానికి కేంద్రం లోక్‌పాల్‌ను ఏర్పాటు చేయలేదని ఆరోపించారు. 2013 డిసెంబర్‌లో పార్లమెంట్ ఉభయ సభలు లోక్‌పాల్, లోకాయుక్త బిల్లులను ఆమోదించడంతో 2014 జనవరి1తేదీన అమలులోకి వచ్చాయి. కాగా కేంద్రంలో లోక్‌పాల్ ను రాష్ట్రాల్లో లోకాయుక్తాల నియామకం ఇప్పటి వరకు జరగలేదు. ఇందుకు నిరసనగా అన్నా హజారే నిరసన దీక్ష చేపట్టారు.

పంచాయతీ ఎన్నికలో ఓటేసిన ఎంపీ కవిత



నిజామాబాద్ జిల్లాలో జరిగిన మూడో విడత పంచాయతీ ఎన్నికలో ఎంపి కవిత ఓటేసారు. నవీపేట్ మండలం పోతంగాల్ గ్రామంలో తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. పంచాయితీ ఎన్నికల్లో 80 శాతం టిఆర్ఎస్ పార్టీ కోసం పనిచేసే అభ్యర్థులే గెలిచారని ఆమె చెప్పారు. తెలంగాణ గ్రామాల్లో అర్థిక వ్యవస్థ పరిపుష్టం చేసి , అభివృద్ధి చేయడం సిఎం కేసిఆర్ కల అని ఎంపి కవిత చెప్పుకొచ్చారు. కొత్తగా గెలిచినవారు గ్రామ అభివృద్ధికి పాటుపడాలని కోరారు.గ్రామాల అభివ ృద్ధి కి ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతోందని వివరించారు.

ప్రజల చెవుల్లో.. జ్యోతి పువ్వులు

(ప్రత్యేక ప్రతినిధి)

ఆంధ్రజ్యోతి ప్రపంచ డిజిటల్, వెబ్ మీడియా సంస్థలకు ఓ సవాల్ విసిరింది... మా స్థాయిలో మీరెవరైనా ఓ భజన వార్తను రాయగలరా అనేది ఆ సవాల్... బహుశా ఎవడూ ముందుకురాకపోవచ్చు. ఆ స్థాయి నాణ్యతతో ఉందీ ఆంధ్రజ్యోతి వార్త.. ఆకాశమే హద్దు.. పాత్రికేయ అజ్ఞానమే ముద్దు... ఇది పదే పదే చదువుతూ రాధాకృష్ణ పరవశించిపోతూ,పులకరించిపోతూ... మీకు చేతనైతే ఇలాంటి వార్త ఒక్కటి రాసి చూపించడ్రా. బస్తీమే సవాల్ అంటూ కేకలు వేస్తున్నాడేమో..."ఆంధ్రప్రదేశ్ క్యాబినెట్లో యువమంత్రి నారా లోకేశ్. సీఎం చంద్రబాబు తనయుడనే విషయం పక్కనపెడితే.. లోకేశ్ బాబు కష్టపడుతున్న తీరు అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. దావోస్లో తాజాగా ప్రపంచ ఆర్థికవేదిక సదస్సుకు ఆయన వెళ్లారు. అక్కడ ఆయనకు ఓ వింత అనుభవం ఎదురైందట!ప్రపంచ ఆర్థిక వేదిక ప్రతి ఏటా నిర్వహించే సదస్సుకు ఏపీ నుంచి నాలుగేళ్లుగా ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరవుతున్నారు. అయితే ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పార్టీ కార్యక్రమాల్లో చంద్రబాబు బిజీగా ఉన్నారు. దీంతో ప్రపంచ ఆర్థిక వేదిక ప్రతి ఏటా నిర్వహించే సదస్సుకు ఈసారి ఆయనకు బదులు పంచాయతీరాజ్, ఐటీశాఖల మంత్రి లోకేశ్ ను దావోస్ పంపించారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్లో గత మూడేళ్ల నుంచి రాష్ట్రం అగ్రస్థానంలో ఉంది. ఇప్పటికే దిగ్గజ సంస్థలు కియా, ఇసుజీ, హీరో, అశోక్ లేలాండ్ వంటి సంస్థలతో పాటు పలు మొబైల్ కంపెనీలు కూడా పరిశ్రమలు ఏర్పాటుచేశాయి. ఈ అంశాలన్నింటినీ లోకేశ్ బృందం ప్రజెంటేషన్ ద్వారా పారిశ్రామికవేత్తలకు చూపించింది. ఈ సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లో వేలకోట్ల రూపాయల పెట్టుబడులు, పరిశ్రమలు కలిగిన ఓ అపరకుబేరుడు లోకేశ్ బృందంతో భేటీ అయ్యారు. సుమారు గంటసేపు జరిగిన ఈ సమావేశంలో ఆయన చెప్పిన ఆసక్తికర విషయాలు లోకేశ్ బృందానికి మైనస్ 15 డిగ్రీల చలిలో సైతం వేడి పుట్టించాయట. రామాయపట్నం పోర్టుతో పాటు ఏపీలో సుమారు అయిదు వేలకోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టాలని భావిస్తున్న ఆ పారిశ్రామికవేత్త ఇటీవల ఢిల్లీ వచ్చిన సమయంలో జరిగిన సంఘటనలను వివరించారు.సదరు పారిశ్రామికవేత్త భారత్ వస్తున్నారని తెలిసి ప్రధాని నరేంద్రమోదీ ఆహ్వానం పంపారట. దీంతో ఆయన మోదీని కలుసుకున్నారట. వ్యాపార విస్తరణ గురించి మాట్లాడుతూ ఏపీలో తమ సంస్థ అయిదు వేలకోట్ల రూపాయలు పెట్టుబడులు పెట్టబోతోందని మోదీకి వివరించారట. సమావేశం ముగిసే సమయంలో మోదీ "మీరు గుజరాత్లో పెట్టుబడులు పెడితే ఢిల్లీ నుంచి




నేరుగా గుజరాత్ వెళ్లేందుకు సౌకర్యవంతంగా ఉంటుంది. ఢిల్లీ నుంచి అహ్మదాబాద్ కు బుల్లెట్ ట్రైన్ కూడా వేస్తున్నాం . ఎయిర్ ఫెసిలిటీ కూడా అద్భుతంగా ఉంది" అని చెప్పారట. అయితే ఆయన మాత్రం ఏపీలో పెట్టుబడులపై ఇప్పటికే నిర్ణయం తీసుకున్నా మనీ.. అక్కడున్న పరిస్థితులపై అధ్యయనం కూడా చేశామని స్పష్టంచేశారట. అయితే ప్రధాని మోదీ మాత్రం వత్తిడిచేయడం మానలేదట. గుజరాత్లో పెట్టుబడులు పెట్టాలని ఆయనను పదేపదే కోరారట. ఇదే విషయాన్ని లోకేశ్తో సదరు పారిశ్రామికవేత్త విపులంగా చెప్పుకొచ్చారట. తాము ఏపీనే ఎందుకు ఎంచుకున్నామో కూడా వివరించారట. పారిశ్రామిక విధానం. క్లియరెన్స్ గురించి తెలుసుకునేందుకు హైదరాబాద్, ఏపీ, గుజరాత్లకు ఆ పారిశ్రామికవేత్త తమ బృందాన్ని పంపించారట. ఏపీలో కియాను కేస్ స్టడీగా చేసిందట ఆ బృందం, తిరుపతి, విశాఖ, విజయవాడలతో పాటు రాయలసీమలోని మరికొన్ని చోట్ల పరిశ్రమల ఏర్పాటుపై అధ్యయనం చేశారట. ఆ బృందం ఇచ్చిన నివేదిక ఆధారంగా ఏపీలో పెట్టుబడులు పెట్టాలని స్థిర నిర్ణయానికి వచ్చి నట్టు ఆ పారిశ్రామిక దిగ్గజం లోకేశ్ కు వివరించారట. ఏపీ పట్ల తమ సానుకూలతకి మరో కారణం కూడా ఉంది ఆ పారిశ్రామికవేత్త లోకేశ్ బృందానికి చెప్పారట. "చంద్రబాబు బ్రాండ్ ఇమేజ్" ప్లస్ పాయింట్ అన్నారట. దీంతో లోకేశ్ తదితరులు సంతోషంతో పొంగిపోయారట. ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాదు.. ఆయనకు ఆంధ్రా రుచులను కూడా చూపించారు. ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డు ఆంధ్రప్రదేశ్ నుంచి పదిమంది చెఫ్లను తీసుకువెళ్లి, ఏపీస్టాల్స్లో మంచి వంటకాలు చేయించి వడ్డించారట. రుచికరమైన ఆ విందు ఆరగించిన సదరు పారిశ్రామికవేత్త. "మీ రాష్ట్రం బాగుంది.. మీ ఆతిథ్యం బాగుందీ.. మీ వంటలు బాగున్నాయి" అంటూ ప్రశంసలు కురిపించారట. దావోస్లో లోకేశ్ బృందం అయిదురోజుల పర్యటనలో హైలెట్గా నిలిచిన ఈ సంఘటన ద్వారా చంద్రబాబు బ్రాండ్ ఇమేజ్ ఏ స్థాయిలో ఉంటుందో అక్కడికి వెళ్లిన అధికారులకు సైతం బోధపడిందట.." ఇదండీ వార్త... మొత్తం వార్తలో వంద 'ట'లు ఉన్నాయి... టటట వార్తలు అంటారు వీటిని..! ఆంధ్రా అభివృద్ధికి అడ్డుపడుతున్న దుష్ట, నీచ, నికృష్ట, దుర్మార్గ మోడీ కూడా ఇక చంద్రబాబుకున్న విశ్వవిఖ్యాత కీర్తిప్రతిష్టల్ని ఏమీ చేయలేనని తెలిసి, కుంగిపోయి.. కేసీయార్, నవీన్ పట్నాయక్, మమత, శరద్ పవార్, నితీశ్, యోగి ఎట్సెట్రాలంతా బిక్కమొహాలు వేసుకుని, చంద్రబాబు ప్రభను నిశ్చేష్టులై చూస్తూ... అన్నట్టుగా ఉంది కదా వార్త. ఇంతకీ ఆ ప్రపంచ ప్రఖ్యాత యెల్లో పారిశ్రామికవేత్త ఎవరు..? ఏమో, అది మాత్రం లోకేష్ రాధాకృష్ణకు ఫోన్లో చెప్పలేదట... తెలిసినా రాస్తే బాగుండదూ అన్నాడట... తెలిస్తే ఏ కేసీయారో, ఏ ఫడ్నవీసో ఎత్తుకెళ్లిపోతారని చెప్పాడట... మైనస్ 15 డిగ్రీల చలిలో కూడా వేడి పుట్టించే వార్త కాదిది. ఈ లెవల్ ఏ మీడియా సంస్థకూ చేతకాదు.. నెవ్వర్.. 60 డిగ్రీల వేడిలో కూడా వణుకు పుట్టించే వార్త ఇది... కీపిటప్ జ్యోతీ.. కీపిటప్. అర్జెంటుగా ఓ వంద పులిట్జర్ అవార్డులు వెంటనే ఈ కథనానికి ప్రకటించేసి. ఆ తరువాత ఆ సంస్థను మూసేసుకుంటారట... బీ రెడీ.. ఇంతా చేస్తే... ఆ పెట్టుబడుల విలువ ఎంతో తెలుసా..? 5 వేల కోట్లట... హహహ... వాటి కోసం ప్రయత్నించి, భంగపడిన మోడీ ఇక చంద్రబాబును ఏమీ చేయలేనని తెలిసి.. అయిదురోజులపాటు అడవుల్లోకి వెళ్తానంటూ బయల్దేరాడట.. అన్నట్టు... ఇది టాప్ సీక్రెట్ వార్త అట కూడా... మళ్లీ బయట ఎక్కడా ఎవరికీ చెప్పకండే.. బాగుండదు...

సెబీ అధికారాలకు కత్తెర..?




ముంబయి: సెక్యూరిటీ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ) అధికారాలకు ప్రభుత్వం కత్తెర వేసేందుకు వ్యూహాన్ని సిద్ధం చేస్తున్నట్లు ఆంగ్ల పత్రికలు కథనాన్ని ప్రచురించాయి. ఇప్పటికే కేంద్రం ఆర్‌బీఐకి కళ్లెం వేసిన విషయం తెలిసిందే. సెబీ ఏవైనా నిర్ణయాలు తీసుకొనే ముందు ఆ ప్రతిపాదనలను ఒక స్వతంత్ర కమిటీకి నివేదించాలని సూచించినట్లు సమాచారం. ఈ కమిటీలో సభ్యులుగా బోర్డు డైరెక్టర్లు ఉంటారా.. బయట వ్యక్తులు ఉంటారా అనే విషయంపై ఇంకా స్పష్టతరాలేదు. ఒక వేళ ఆర్థిక మంత్రిత్వ శాఖకు చెందిన ఆర్థిక వ్యవహారాల విభాగం ఈ కమిటీ సభ్యులను నియమిస్తే ప్రభుత్వానికి సెబీపై మరింత పట్టు లభిస్తుంది. సెబీ నిబంధనలను ఆమోదించే ముందు ఆ ప్రతిపాదనలను ఒక కమిటీ ఎదుట ఉంచాలని ఆర్థిక వ్యవహారాల విభాగం సూచించినట్లు సమాచారం. దీనికి భవిష్యత్తులో సెబీ చట్టానికి సవరణ కూడా చేయాల్సి రావచ్చు. దాదాపు 25 ఏళ్ల నుంచి సెబీ స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకుంటోంది. కానీ ఈ కొత్త మార్పు వల్ల సెబీ నిర్ణయాలకు జవాబుదారీ బాధ్యతలు కూడా పెరుగుతాయి. కానీ సెబీ కొన్నేళ్లుగా అమల్లోకి తెచ్చిన నియమ నిబంధనల్లో ఒక్కదానిని కూడా పార్లమెంట్ మార్చలేదు. ఈ వార్తలపై సెబీ ఇంతవరకు స్పందించలేదు.అక్టోబర్ నెలలో ఆర్‌బీఐ స్వతంత్రత పై వివాదం చెలరేగింది. అప్పట్లో ప్రభుత్వం ఆర్‌బీఐపై సెక్షన్ 7ఎను ఉపయోగించినట్లు విమర్శలు వెల్లువెత్తాయి. దీని ప్రకారం ఆర్‌బీఐ ఏ నిర్ణయం తీసుకొనే ముందైన ప్రభుత్వంతో చర్చించాల్సి ఉంటుంది. దీంతో ప్రభుత్వం వెనక్కి తగ్గినట్లు అనిపించినా.. బోర్డులోని నామినేటెడ్ డైరెక్టర్ల రూపంలో ఆర్‌బీఐ పట్టు సాధించింది.


త్యాగశీలివమ్మా.. రేణుకా



2014 ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున లోక్‌సభకు ఎంపికైన బుట్టా రేణుక, ఆ తర్వాత ఆ పార్టీకి గుడ్ బై చెప్పిన విషయం విదితమే. ప్రస్తుతం ఆమె తెలుగుదేశం పార్టీలో కొనసాగుతున్నారు. ఆమెకు ఝలక్ ఇచ్చి, ఆమె ప్రాతినిథ్యం వహిస్తోన్న కర్నూలు ఎంపీ సీటుని కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డికి కట్టబెట్టాలని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు భావిస్తున్న విషయం విదితమే. ఈ నేపథ్యంలో బుట్టా రేణుక ఒకింత అసహనం వ్యక్తం చేశారంటూ ప్రచారం జరిగింది. కానీ, అనూహ్యంగా బుట్టా రేణుక మీడియా ముందుకొచ్చి.. టిక్కెట్ల విషయమై ఏ నిర్ణయమైనా అధినేత చంద్రబాబే తీసుకుంటారని సెలవిచ్చారు. టీడీపీలోకి ఎవరొచ్చినా, దాన్ని తాను వ్యతిరేకించే పరిస్థితి లేదని తేల్చి చెప్పారామె. పైగా, కోట్ల రాకతో తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతమవుతుందని బుట్టా రేణుక చెబుతుండడం గమనార్హం. నిజానికి, బుట్టా రేణుక వైఎస్సార్సీపీ జెండా పట్టుకున్నారు కాబట్టే 2014 ఎన్నికల్లో ఎంపీగా ఆమె గెలుపొందారు. అంతకు మించి, ఆమెకు నియోజకవర్గంలో కార్యకర్తల అండదండలు ప్రత్యేకంగా ఏమీ లేవన్నది నిర్వివాదాంశం. ఈసారి టీడీపీ నుంచి పోటీ చేద్దామనుకున్న బుట్టా రేణుకకి టీడీపీ క్యాడర్ 'బలం'గా మారొచ్చేమోగానీ, అంతకు మించి ఆమె తనంతట తానుగా ఎంతో కొంత 'బలగం'తో రాజకీయాలు చేసే పరిస్థితి అయితే లేదు.

గంటాకు తోటకు ఏమిటి తేడా?





జనసేన అధిపతి పవన్ కళ్యాణ్ తన పార్టీ పెట్టిన కొత్తలో చాలా కబుర్లు చెప్పేవారు. జంపింగ్ జపాంగ్ లకు, సాదా సీదా రాజకీయ నాయకులకు తన పార్టీలో చోటులేదని, అంతా కొత్త వాళ్లు, యువకులు, సచ్ఛీలురు ఇలాంటి వాళ్లకే చాన్స్ అని చెప్పేవారు. రాను రాను మిగిలిన పార్టీలోని జనాలకు జనసేన ఆశ్రయం ఇవ్వడం ప్రారంభించింది. అక్కడితో ఆగలేదు టికెట్ లు కూడా ఇవ్వడం ప్రారంభించింది.ఇలాంటి నేపథ్యలో ప్రజారాజ్యం, వైకాపాల్లో తన అదృష్టాన్ని పరీక్షించుకున్న తోట చంద్రశేఖర్ కు గుంటూరు టికెట్ ను ప్రకటించేసారు పవన్ కళ్యాణ్. అయితే అలా ప్రకటించడానికి ఒకటి రెండురోజుల ముందు విశాఖలో మంచి నీతివాక్యాలు చెప్పారు. 'మంత్రి గంటా శ్రీనివాసరావు అంటే నాకు ఇష్టమే. కానీ ఆయనకు జనసేనలో చోటివ్వలేను. ఎందుకంటే ఆయన చాలా పార్టీలు మారారు' దాదాపుగా ఇలా అర్థం వచ్చేలా పవన్ కళ్యాణ్ మాట్లాడారు.ఇప్పుడు తోట చంద్రశేఖర్ వైనం చూద్దాం. ఆయన ప్రజారాజ్యంతో రాజకీయాల్లోకి వచ్చారు. ఆ తరువాత వైకాపాలోకి వెళ్లారు. ఇప్పుడు జనసేన. మరి ఈయన గొప్పతనం ఏమిటి? గంటా సంగతి ఏమిటి? గంటా తెలుగుదేశంలో పుట్టి ప్రజారాజ్యంలోకి వచ్చారు.

మరి చిరంజీవి ఎందుకు తీసుకున్నారు. రావద్దని చెప్పవచ్చుగా?పోనీ ప్రజారాజ్యంలోంచి కాంగ్రెస్ లోకి ఎవరు తీసుకెళ్లారు చిరంజీవినే కదా? ఆ తరువాత గంటా తన స్వంత పార్టీలోకి వెళ్లారు కానీ వైకాపాలోకి కాదు కదా? ఈ లెక్కన పవన్‌కు తోట చంద్రశేఖర్ కన్నా, గంటా శ్రీనివాసరావు ఏ విధంగా తక్కువ పవన్ కళ్యాణ్ దృష్టిలో? తోట కూడా గంటా మాదిరిగా పార్టీలు మారారు, నియోజకవర్గాలు మారారు.గంటా కూడా బేషరతుగా పార్టీలోకి వచ్చేసి, పవన్ కోసం కోట్లు పెట్టుబడి పెడితే ఓకే అనేసేవారేమో? కానీ గంటా ఇప్పుడు పూర్తిగా రాజకీయ పరిణితి, ఆయనకు అంటూ ఒక అనుచరవర్గం కలిగి వున్నారు. అందువల్ల పవన్ ను ఆయన పెద్దగా లెక్క చేయకపోవచ్చు.

రెండో కక్ష్యలోకి ప్రవేశించిన పార్కర్ సోలార్ ప్రోబ్

వాషింగ్టన్ : నాసా ప్రయోగించిన పార్కర్ సోలార్ ప్రోబ్ తన రెండో కక్ష్య ప్రయాణాన్ని ప్రారంభించింది. దీనిని ప్రయోగించిన కేవలం 161 రోజుల్లో సోలార్ ప్రోబ్ తన తొలి కక్ష్య ప్రయాణాన్ని ముగించింది. ఈ నెల 19తో సోలార్ ప్రోబ్ మొదటి కక్ష్య ప్రయాణం ముగిసినట్లు నాసా తెలిపింది. ఈ అంతరిక్ష నౌక మొత్తం 24 కక్ష్యల్లో ప్రయాణం చేయనుంది. ఈ రెండో కక్ష్య ప్రయాణం ఈ ఏడాది ఏప్రిల్ 4తో ముగుస్తుందని అంచనా వేస్తున్నారు.

అమరవీరుల కలలను సాకారం చేయాలి

డి.ఆర్.ఓ కె.నరేంద్రప్రసాద్ పిలుపు



శ్రీకాకుళం, న్యూస్‌లీడర్: స్వాతంత్ర్యం కోసం అసువులు బాసిన అమరవీరుల కలలను సాకారం చేయడమే వారికి మనమిచ్చే ఘనమైన నివాళి అని జిల్లా రెవిన్యూ అధికారి కె.నరేంద్రప్రసాద్ ప్రభుత్వ ఉద్యోగులకు పిలుపునిచ్చారు. అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా బుధవారం ఉదయం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో అమరవీరుల సంస్మరణ సభ మరియు గాంధీ వర్ధంతి కార్యక్రమాలు జరిగాయి. తొలుత మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ఆయన అనంతరం అమరవీరుల స్మృత్యర్థం రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం అసువులు బాసిన అమరవీరులు ఎందరో ఉన్నప్పటికీ తొలుత గుర్తుచ్చే వ్యక్తి మహాత్మాగాంధీ అని కొనియాడారు. సత్యం, అహింస అనే ఆయుధాలతో స్వాతంత్ర్యం కోసం అసువులు బాసిన వ్యక్తి మహాత్మాగాంధీ అని పేర్కొన్నారు. అటువంటి మహానుభావులను గుర్తు చేసుకోవడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమని చెప్పారు. కుటుంబ సభ్యులను వదలి దేశం కోసం ప్రాణాలర్పించిన స్వాతంత్ర్య సమరయోధుల కలలను సాకారం చేసినపుడే వారికి మనమిచ్చే నిజమైన ఘన నివాళి అని గుర్తుచేసారు. అందుకు ప్రతీ ప్రభుత్వ ఉద్యోగి వారికిచ్చిన లక్ష్యాలను అధిగమించి రాష్ట్రాభివ ృద్ధికి, దేశాభివ ృద్ధికి తోడ్పడాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సంస్మరణ సభలో కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి పి.రమేశ్ బాబు, కలెక్టర్ కార్యాలయ విభాగాధిపతులు, పర్యవేక్షకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అక్రమాలు నిరోధానికి ఆహార భద్రత చట్టంకు ప్రచారం కల్పించాలి



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: జాతీయ ఆహార భద్రత చట్టం ప్రాధాన్యత, సేవలు, రేషన్ వినియోగదారుల హక్కులు, బాధ్యతలు గురించి క్షేత్ర స్థాయిలో విస్తృతంగా ప్రచారం చేయడం ద్వారా అక్రమాలు నిరోధించవచ్చని రాష్ట్ర విజిలెన్స్ కమిటీ సభ్యుడు కాండ్రేగుల వెంకటరమణ (వినియోగదారుల వ్యవహారాలు, ఆహార, పౌరసరఫరాల శాఖ), రాష్ట్ర వినియోగదారుల పరిరక్షణ మండలి సభ్యుడు డాక్టర్ పి.రామారావు పేర్కొన్నారు. ఈ మేరకు జిల్లా పర్యటనకు వచ్చిన కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార, పౌరసరఫరాల శాఖ కార్యదర్శి ఇందర్‌దీప్ కంద్వల్ (న్యూ ఢిల్లీ)ను వారు కలసి వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలో ఆహార భద్రత చట్టం సెక్షన్ 14 ప్రకారం కాల్ సెంటర్, హెల్ప్‌లైన్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. చట్టం అమల్లోకి వచ్చి అయిదేళ్లు దాటినా చట్టం అమలు, ఫిర్యాదుల స్వీకరణ, సమస్యల పరిష్కారం, పర్యవేక్షించడానికి నియమితులైన అధికారుల పేర్లు, హోదాలు, చిరునామాలు, ఫోన్, ఈ-మెయిల్ వివరాలు కల్గిన బోర్డులు ప్రజలకు కనిపించేలా జిల్లా, ఏఎస్‌వో, సర్కిలాఫీసులు, రేషన్ డిపో, తహశీల్ధార్, ఆర్డీవో కార్యాలయాల వద్ద ఏర్పాటు చేయలేదన్నారు. ప్రభుత్వ ఉత్తర్వులు వెలువడి ఏడాదిన్నర దాటినా నేటికీ మండలం, రేషన్ డిపో స్థాయిల్లో విజిలెన్స్ కమిటీలు ఏర్పాటు కాకపోవడం విచారకరమన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థ పటిష్టతలో భాగంగా ఈ పోస్ పర్యవేక్షణకు కమిటీలు నియమించాలన్నారు. జాతీయ ఆహార భద్రత చట్టం సెక్షన్ 28 ప్రకారం సామాజిక తనిఖీ జరగాలని వారు డిమాండ్ చేశారు. రేషన్ షాప్‌ల రికార్డుల తనికీకి మాత్రమే సామాజిక తనికీ పరిమితం కాకుండా రేషన్ సరుకులు తీసుకోవడంలో వినియోగదారులు పడుతున్న బాధలు, ఎదురవుతున్న సమస్యలు, రేషన్ డీలర్ల నుంచి వినిపించే దూషణ భూషణలు, పథకం బలోపేతానికి తీసుకోవల్సిన చర్యలపై సూచనలు మొదలైన అనేక అంశాలపై ప్రజాభిప్రాయాన్ని సామాజిక తనికీలో భాగం చేయాలని వారు కోరారు. ప్రజా పంపిణీ వ్యవస్థ సిటిజన్ ఛార్టర్‌ను అమలు చేయాలని కాండ్రేగుల వెంకటరమణ, పి.రామారావు కోరారు. ఇందుకు కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార, పౌరసరఫరాల శాఖ కార్యదర్శి ఇందర్‌దీప్ కంద్వల్ సానుకూలంగా స్పందించి తగుచర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని వారు తెలిపారు.

కార్తీ చిదంబరం విదేశాలకు వెళ్లొచ్చు..

షరతులతో అంగీకరించిన సుప్రీంకోర్టు



దిల్లీ: ఐఎన్‌ఎక్స్ మీడియా, ఎయిర్‌సెల్ మ్యాక్సిస్ కేసుల్లో కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ నేత పి. చిదంబరం కుమారుడు కార్తీకి ఊరట లభించింది. కార్తీ విదేశాలకు వెళ్లేందుకు సుప్రీంకోర్టు అంగీకరిం చింది. అయితే ఇందుకు కొన్ని షరతులు విధించింది. సుప్రీంకోర్టు రిజిస్ట్రీలో రూ. 10కోట్లు జమ చేసి కార్తీ విదేశాలకు వెళ్లొచ్చని న్యాయస్థానం తెలిపింది. అయితే విచారణకు మాత్రం సహకరించాలని కోర్టు స్పష్టం చేసింది. 'ఫిబ్రవరి 10 నుంచి 26 మధ్య మీరు ఎక్కడికి వెళ్లాలనుకుంటే అక్కడకు వెళ్లొచ్చు. కానీ విచారణకు మాత్రం తప్పకుండా సహకరించాలి. చట్టాలతో ఆడుకోవాలని చూడొద్దు. ఎయిర్‌సెల్ మ్యాక్సిస్, ఐఎన్‌ఎక్స్ మీడియా కేసులో మార్చి 5, 6, 7, 12 తేదీల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఎదుట తప్పనిసరిగా హాజరు కావాలి. ఒకవేళ మీరు విచారణకు సహకరించకపోతే మేం చాలా చెప్పాల్సి ఉంటుంది. ప్రస్తుతమైతే మీరు వెళ్లొచ్చు. అయితే అందుకోసం సుప్రీంకోర్టు రిజిస్ట్రీలో రూ. 10కోట్లు జమ చేయాల్సి ఉంటుంది' అని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రంజన్ గొగొయ్ నేతృత్వంలోని ధర్మాసనం తెలిపింది. అంతర్జాతీయ టెన్నిస్ టోర్నమెంట్ల కోసం కొద్ది నెలల పాటు ఫ్రాన్స్, స్పెయిన్, జర్మనీ, యూకే వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ కార్తీ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఫిబ్రవరి 10 నుంచి 26, మార్చి 23 నుంచి 31 మధ్య తాను విదేశాలకు వెళ్లేందుకు అనుమతి కావాలని కోరారు. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం.. ఫిబ్రవరి 10 నుంచి 26 మధ్య మాత్రమే కార్తీ విదేశాలకు వెళ్లేందుకు అనుమతి ఇచ్చింది.

విశాఖపట్నం
లీడర్ సంచలన వార్తా పత్రిక
గురువారం 31-1-2019
8

వైసీపీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : వైఎస్సార్ సీపీ విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ సమన్వయ కర్త ఎంవీవీ సత్యనారాయణ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఆరిలోవ దుర్గా బజార్‌లో ఏర్పాటు చేసారు. ఈసందర్భంగా స్థానికులకు బీపీ, షుగర్ తదితర పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో 1వ వార్డు ప్రెసిడెంట్ కెల్ల సత్య నారాయణ, వార్డు మహిళా ప్రెసిడెంట్ శిరీష, సేవదళ్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ సతి మందార రెడ్డి, ముడాడ పాపారావు, వనపల్లి ఈశ్వరరావు, జ్యోతి ప్రకాష్, బి వరలక్ష్మి, కాకర రాజు(యూత్ ప్రెసిడెంట్),జి.సురేష్ (స్టూడెంట్ ప్రెసిడెంట్) పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉత్తర నియోజవర్గంలో

వైఎస్ఆర్ సీపీ ప్రచార రథం ప్రారంభం



ఎన్.ఎ.డీ. (న్యూస్ లీడర్) : విశాఖ ఉత్తర నియో జకవర్గం వైఎస్సార్సీపీ ప్రచార రథాన్ని బుధవారం వైసిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి లాంఛనంగా ప్రారంభించారు వై ఎస్ ఆర్ సీపీ పార్టీ కార్యాలయం నుండి ఈ ప్రచార రథం ప్రారంభమైంది. నగర వైసీపీ మహిళా అధ్యక్షు రాలు గరికిన గౌరి ఈ ప్రచారాన్ని ముందుగా డ్రైవింగ్ చేస్తూ ర్యాలీగా బయల్దేరి వెళ్లారు. ఈ ర్యాలీ అక్కయ్యపాలెం తాడిచెట్లపాలెం ఆంజ నేయస్వామి గుడి వరకు సాగింది. అంతకుముందు పార్టీ కార్యాలయంలో జాతి పిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విజయసాయిరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గం నుండి రాష్ట్ర స్థాయిలో ప్రతి గ్రామ గ్రామానికి వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డి ప్రకటించిన నవరత్నా లపై విస్తృత ప్రచారం చేయా లని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నగర అధ్యక్షుడు మళ్ళా విజయ ప్రసాద్, గుడివాడ అమర్నాధ్ విశాఖ పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త ఎం.వి.వి. సత్యనారాయణ, ఆళ్ళ శివగణేష్, చల్లా ఈశ్వరరావు, గుజ్జు వెంకట రెడ్డి, చల్లా ఈశ్వర రావు, నగర కార్యదర్శి షేఖ్.బాబ్జీ, యువజన విభాగం అధ్యక్షుడు ఎన్.ఈశ్వర రావు, సాడీ.పద్మా రెడ్డి, వై.సిద్ధార్ద్, పార్లమెంట్ కార్య దర్శి ఎన్ రవి కుమార్, సనపల చంద్ర మౌళి బర్కత్ ఆలీ, ముత్యం సూర్యా రావు, అంబటి శైలేష్, కె. చిన్న, యస్.సురేష్, బూసా రామలక్ష్మి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



29వ వార్డులో కొబ్బరితోట రామకృష్ణ వీధిలో సేవాదళ్ అధ్యక్షుడు అబ్బిరెడ్డి సుబ్బిరెడ్డి ఆధ్వర్యంలో నవరత్నాలు కరపత్రాలు ఇంటింటికి పంచారు. ఈ కార్యక్రమములో ముఖ్య అతిదిగా దక్షిణ నియోజకవర్గం సమన్వయకర్త డాక్టర్ పి.వి రమణమూర్తి పాల్గొన్నారు. వార్డు ప్రెసిడెంట్ తోట పద్మావతి, సత్తి రాజు, లండ రమణ, ఎల్లారావు, గోవింద్, రాములమ్మ , జ్యోతి, నాగమణి, ఆశా, సూర్య, దేవి, అలుపన కనకరెడ్డి, పచ్చరపల్లి రాము, యాసిన్ బాబా తదితరులు పాల్గొన్నారు.

మదర్ థెరిసా వెల్ఫేర్ అసోసియేషన్

అమ్మ పథంలో



- ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో విస్తృత సామాజిక సేవలు
- భారీ ఎత్తున అన్న, వస్త్రదానాలు, వైద్య శిబిరాలు
- ప్రతీ ఆదివారం పలు కార్యక్రమాలు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : ఉభయ తెలుగు రాష్ట్రాల్లో మదర్ థెరిసా (ఆగ్నేస్) వెల్ఫేర్ అసోసియేషన్ అందిస్తున్న సేవలను సర్వత్రా ప్రశంసిస్తున్నారు. నిరుపేదలకు అండగా నిలిచి వారికి అనేక సేవలు అందించడం ద్వారా వారి మన్ననలు పొందుతున్నారు. మానవసేవే మాధవసేవని భావించి, పదుగురికి సహాయపడాలని తలచి అనకాపల్లికి చెందిన రైల్వే ఉద్యోగి కిషోర్‌కుమార్ కర్రి ఒక స్వచ్ఛంద సంస్థను నెలకొల్పి పేదలకు సేవలు అందించేందుకు ముందుకు వచ్చారు. ఇందులో భాగంగా జిల్లాలోని అనకాపల్లిలో 1994లో 'మదర్ థెరీసా వెల్ఫేర్ అసోసియేషన్' పేరిట సంస్థను నెలకొల్పారు. అప్పటి నుంచి నిరంతరాయంగా అన్ని ప్రాంతాల్లో పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రతి ఆదివారం తెలంగాణలోని హైదరాబాద్‌తో పాటు అన్ని ప్రాంతాల్లో ప్రత్యేకంగా అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. 2017 జనవరి 1వ తేదీ నుంచి గత ఏడాది నవంబరు 30వ తేదీ వరకు 100 ఆదివారాలు వరసగా సేవా కార్యక్రమాలు నిర్వహించి అందరి వద్ద శభాష్ అనిపించుకుంటున్నారు. వృద్ధాశ్రమాలు, దివ్యాంగులు, పేదల ఆశ్రమాల్లో వీరు సేవలు అందిస్తున్నారు. పాఠశాల విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు, పెన్నులు, బ్యాగ్‌లు ఇతరత్రాలు అందచేస్తున్నారు. ఇంతవరకు దాదాపు 13,800 మందికి అల్పాహారం, భోజనం అందించారు. ఆశ్రమాల్లో వుంటున్న 945 మందికి వస్త్రాలు పంపిణీ చేశారు. అలాగే ఆశ్రమాల్లో 700 మందికి సరిపోయే విధంగా బెడ్‌షీట్‌లు, బ్లాంకెట్స్, మ్యాట్స్ అందచేశారు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో వైద్య శిబిరాలు నిర్వహించి 5,100 మందికి వైద్య సేవలు అందించే విధంగా దోహదపడ్డారు. 850 మంది వికలాంగుల విద్యార్థులకు, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. అలాగే 2,300 మంది వృద్ధులు, వికలాంగులు నిత్యావసర వస్తువులు అందచేశారు. కేరళ తుఫాన్ బాధితులకు వెనువెంటనే సహాయక చర్యలు చేపట్టారు. తుఫాన్ సంబవించిన వెంటనే స్పందించిన కిషోర్‌కుమార్ తమ ట్రస్టు సభ్యులతో కేరళలో ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి నిర్వాసితులకు ఆహారం, వస్త్రాలు, నిత్యావసర సరుకులు తదితరాలు అందచేసి అందరి





వద్ద మన్ననలు పొందారు. కిషోర్ కుమార్ సూపర్ కిడ్స్ డ్యాన్స్ అండ్ కరాటే అసోసియేషన్ వ్యవస్థాపక చైర్మన్‌గా, హైదరాబాద్ రైల్వే డ్యాన్స్ టీచర్‌గా కూడా వ్యవహరిస్తున్నారు. ఎలాంటి లాభాపేక్ష లేకుండా తన సొంత నిధులతో తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల్లో ఆయన అందిస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు పలువురికి ఆదర్శమేనని చెప్పాలి. ఎంతో మంది సంపన్నులు సైతం సమాజ సేవకు ముందుకు రాని ఈ రోజుల్లో కిషోర్ వంటి వారు నడుంకొట్టి, పేదల ఆకలి దప్పిక తీర్చడం నిజంగా హర్షనీయమే. కిషోర్ కుమార్ మున్ముందు మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించి ట్రస్టు సేవలకు మరింత పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని పలువురు ఆకాంక్షిస్తున్నారు.





గవర్నర్ ప్రశంసలు..

మదర్ థెరిసా వెల్ఫేర్ అసోసియేషన్ ద్వారా కిషోర్ కుమార్ నిర్వహిస్తున్న 100 ఆదివారాలు సేవా కార్యక్రమాలను గుర్తించి స్వయంగా రాష్ట్ర గవర్నర్ ఇ.ఎల్.నరసింహాం రాజభవన్‌కు కిషోర్‌ను ఆహ్వానించి అభినందిస్తూ సత్కరించారు. ఈ సందర్భంగా మదర్ థెరిసా జీవిత చరిత్ర డీవీడీ, సీడీ ఆవిష్కరించారు.

ప్రతి ఒక్కరూ సేవ చేయాలి : కిషోర్‌కుమార్

మానవ వేసే మాధవసేవగా భావించి పేదలకు తాను తమ అసోసియేషన్ ద్వారా సహా యం చేస్తున్నానని కిషోర్‌కుమార్ పేర్కొన్నారు. సాటి మనిషిని ప్రేమించడం, ఆదరించడం ఎంతో ముఖ్యమన్నారు. దేశవ్యాప్తంగా నేటికి ఎందరో పేదలకు ఆకలితో అలమటిస్తున్న పరిస్థితులు తనను ఎంతగానో బాధించిం దన్నారు. దేవుడిచ్చిన శక్తితో ఇతోదికంగా తన వంతు సామాజిక సేవ చేస్తు న్నానని అన్నారు. ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి సమాజ సేవలో భాగస్వాములు కావాలని కిషోర్ పిలుపునిచ్చారు.

అక్షరశిల్పి వేటూరి సదాస్మరామి

విశాఖ వాకిట వేటూరి జయంతి..





సందమామ కంచం ఒకటి కావాలి.. సందె బువ్వ తోడు కావాలి.. బువ్వని కోరుకుని రాసిన పాట బతు కుని దిద్దింది.బతుకుని మార్చిన పాట స్థాయిని పెంచింది.కొమ్మని తాకిన కోయిల ఒకటి మన చెంతకు చేరింది. అతను గాయపడ్డ గుండెని ఓలలాడించు వేణువు.. మనో వేగం చెంత .. మానుష సరోవరం చెం త నడయాడు వాగ్దేవి..అతడే వేటూరి. తనకిక సాటిలేదనచు కీర్తినొసగు వేటూరి..జయంతి విశాఖ సాగర తీరంలో వైశాఖీ జలఉద్యానవన వాకిట సంగీతాభిమానుల హర్షాతికేరల నడుమ ఆత్రేయ స్మారక కళాపీఠం, స్వరతరంగ్ సంయుక్త ఆధ్వ ర్యంలో మంగళవారం రాత్రి వేటూరి దత్తపుత్రుడు గంటి మురళీధర్ ఆద్యాంత ఆధ్వర్యంలో వీనుల విందుగా సాగింది. “తెలుగు గీతాల పారిజాతాల మౌనసంగీతమో వేయి ప్రాణాల వేణుగానాల గీతగోవిందమో... అది తెలుగింటి కోవెలా మధు వొలికేటి కోయిలా..అది పున్నాగపూల సన్నాయి బాల పూసంత వెన్నెల. వేటూరి వారి యమునా విహారి రాగాల ఊయల తెలుగు సినిమా పాటల స్వర్ణయుగానికి నాంది పలికిన ఘనుడు. తెలుగు పాటను దేశవ్యాప్తం చేసిన దిట్ట.

తెలుగు నుడికారాలతో భావయుక్తమైన పాటలు రాసి తనకు తానే సాటి అని నిరూపించుకున్న పాటల తోటమాలి. తెలుగు భాషపై ఉన్న మమకారాన్ని, ప్రేమని పాటల రూపంలో చూపించి శ్రోతల మదిలో చెరగని ముద్ర వేసుకున్న పాటల రారాజు. కృష్ణా తరంగాలు, ఉప్పొంగే గోదా వరులు, యమునా తీరాలు, హుబ్లీ సౌందర్యాలు అన్నీ పాటలో రాసినా ఆ.. గీతాంజలిని స్మ రించాలి.. రాలేటి రాగాలను ఏరుకొనగ ఏడు కొండల్లో బండగ నిలిచిన వాడి చెంత వీటిని చేర్చాలి.ఒక్క కీర్తన చాలునటగా ఆ.. ప్రభువుకి.. విభువికి. వందనం..అభివందనం” అన్న మురళీ తొని పలుకలతో ఆరంభమైన ఈ కార్యక్రమం అతిరధ ప్రముఖుల ఆతిధ్యంతో రసాలూరు రాజశ్వర తనయుడు సుస్వర కిరీటి కోటి రాకతో నిండుతనం సంతరించుకుంది. ఆత్రేయ స్మారక కళాపీఠం, స్వరతరంగ్ సంయుక్త ఆధ్వర్యంలో సినీ సంగీత దర్శకుడు సాలూరు కోటిని వేటూరి పురస్కారంతో ఘనంగా సత్క రించారు. ఈ సందర్భంగా మంత్రి గంటా మాట్లాడుతూ సంగీత జ్ఞానాన్ని, పద రచనల బాణీలను ఒంటపట్టిం చుకొని సినీ పాటలకు ఓణీలు వేసిన ఘనత వేటూరిదన్నారు. ఎంపీ హరిబాబు మాట్లాడుతూ అందమైన పాటలను అలవోకగా రాయడంలో వేటూరి దిట్ట అని అన్నారు. పలువురు వక్తలు మాట్లా డుతూ 'రాలిపోయే పువ్వా నీకు రాగాలెం దుకే' అనే పాటకు కేంద్ర ప్రభుత్వం జాతీయ ఉత్తమ సినిమా పాటల రచయితగా పురస్కారాన్ని అందించారని, కేంద్రం తెలుగు భాషకు ప్రాచీన హోదా ఇవ్వనందుకు తనకు ఇచ్చిన పురస్కారాన్ని తిరిగి కేంద్రానికి ఇచ్చేసిన మాతృభాషాభిమాని అన్నారు.ఎంపీ హరిబాబు మాట్లాడుతూ విశాఖ ఆర్థిక, వాణిజ్యంతో పాటు సాంస్కృతిక రంగంలో అగ్రస్థానానికి చేరుతోందన్నారు. విశాఖలో సహజ సిద్ధ మైన అరకు, లంభసింగి వంటి ప్రాంతాలు షూటింగ్లకు అనుకూ లమని, ఈ నగరం సినీ హబ్గా మారుతుందన్నారు.

గీతం వర్సిటీ చైర్మన్ భరత్ మాట్లాడుతూ సినీ రంగంలో తెరముందు హీరోలతో పాటు తెరవెనుక పనిచేసే ప్రతీ నిపుణుడు హీరోలే అన్నారు. కోటికి మరిన్ని పురస్కారాలు రావాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. సన్మానగ్రహీత కోటి మాట్లాడుతూ తనకు ఎక్కడ ఏ పురస్కారం వచ్చినా అది తన తండ్రి సాలూరి రాజేశ్వర రావుకు చెందుతుందన్నారు. విజయ నగరం, విశాఖ నగరాలతో తనకు ఎంతో మంచి అనుబంధం ఉందన్నారు. వేటూరి పురస్కారం అనగానే మరో మాట లేకుండా వచ్చానన్నారు. జాలాదితో తనకు గొప్ప అనుబం ధం ఉందని, మంత్రి గంటా తనకు మంచి స్నేహితుడన్నారు. అనంతరం అతిధులు కోటిని శాలువ, గజమాల, కిరీటం, వేటూరి పురస్కారంతో ఘనంగా సత్కరిం చారు. ఈ సందర్భంగా కోటితో పలువురు గాయకులు పాటలు ఆలపించి రంజింప చేశారు

అలరించిన వేటూరి విభావరి

స్థానిక సుమధుర గాయకుడు రమేష్ పట్నాయిక్ ఆధ్వర్యంలో గాయినీగాయకులు సాయిదేవ పర్ష సుధాపాణి, హారిక, శ్రావ్య సుధీర, హర్షవర్ధిని,తదితరుల పలు చిత్రాలలో వేటూరి లిఖిత మధుర గేయాలను అంతే శ్రావ్యంగా ఆలపించి అలరించారు. పట్టుమని ఐదేళ్లు కూడా నిండని సాయిదేవ పర్ష చెల్లెలు వేదవాగ్ధేవి “నీవు లేక వీణ” గీతాన్ని ఎంతో రాగయుక్తంగా పాడి ఆహుతల జేజేలు అందుకుంది. వేణువంత లేని ఈ వాగ్ధేవి బొబ్బిలి వీణ అంత పెద్ద పాటపాడింది అని వ్యాఖ్యలు నవ్వులు పూయించాయి.

తాను స్వరపరిచిన ఈ పేటకు నేనే మేస్త్రీ,, నడక కలిసిన నవరాత్రి. గజ్జెగల్లు మన్ననదో పాటలను కోటి స్వయంగా ఆలపించి రంజింప జేసారు. ప్రతీ పాటకు గంటి మురళీ ఆ పాట నేపథ్యం, రాసిన వేటూరి అంతరంగాన్ని తనదైన శైలిలో ఆవిష్కరింపజేసి అందరి మన్ననలు పొందారు. కార్య క్రమంలో సెంచూ రియన్ యూనివర్సిటీ వీసీ జీఎస్ఎన్ రాజు, పైడా కాలేజీ కొష్ణప్రసాద్, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్, రచయిత్రి జాలాది విజయ, ఆత్రేయ కళా పీఠం అధ్యక్షుడు ఉసిరకల చంద్రశేఖరరావు, స్వరత రంగ్ అధ్యక్షుడు బి.ధనుంజయ్, ప్రధాన కార్య దర్శి బెహర విజయరాధిక తదితరులు పాల్గొన్నారు.

– కొడుకుల శ్రీనివాస్

జనబాటలో జనసేన

పార్టీ గుర్తును పరిచయం చేసిన ఉషాకిరణ్





విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : జనసేన పార్టీ జనబాటలో భాగంగా ఉత్తర నియోజకవర్గ నాయకురాలు పసుపులేటి ఉషాకిరణ్ ఆధ్వర్యంలో పోర్టు స్టేడియం వాకర్స్‌కి ఎన్నికల గుర్తును పరిచయం చేస్తూ టీ పంపిణీచేసారు. 35వ వార్డు మధుసూదన్‌నగర్‌లో ఎన్నికల మానిఫెస్టో కరపత్రాలు పంపిణీచేస్తూ గాజుగ్లాసు పరిచయం చేసారు. ఈ సందర్భంగా ఉషాకిరణ్ మాట్లాడుతూ గాజుగ్లాసు సామా న్యుడి సొంతం, జనసేన పార్టీ సామాన్యుడి పార్టీ అన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణరావు, వెంకటరావు, ప్రకాష్, గోపి, కుమారి, మాణిక్యాల రావు, మురళి, రంగారావు, విటల్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

దక్షిణ వాణిజ్య విభాగం ఆధ్వర్యంలో

రావాలి జగన్ కావాలి జగన్



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : దక్షిణ నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు సనపల రవీంద్రభరత్ వైస్సార్ కుటుంబ సభ్యులు 25వ వార్డు పరిధిలో గల వ్యాపారస్తుల మద్దతు కోరుతూ రావాలి జగన్ కావలి జగన్ అనే నినాదంతో నవరత్నాలు గురించి వివరిస్తూ కరపత్రాలు పంచతూ డాక్టర్ రమణమూర్తిని గెలిపించాలని ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయమని కోరారు. ఈ సందర్భంగా రవీంద్ర భరత్ మాట్లాడుతూ దక్షిణ నియోజకవర్గ వ్యాపారులు కాలుష్య కోరల్లో చిక్కుకుని వ్యాపారాలు సాగిస్తున్నారని తద్వారా అనారోగ్యానికి గురవుతున్నారన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడ్డాకే వ్యాపారస్థుల జీవితాలు బాగుపడతాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో 25వ వార్డు వైస్సార్సీపీ నాయకులు, నాగల సతీష్, సలీం, బుకారి ఖాన్, రాయతి సతీష్, సి హెచ్ శివ, సూర్య ప్రసాద్, రమన, తమ్మినేని శ్రీనివాస్, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.





ఐ.హెచ్.ఫారూఖికు ఎమ్మెల్యే టిక్కెట్టు కేటాయించాలి

విజయసాయిరెడ్డికి వినతి పత్రం అందచేసిన ముస్లిం మైనార్టీ నాయకులు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో విశాఖ నగరంలోని ఉత్తరం లేదా దక్షిణ నియోజకవర్గంలో పోటీచేసేందుకు ముస్లిం మైనార్టీలకు అవకాశం కల్పించాలని కోరుతూ వైసీపీ అధినేత జగ న్మోహన్‌రెడ్డికి వాయిస్ ఆఫ్ ముస్లీమ్స్, విశాఖ, ఉత్తరాంధ్ర ముస్లీమ్స్ తరుపున ప్రతినిధులు వినతి పత్రం అందచేశారు. ఈమేరకు వైసీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి,రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డిని బుధ వారం కలిసి వినతి పత్రం అందచేశారు.ఈ సందర్భంగా ముస్లిం నాయ కులు మాట్లాడుతూ ముస్లింలకు ఓ సీటు కేటాయిస్తే అంతా ఏకతాటిపై నిలబడి అభ్యర్ధిని గెలిపించుకుంటామని, కోస్తా ఆంధ్ర జిల్లాల్లో వైసీపీ గెలిచేందుకు తాము సహకరిస్తామని తెలిపారు.గత రెండు దశా బ్ధాలుగా ముస్లింల అభివృద్ధి కోసం, విద్య, వైద్య రంగాల్లోను, మసీదుల నిర్మాణం లోను సామాజికంగా ఎంతో కృషి చేస్తున్న వైసీపీ నాయకులు, వైసీపీ స్టేట్ మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐ.హెచ్.ఫారూఖికి టిక్కెట్ ఇస్తే ఘన విజయం లభిస్తుందని వారు తెలిపారు.ఈ సందర్భంగా విజయ సాయిరెడ్డి మాట్లాడుతూ ఈ విషయాన్ని అధినేత జగన్ దృష్టికి తీసుకు వెళ్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు ముస్లిం మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by V.V.Ramana Murthy and Printed at LEADER PRESS, 58-14-109/5, Block No. 113 A, VUDA Layout, Marripalem, Visakhapatnam - 530009, A.P. and Published at 47-10-7/3, Diamond Park Junction, Visakhapatnam - 530016, A.P.
EDITOR - V.V. RAMANA MURTHY, **RNI NO: 72163/99, Registered Postal Regd. No. - VSP/211/2015-17 E-MAIL andhraleader@gmail.com, Telephone Nos. 0891-6660909, 93485 50909**